Published from Visakhapatnam

PRGI NO:APTEL/25/A1888

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.

వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

| విశాఖపట్నం | సంపుటి : 01 | సంచిక : 207 | మంగళవారం | జూలై 14, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| Visakhapatnam | Vol.No : 01 | Issue No : 207 | Tuesday | 14 JULY 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana






# శభాష్ డీడీ వేలాయుధం..!

(రామమోహన్ రెడ్డి)


ఎన్.వేలాయుధం ఈ పేరు సమాచార శాఖలో రాయలసీమ జిల్లాలోని ఉమ్మడి చిత్తూరు, ఉమ్మడి అనంతపురం జిల్లాలలో మారు మ్రోగిపోతూ ఉన్నది. ఆయన నిజాయితీకి నిలువెత్తు రూపం.చట్టం,ధర్మం న్యాయం అంటే ఆయనే ప్రతిరూపం. సమాజం పట్ల అవగాహన, వ్యవస్థ పట్ల నిబద్ధత, వృత్తి పట్ల ఉన్న అంకిత భావం మరువలేనిది అసలు సమాచార శాఖంటే వేలాయుధం వేలాయుధం అంటే సమాచార శాఖ అన్న పెద్దగా అచ్చర్యం పడాల్సిన అవసరమే లేదు.ప్రబుత్వ నిబంధనలన్నా,ప్రభుత్వ నిధులన్నా, విధులన్నా అలుపు సలువు లేకుండా అహర్నిశలు కష్ట పడే మనస్తత్వం కలిగిన గొప్ప వ్యక్తి.తన ఉద్యోగ ధర్మం కోసం కులము,బంధు ప్రీతి ,వివక్ష చూపని వ్యక్తి.సమాచార హక్కు చట్టాన్ని తూచా పాటించడం లో ఆయన తరువాతే ఎవరయిన అని చెప్పడం లో వింతేమి లేదు.ఆయన ఉద్యోగ ప్రస్తానం ఆమోఘం.

- ఈ పేరు సమాచార శాఖ లో ఓ బ్రాండ్ - వేలాయుధం పనితీరు వెల కట్టలేనిది...
- అనంతపురం టూ చిత్తూరు వయా పుట్టపర్తిఈయన పయనం ఆమోఘం...
- బహుశా డైరెక్టర్ కూడా ఇలా సాహసం చేయలేడేమో...
- అక్రిడేషన్ మంజూరు, కమిటీల ఎంపికయినా...
- జీవో కే సరి కొత్త అర్థం మానవీయ కోణం ...
- మానవీయ కోణమే ఈయనకు అత్యంత కొలమానం...
- సమాచార హక్కు చట్టనికే సరికొత్త అర్థం కనిపెట్టిన గొప్ప వ్యక్తి...
- పాత్రికేయుల సంక్షేమమే ఆయన ప్రధాన ధ్యేయం...
- ఫోటోగ్రాఫర్ ఉన్నప్పటికి ఆది చూపని వైనం
- అర్హత చిన్నదిన పత్రికలకు...సార్ మాత్రం పీరియాడికల్స్ పేరు ప్రతిపాదన...
- పుట్టపర్తి సమోసా 60 రు వెచ్చించాడు..
- హైదరాబాద్ బావర్చి సమోసా 10 రు లే...
- వేలాయుధం పుట్టపర్తి లో 60 రు కొనుగోలు...
- పత్రికలన్న, విలేకరులన్నా ఆయన ఇచ్చే విలువే వేరు...
- ఆయన పై కోర్టు కేసులున్నా ఏమి చేయలేవ్..
- ఉత్తమ అధికారి అవార్డుకే కొత్త అర్థం పలికారు...
- తప్పుల బయట రాకుండా కులం కార్డ్...
- కులం కూడుబెడుతుందా..పెడుతుంది...పెట్టింది..
- ఆ ఎన్నికల ఎల్ ఈడీ ఏమైనది...
- ఎన్ని ఫిర్యాదులిచ్చిన పట్టించుకోనే వారు లేక పోయే...
- గత డైరెక్టర్ విచారణ జరిపించాలని అడిషనల్ డైరెక్టర్ కు ఆదేశాలు ఇచ్చినా..
- ఆమె అవినీతికి కేరాఫ్...కుల పిచ్చి తోడు ..
- అక్కడ ఆర్జేడీకి అసలు పట్టక పోయే...
- ఉద్యోగం కడప ఉండేది కర్నూలనే ఆరోపణలు ...
- వేలాయుధం వాడిన వాహనం రిపేరు ఖర్చు 20 వేలు...
- ఆ కారు ఉంచిన షెడ్ అద్దె దాదాపు 2 లక్షలు...
- ఐదు సంవత్సరాలు ప్రవేటు షెడ్ లోనే తుప్పు పట్టినా...
- ఇది తప్పని చెప్పే అధికారులు లేకపోయే...
- రిపేరు ఖర్చు కోసం నిధులు మంజూరు అయిన వాడని వైనం...
- కింది స్థాయి ఉద్యోగులతో వసూళ్ల పర్వం...
- అంతర్గత విచారణ లో ఫోన్ పే వివరాలు...
- డబ్బులు తిరిగివ్వమని అడిగితే తిట్ల పురాణములట...
- అతి త్వరలో ఆర్జేడీ గా వస్తానంటు పరోక్ష బెదిరింపులట...
- అధికార ఫోన్ ద్వారా అశ్లీల వీడియోలు బైటికి వచ్చినా...
- అవి ఎలా వచ్చాయని నిర్ధారణ అయ్యేదెన్నడు...
- అభినవ అంబెద్కర్ కొత్త ఆర్జేడీ చర్యలు తీసుకుంటారా...తుస్ మంటారా..
- వేలాయుధం పై చర్యలకు వేళయినట్లేనా...?





అందుకే ఆయన జీవితం లో ఆయనకు ఆయనే ఉత్తమ అధికారి గా పేరు ను ప్రతిపాదించు కుని ఉన్నతాధి కారుల ద్వారా అవార్డులు పొందుతూ ఉంటారు. ఇలాంటి గొప్ప ఉద్యోగి సమాచార శాఖ కు దొరకడం ఎంతో అదృష్టం గా బావిస్తుంది.ఈయన ఉద్యోగ ప్రస్తానం ఉమ్మడి చిత్తూరు ఉమ్మడి అనంతరం పురం జిల్లాలకే పరిమితము చేస్తూ ప్రమోషన్స్ అన్ని కూడా సొంత ప్రాంతంలోనే ఉండేలా ఉన్నతాధికా రులు కూడా అవకాశం కల్పించారంటే ఆయన సేవలు ఆ రెండు ఉమ్మడి జిల్లాలకు ఎంత అవసరమో అర్థం చేసుకోవచ్చు. ఈయన చేసిన అద్భుతమైన కార్యక్రమా లు గురించి చెప్పుకోవాలంటే పూర్తి వివరాలు పరిశీలిస్తే ఇలాంటి అధికారికి ఎందుకు అత్యున్నత స్థాయి ఇవ్వలేక పోతున్నారని ప్రశ్న తలెత్తుతాయి. ఇంతకీ ఆ వివరాలు ఏమిటా అని అందరు నిశితంగా గమనించాలని ప్రజాభూమి కోరుకుంటుంది...



వివరాలు 2లో..

## స్పెయిన్‌లో కార్చిచ్చు బీభత్సం

- 13కు పెరిగిన మృతుల సంఖ్య
- మరో నలుగురి పరిస్థితి విషమం



లాస్ గల్లార్డోస్: ఆగ్నేయ స్పెయిన్‌లోని అల్మెరియా ప్రావిన్స్‌ను వణికించిన కార్చిచ్చు మరింత విషాదాన్ని మిగిల్చింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న 93 ఏళ్ల బ్రిటిష్ మహిళ మృతి చెందడంతో మరణాల సంఖ్య 13కు చేరింది. ఆమెకు శరీరంపై 20 శాతం కాలిన గాయాలయ్యాయని అధికారులు తెలిపారు. ఈ ఘటనలో గాయపడిన మరో ఏడుగురు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతుండగా, వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది.

మృతుల్లో ముగ్గురు బెల్జియం పౌరులు ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు. లాస్ గల్లార్డోస్ మునిసిపాలిటీ పరిధిలో ఈ కార్చిచ్చు కారణంగా 7,000 హెక్టార్లకు పైగా (సుమారు 17,300 ఎకరాలు) అటవీ ప్రాంతం దగ్ధమైంది. స్పెయిన్ చరిత్రలోనే అత్యంత ఘోరమైన కార్చిచ్చుల్లో ఇదొకటిగా అధికారులు పేర్కొంటున్నారు. ఫ్రాన్స్, బ్రిటన్, బెల్జియం అధికారుల సహకారంతో కొనసాగుతున్న దర్యాప్తులో ఇంకా 10 మంది ఆచూకీ లభించలేదని ఫోరెన్సిక్ విభాగం వెల్లడించింది.

- మిగతా 2లో..




## ఏపి ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

### పాత పెన్షన్ స్కీమ్ ఎంచుకునే వెసులబాటు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : ఆంధ్రప్రదేశ్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ సీపీఎస్ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పాత పెన్షన్ విధానాన్ని ఓపీఎస్ ఎంచుకునేందుకు ఉద్యోగులకు ఒకేసారి అవకాశం ఇస్తూ ఆర్థిక శాఖ జీవో ఎంఎస్ నెం.53ను విడుదల చేసింది. 2004 సెప్టెంబర్ 1 కంటే ముందు ఉద్యోగ నియామకాలకు సంబంధించిన నోటిఫికేషన్లు వచ్చి, ఆ తర్వాత ఉద్యోగాల్లో చేరిన వారు అర్హులుగా ఉండనున్నారు.

2 లో



## జమ్మూ కాశ్మీర్‌లో స్వల్ప భూకంపం

2 పేజీలో..

### తీవ్రత 3.6గా నమోదు

శ్రీనగర్: జమ్మూ కాశ్మీర్‌లోని బారాముల్లా జిల్లాలో స్వల్ప భూకంపం సంభవించింది. జాతీయ భూకంప శాస్త్ర కేంద్రం (నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ) ప్రకారం, సోమవారం

## గోదావరి డెల్టాకు శాశ్వత భద్రత



- 2 ఏళ్లల్లో ఇరిగేషన్ రంగానికి రూ.24 వేలకోట్లు ఖర్చు
- ప్రకటించిన క్యాలెండర్ కు అనుగుణంగా ఇరిగేషన్ ప్రాజెక్టులు
- డబ్బులిచ్చి మరీ గొడ్డలి పార్టీ అరాచకాలు సృష్టిస్తోంది
- పవన్ ను అవమానిస్తున్నారు... వాళ్ల కుటుంబ సభ్యులను కించపరుస్తున్నారు
- పిచ్చుకలంకలో రైతుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ధవళేశ్వరం బ్యారేజీకి రూ.153 కోట్లతో 117 కొత్త గేట్ల వపర్పాటు పనులు ప్రారంభించిన ముఖ్యమంత్రి

ప్రజాభూమి ప్రతినిధి, కొత్తపేట/ ఆత్రేయపురం :

గోదావరి డెల్టాకు శాశ్వత రక్షణ కల్పించే చర్యలను కూటమి ప్రభుత్వం చేపట్టిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. దీంట్లో భాగంగానే సర్ అర్థర్ కాటన్ బ్యారేజ్ కు కొత్త గేట్లను అమరుస్తున్నట్టు చెప్పారు. ధవళేశ్వరం బ్యారేజీకి రూ.152.95 కోట్ల వ్యయంతో 117 కొత్త గేట్లను అమర్చే పనులను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ మేరకు ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద శిలాఫలాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు. వచ్చే ఏడాది జూన్ నెలకు కొత్తగేట్ల బిగింపు ప్రక్రియను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు.

- మిగతా 2లో..




## రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలలకు అదనంగా మరో 175 ఎంబీబీఎస్ సీట్లు

### పిడుగురాళ్ల ప్రభుత్వ వైద్య కళాశాలకు 100 సీట్లతో అనుమతి

- విజయవాడ ప్రభుత్వ సిద్దార్థకు అదనంగా 75 సీట్లు
- ఈ విద్యా సంవత్సరంలోనే 4 ప్రభుత్వ కళాశాలల్లో అదనంగా 325 సీట్లు
- కూటమి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ వైద్య కళాశాలలో అదనంగా 505 సీట్లు
- ప్రైవేట్‌లో వైద్య కళాశాలల్లో 550 సీట్లు
- కూటమి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో అదనంగా 1055 సీట్లు
- నీట్ మెరిట్ విద్యార్థులకు భారీ ఊరట..
- ఆనందం వ్యక్తం చేసిన వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ వైద్య విద్య విస్తరణలో మరో కీలక ముందడుగు పడింది. జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసి) రాష్ట్రంలోని రెండు ప్రభుత్వ వైద్య కళాశాల(పిడుగురాళ్ల, విజయవాడ)ల్లో 175 ఎంబీబీఎస్ సీట్ల భర్తీకి ఆమోదం తెలిపింది. వీటితో కలిపి ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కొత్తగా లభించిన సీట్ల సంఖ్య 325కు చేరింది.

పిడుగురాళ్ల వైద్య కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరంలో 100 సీట్లతో ప్రవేశాలు జరిపేందుకు ఎన్ఎంసి అనుమతినిచ్చింది. అదే విధంగా విజయవాడ ప్రభుత్వ సిద్దార్థ వైద్య కళాశాలకు అదనంగా 75 సీట్లను ఎన్ఎంసి మంజూరు చేసింది. ఈ మేరకు జాతీయ వైద్య మండలి(ఎన్ఎంసి) లెటర్ ఆఫ్ పర్మిషన్లను సోమవారం జారీ చేసింది. ఇప్పటికే కడప ప్రభుత్వ వైద్య కళాశాలకు 75, నెల్లూరు ఏసీఎస్ఆర్ ప్రభుత్వ వైద్య కళాశాలకు 25 సీట్ల పెంపునకు ఎన్ఎంసి ఆమోదం తెలిపింది. పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాలలో 50 అదనపు ప్రవేశాలు జరుగనున్నాయి.

వివరాలు 2లో..

## రాయలసీమ లిఫ్ట్ గేమ్ చేంజర్

### నికర జలాల వినియోగానికి ఇదే ఏకైక మార్గం

- ఇది లేకపోతే కేటాయించిన నీళ్లు వాడుకోలేం
- రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టిన చంద్రబాబు
- రాయలసీమ హక్కుల కోసం రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతాం

వైయస్సార్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,నెల్లూరు :



రాయలసీమ ఎత్తిపోతల పథకం కేవలం ఒక సాగునీటి ప్రాజెక్టు కాదని, రాయలసీమ భవిష్యత్తును మార్చే "గేమ్ చేంజర్" అని వైయస్సార్‌సీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు లేకుంటే రాయలసీమకు, ఉమ్మడి నెల్లూరు జిల్లాకు కేటాయించిన కృష్ణా నదీ నికర జలాలను కూడా వినియోగించుకునే పరిస్థితి ఉండదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో 80 శాతానికి పైగా పూర్తయిన ఈ ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిలిపివేసి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టిందని విమర్శించారు.

2 పేజీలో..

## ప్రభుత్వ బస్సును ఢీకొట్టిన ప్రైవేటు బస్సు

- ఐదుగురు మృతి

మదురై (తమిళనాడు) : తమిళనాడులోని మదురై సమీపంలో సోమవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగి ఐదుగురు మృతి చెందారు. మదురై జిల్లా కొట్టంపట్టి సమీపంలో జాతీయ రహదారిపై చెన్నై నుండి మార్తాండం వైపు వేగంగా వెళుతున్న ఒక ప్రైవేట్ ఆమ్ని (ఎఎంఎఎ) బస్సు అదుపుతప్పి, రోడ్డు డివైడర్ ను దాటి అవతల వైపు ఎదురుగా వస్తున్న



ప్రభుత్వ రవాణా సంస్థ (ఎజుఎజ) బస్సును బలంగా ఢీకొట్టింది. ఈ ఘోర ప్రమాదంలో ఐదుగురు ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

# రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలలకు అదనంగా మరో 175 ఎంబీబీఎస్ సీట్లు



దీంతో ఈ ఒక్క విద్యా సంవత్సరంలోనే రాష్ట్రానికి ప్రభుత్వ వైద్య కళాశాల ల ద్వారా 325 అదనపు ఎంబీబీఎస్ సీట్లు లభించినట్లైంది. 2024-25 నుండి ఇప్పటి వరకు ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 505 సీట్లు అదనంగా లభించాయి. ఎంబీబీయస్ సీట్లు భారీగా పెరగడంతో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం ఎదురుచూస్తున్న నీట్ మెరిట్ విద్యార్థులకు ఊరటనిస్తోశీది.

**మంత్రి సత్యకుమార్ నిరంతర కృషి :** ఈ ఫలితాల వెనుక రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చేసిన నిరంతర కృషి కీలకంగా నిలిచింది. ఎన్ఎంసి అనుమతులు పెండింగ్‌లో ఉన్న ప్రతి కళాశాల పురోగతిని స్వయంగా సమీక్షిస్తూ, ఢిల్లీలో కేంద్ర ఆరోగ్య శాఖ, ఎన్ఎంసి ఉన్నతాధికారులతో పలుమార్లు సంప్రదించి రాష్ట్ర ప్రతిపాదనలకు ఆమోదం వచ్చేలా మంత్రి సమన్వయం చేశారు. అధికారులు గుర్తించిన లోపాలను వెంటనే సరిచేసేలా ప్రత్యేక దృష్టి సారించడంతో వరుసగా ఫలితాలు వస్తున్నాయి. అత్యంత కీలకమైన పిడుగురాళ్ల ప్రభుత్వ వైద్య కళాశాల విషయంలో సాంకేతిక అంశాలు అడ్డంకిగా మారిన సమయంలో మంత్రి స్వయంగా వ్యవహారాన్ని పర్యవేక్షించారు. అవసరమైన మౌలిక సదుపాయాలు, అధ్యాపకులు, పరికరాల కల్పనను వేగవంతం చేయడంతో ఎన్ఎంసి 100 ఎంబీబీఎస్ సీట్లతో అనుమతి మంజూరు చేసింది. దీంతో ఈ విద్యా సంవత్సరంలోనే అక్కడ తొలి బ్యాచ్ విద్యార్థులు అడుగుపెట్టనున్నారు.

కూటమి ప్రభుత్వ హయంలో రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో అదనంగా భారీ స్థాయిలో 505 ఎంబిబియస్ ప్రవేశాలకు అవకాశం లభించడంపై మంత్రి సంతోషాన్ని వ్యక్తం చేశారు. దీని వలన పేద విద్యార్థులకు ఎంతగానో ప్రయోజనం చేకూరుతుందన్నారు.

**విద్యార్థులకు ఎలా ఉపయోగం? :** రాష్ట్రంలో ప్రభుత్వ ఎంబీబీఎస్ సీట్లు పెరగడం వల్ల నీట్‌లో అర్హత సాధించిన మెరిట్ విద్యార్థులకు ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ప్రవేశ అవకాశాలు మరింత పెరగనున్నాయి. గతంలో కొద్దిపాటి ర్యాంకు తేడాతో ప్రభుత్వ సీటు కోల్పోయిన అనేక మంది పేద విద్యార్థులకు ఇప్పుడు అవకాశం దక్కే పరిస్థితి ఏర్పడుతోంది. ఖరీదైన ప్రైవేట్ వైద్య కళాశాలలను ఆశ్రయించాల్సిన అవసరం ఈమేరకు తగ్గనుంది. పేద విద్యార్థుల కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గడమే కాకుండా, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కూడా వైద్య విద్య అందుబాటులోకి రానుంది. అదనపు ప్రవేశాలతో రాష్ట్రానికి అవసరమైన వైద్యులు అందుబాటులోకొస్తారు.

**ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 2026-27లో సీట్ల పెంపు ఇలా...**

**నెల్లూరు-25**

**పాడేరు-50**

**కడప -75**

**విజయవాడ-75**

**పిడుగురాళ్ల -100**

**----------------------**

**మొత్తం-325**

**----------------------**

**కూటమి ప్రభుత్వ హయాంలో 1055 అదనపు ఎంబిబియస్ సీట్లు**

2024-25 విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 505, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో 550 అదనపు ఎంబిబియస్ ప్రవేశాలకు అనుమతులు లభించాయి. ఎన్ఎంసి నియమాల మేరకు ప్రైవేట్ వైద్య కళాశాలల్లో అదనంగా 50 శాతం సీట్లు గవర్నమెంట్ కోటాలో ( కన్వీనర్ కోటా) 275 సీట్లు విద్యార్థులకు దక్కుతాయి. మొత్తమ్మీద...2024-25 నుండి కూటమి ప్రభుత్వ హయాంలో 1055 అదనపు ఎంబిబియస్ సీట్లకు అనుమతులొచ్చాయి.ఈ అదనపు సీట్లతో రాష్ట్రంలో మొత్తం ఎంబిబియస్ సీట్ల లభ్యత 7090కి పెరిగింది. ఇందులో 15 శాతం సీట్లు ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో లభించడం విశేషం.

## ఎపి ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

ఈ ఉద్యోగులు సీపీఎస్ నుంచి ఓపీఎస్‌కు మారేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఈ ఉత్తర్వుల ప్రకారం, జీవో జారీ అయిన తేదీ నుంచి మూడు నెలల లోపు అర్హులైన ఉద్యోగులు తమ ఆప్షన్‌ను సంబంధిత అధికారులకు సమర్పించాల్సి ఉంటుందని ఆర్థిక శాఖ వెల్లడించింది. ఒకసారి ఓపీఎస్ లేదా సీపీఎస్‌కు సంబంధించి ఉద్యోగి ఎంచుకున్న ఆప్షన్‌ను మార్చుకునే అవకాశం ఉండదని ప్రభుత్వం పేర్కొంది. గడువులోపు ఎలాంటి ఆప్షన్ ఇవ్వని ఉద్యోగులు యథావిధిగా కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సీపీఎస్) పరిధిలోనే కొనసాగుతారని జీవోలో స్పష్టం చేసింది. ఈ మేరకు పూర్తి వివరాలతో కూడిన జీవో ఎంఎస్ నెం. 53ను ఆర్థిక శాఖ అధికారికంగా విడుదల చేసింది.

## స్పెయిన్‌లో కార్చిచ్చు బీభత్సం

గురువారం ప్రారంభమైన ఈ కార్చిచ్చు ప్రస్తుతం అదుపులోకి వచ్చినట్లు అండలూసియా ప్రాంతీయ ప్రభుత్వ అధ్యక్షుడు జువాన్మా మోరెనో తెలిపారు. దీంతో నిరాశ్రయులైన వెయ్యికి పైగా స్థానికులను తిరిగి వారి ఇళ్లకు వెళ్లేందుకు అధికారులు అనుమతించారు.స్పెయిన్‌లో వేసవి కాలంలో ప్రతిరోజూ సగటున 15 నుంచి 22 కార్చిచ్చులు నమోదవుతున్నాయని అధికారులు వెల్లడించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది.

## జమ్మూ కాశ్మీర్‌లో స్వల్ప భూకంపం

తెల్లవారుజామున 2 గంటలకు రిక్టర్ స్కేలుపై 3.6 తీవ్రతతో భూకంపం సంభవించింది. భూకంప కేంద్రం భూమిలోపల 10 కిలోమీటర్ల లోతులో ఉందని అధికారులు తెలిపారు. ఎలాంటి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం జరగలేదు. ఫిబ్రవరిలో కూడా బారాముల్లాలో భూకంపం సంభవించింది. ఆ రోజు 4.6 తీవ్రతతో సంభవించిన భూకంపానికి పటాన్ ప్రాంతం కేంద్రంగా ఉంది.

## ప్రభుత్వ బస్సును ఢీకొట్టిన ప్రైవేటు బస్సు

మరో 42 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఢీకొట్టిన వేగానికి ప్రైవేటు బస్సు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయి రోడ్డు పక్కన ఉన్న బస్ షెల్టర్‌లోకి దూసుకెళ్లగా, ప్రభుత్వ బస్సు రహదారిపైనే బోర్లా పడింది. తెల్లవారుజామున ప్రైవేట్ బస్సు డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడం వల్లే ఈ ఘోర ప్రమాదం జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. సమాచారం అందుకున్న కొట్టంపట్టి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని బస్సు శిథిలాల మధ్య చిక్కుకుపోయిన బాధితులను బయటకు తీశారు. గాయపడిన 42 మంది ప్రయాణికులను అత్యవసర చికిత్స నిమిత్తం మదురైలోని రాజాజీ ప్రభుత్వ ఆసుపత్రి, మేలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# శభాష్ డీడీ వేలాయుధం...!

మొదటి పేజీ తరువాయి

ఇక అసలు విషయానికి వస్తే... ఒక రాష్ట్ర ప్రభుత్వం లో ఉన్న అన్ని శాఖల సమాచారాన్ని ప్రజలకు మీడియా ద్వారా చేరవేసేది సమాచార పౌర సంబంధాల శాఖ ఒకటి.ఈ పౌర సంబంధాల శాఖ నిర్వహణ అనేది ఆ శాఖ అధికారులకు చాలా ఒత్తిడితో కూడుకొన్నదని చెప్పాలి.అయితే ఈ ఒత్తిడి నిజమైన ఉద్యోగి కి ఉంటుందనేది యదార్థం. వేలాయుధం లాంటి అధికారులకయితే ఎడారిలో ఇసుక నుండి కూడా థైలం ఎలా తీయాలో తెలిసిన నిష్ణాతుడని చెప్పాలి.ఎందుకయ్యా అంటే ఒక వ్యవస్థ లో ఎన్ని రకాల అవినీతి చేయచ్చోన్న విషయంలో పిహెచ్డీ పట్టా పొందిన వ్యక్తి వేలాయుధమని చెప్పాలి.

ఈయన తిరుపతి నుండి డిపిఆర్వో గా ,అసిస్టెంట్ డైరెక్టర్ గా అనంతపురం లోనే జిల్లా విభజన తరువాత శ్రీ సాత్యసాయి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ,ఆ తరువాత డిప్యూటీ డైరెక్టర్ గా సొంత జిల్లా చిత్తూరు జిల్లా లో ప్రస్తుతం ఉన్నారు.అనంతపురం జిల్లాలో డిపిఆర్వో గా ఉన్నప్పుడు ఐదు సంవత్సరాలు పత్రికలతో నేరుగా సంబందాలు లేకుండా కేవలం ఆఫీస్ కే పరిమితము చేయడం జరిగినట్లు అనంతపురం జిల్లా లోని అధికారులకు ,పత్రికల వారికి తెలిసిందే.కారణం పత్రికా ప్రకటన కూడా సరిగా ఇవ్వలేరని.ఆ పని తనం ఇప్పుడు కూడా చిత్తూరు జిల్లా లో కూడా తేట తెల్లం అవుతూనే ఉంది.ఇందులో సందేహం లేదు.అలాంటి గొప్ప అధికారి వేలాయుధం కు అసిస్టెంట్ డైరెక్టర్ గా అనంతపురం లోనే పదోన్నతి ఇవ్వడం జరిగింది.కారణం ఆయన కులం కార్డ్ అన్నది అప్పట్లో ప్రచారం బాగా జరిగింది. ఇక జిల్లాల విభజన లో అనంతపురం నుంచి శ్రీ సత్య సాయి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ గా పీఆర్ వింగ్ తరువున అక్కడ పెద్ద పీట వేయడం జరిగింది.ఈ నేపథ్యంలో సమాచార శాఖ కార్యాలయ అధికారుల పర్యటన కొరకు బోలెరో వాహనం,స్వరాజ్ మజ్ద వాహనం రెండు శ్రీ సత్యసాయి జిల్లాకు కేటాయించడం జరిగింది.ఇంకేముంది సారు వారికి సంబరాలు మొదలై నట్లు చెప్పచ్చు.

కారణం వేలాయుధం సార్ కి ఎప్పుడు నిధుల కొరత తక్కువ అయ్యిందో అప్పుడు బొలెరో వాహనం మరమ్మతులకు రావడం పరిపాటిగా మారడం నిత్య కృత్యమైనదని అనేక ఆరోపణలు లేక పోలేదు. ఇక జిల్లాలో పని చేసే పాత్రికేయుల కు ప్రభుత్వం అందించే అక్రిడేషన్ కార్డు ల మంజూరు,అక్రెడిషన్ కమిటీ ల సభ్యుల ఎంపిక ఏదైనా సార్ వేలాయుధం వెల కట్టి ఏలు బడి సాగించడాని అనడానికి ఇప్పటికే లోకాయుక్త,హైకోర్టు లలో నడుస్తున్న కేసుల ను బట్టి చెప్పచ్చు. ఇక్కడ ఈయన గొప్ప తనం ఏమిటంటే ప్రభుత్వం రూపొందించిన అక్రిడేషన్ జీఓకే సరికొత్త అర్థం పరమార్థం కనిపెట్టిన గొప్ప శాస్త్రవేత్తని అనడం లో తప్పులేదు.అక్రిడేషన్ మినిట్స్ లో మానవీయ కోణం అని పేర్కొన్న అధికారి బహుశా వేలాయుధం తరువాతే ఎవరైన అని చెప్పచ్చు. ఇక సమాచార హక్కు చట్టానికి కూడా సరికొత్త నిర్వచనం సూచించిన అభినవ అంబెడ్కర్ అన్నా తప్ప కాదేమి కాదని అనచ్చు.సమాచార హక్కు చట్టం ప్రకారం దరఖాస్తు డారుడు కోరిన సమాచారం ఇవ్వడానికి ప్రతి పేజీకి 2 రూపాయలు అనేది వాస్తవం.కానీ ఈయన మూడు రూపాయలని నిర్ధారణ చేసిన గొప్ప వ్యక్తి గా పరిగణలోకి తీసుకోవచ్చు.ఇక ఫొటో గ్రాఫర్ కు అక్రిడేషన్ కమిటీలో స్థానం ఇవ్వాల్సి ఉండి ఫోటోగ్రాఫర్ చిన్న దిన పత్రికల తరుపున ఉన్నా దానిని దాటవేసి పీరియాడికల్స్ తరుపున పేరు ప్రతిపాదనలు పంపిన అత్యుత్తమ అధికారి వేలాయుధమే. ఇక పుట్టపర్తిలో పాత్రికేయులు ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరయితే భోజన, టీ స్నాక్స్ ఇవ్వడం అనేది ప్రభుత్వ అధికారులు ఇచ్చే గౌరవం.అయితే అందులో కూడా వేలాయుధం పుట్టపర్తి లో జరిగిన ఓ మీటింగ్ లో 60 రూపాయల సమోసా ఇచినట్లు దొంగ లెక్కలు రాసి బిల్లులు డ్రా చేసిన నిజాయితీ కి నిలువెత్తు గా నిలిచారు వేలాయుధం.ఇక్కడ అచ్చర్యం ఏమిటంటే హైదరాబాద్ ఇరాని కేఫ్,భావర్చిలో ఉల్లి సమోసా 5 రూపాయలు, అలు సమోసా అయితే 10 రూపాయలు మాత్రమే.కానీ పుట్టపర్తి సమోసా 60 రూపాయలంటే అందులో పుట్టపర్తి సాయిబాబ కంటే మహిమ కలిగిన సమోసా ఇచ్చారా అని అనేక ఫిర్యాదులు ఉన్నతాధికారులకు కూడా కొంతమంది జర్నలిస్ట్ లివ్వడం జరిగింది.

ఇక ప్రభుత్వమన్నా ప్రభుత్వ ఆస్తులన్నా వేలాయుధం కు ఉన్న విలువ గౌరవం ఎంతటిదా అంటే పాత్రికేయ సమావేశం కోసం ఉపయోగించే స్వరాజ్ మజ్దా వాహనం రిపేరు ఖర్చు అక్షరాలా ఇరవైవేల రూపాయల వరకు అవుతుంటే గత ఐదు సంవత్సరాల కాలంగా ఒక ప్రవేటు కాళీ స్థలంలో రిపేరు కొరకు ఉంచిన అద్దె ఖరీదు అక్షరాల రెండు లక్షల రూపాయల వరకు మాత్రమే చెల్లించ వలసి ఉంది. ఆ వాహనం ఐదు సంవత్సరాలు కావస్తున్నా అటు సమాచార శాఖ కార్యాలయంలో గానీ ఇటు కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో లేకుండా ప్రవేటు వ్యక్తుల చేతుల్లో ఉంచడం మూలానా అసలు ఆ వాహనం వాస్తవ పరిస్థితి ఏమిటి ఇప్పుడున్న పరిస్థితి లో వాహనం యొక్క స్థితిగతులు ఏమిటీ ఆ వాహనం యొక్క ఇంజన్,ఇతర విలువైన పరికరాల మార్పు జరగలేదని కచ్చితంగా నిర్ధారణ చేసే వారు ఎవరన్న ప్రశ్న తలెత్తుతోంది.దీనికి తోడు ఇప్పుడు ఆ వాహనం మూల పడిన అంటే పనికిరాని వస్తువుగా చూపించి పాత సామానుల కు అమ్మి చేతుల దులుపు కోవచ్చన్న ఆలోచన లో ఉన్నట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అయితే ఇక్కడ ప్రధానంగా చర్చించాల్సిన ,ఆలోచన చేయాల్సిన విషయం ఏమిటంటే వాహనం రిపేరు కోసం బడ్జెట్ మంజూరు అవ్వడం దానిని వినియోగించుకోకుండా వదిలివేసి సదరు కార్యాలయంలో పని చేసే కింది స్థాయి సిబ్బంది వద్ద మొదట అప్పు ఆ పై వాహనం రిపేరని చెప్పి ఆ వాహనం రిపేరు కాక ఆ డబ్బులు ఇచ్చిన వారికి తిరిగి ఇవ్వక తాను ఆర్జేడీ కడప కు వస్తానని అప్పుడు అందరిపై కక్ష తీర్చుకుంటానని బెదిరించడం, ఆ విషయం శాఖా పరమైన విచారణ లో ఫోన్ పే ఆధారాలు కూడా ఇవ్వడం జరిగిందని ఆఫ్ ది రికార్డ్ విచారణ అధికారులు తెలియ పరుస్తున్నారు. ఇక గత సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల విషయాలు తెలుసుకునెందుకు ఏర్పాటు చేసిజ్ ఎల్ ఈడీ టీవీ ఏ ఇంట్లో దాగి ఉందొ వేలాయుధం గారికే తెలుసునని అక్కడ గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ విషయాల పై కూడా సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు అడిగినా కూడా సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అనేక ఫిర్యాదులు కూడా పై అధికారులకు చేసినా పట్టించుకోకుండా ఉన్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చిత్తూరు డిప్యూటీ డైరెక్టర్ గా అధికారిక ఫోన్ నుండి అశ్లీల వీడియోలు విడుదల అయ్యి దానిపై ప్రముఖ ఎలాంటి మీడియా లో పెద్ద ఎత్తున విమర్శలు వచ్చినా ఇప్పటికి ఆ వీడియో లు ఎలా వచ్చాయి.. స్వయం తప్పిదామ హ్యాకర్లు చేసారా అన్నది నిర్ధారణ అయ్యిందా అంటే సరైన సమాధానం దొరకని పరిస్థితి.

ఇక మరొక విషయానికి వస్తే కులం కూడు పెడుతుందా అంటే అవుననే చెప్పచ్చు వేలాయుధం విషయంలో .సమాచార శాఖ పూర్వపు డైరెక్టర్ హిమాన్స్ శుక్లా కు వేలాయుధం పై ఫిర్యాదు చేయగా విచారణకు ఆదేశించి నాటి అడిసనల్ డైరెక్టర్ ఇంచార్జ్ గా ఉన్న మేడం స్వర్ణలత ఒకే కులం, అవినీతి లో కూడా తాను కూడా తక్కువేమీ కాదని ఆ విచారణ జరిపించకుండానే కాలాన్ని వెళ్లబుచ్చి కాగితాలను చెట్టబుట్టలో వేసి వెళ్లిపోవడం జరిగింది అంతకంటే ముందు కడప ఆర్జేడీ మహబూబ్ బాషా కు వేలాయుధం పై అనేక ఫిర్యాదులు చేసినా అయన కూడా ఆ ఫిర్యాదులను బుట్టదాఖాలు చేసినట్లు వేలాయుధం అవినీతి పై న్యాయ పోరాటం చేస్తున్న వారు తెలియ పరుస్తున్నారు. ఈ ఆర్జేడీ కడప లో విధులు నిర్వర్తించాల్సి ఉండగా ఆయన కర్నూలులో ఉంటూ ఆ జోన్ ను గాలికి వదిలి వేయడం వల్ల ఇలాంటి అవినీతి ఆరోపణలు ఆయా జిల్లాలలో చోటుచేసుకున్నాయనే విమర్శలు లేక పోలేదు. ఇప్పుడు జేడీ అడ్మిన్ గా డైరెక్టరేట్ లో ఉండడం మూలానా వేలాయుధం ప్రభుత్వ విధుల పట్ల నిర్లక్ష్యం, దుర్వినియోగం చేసి ప్రభుత్వ ఆస్తిని అంటే వాహనాన్ని నాశనం చేసిన విషయాన్ని బైటికి రాకుండా పాత సామాన్లు కింద అమ్మేసి ఆ రికార్డ్ లకు ముగింపు పలుకుతాడనే బలమైన విశ్వాసం తో వేలాయుధం ఉన్నాడనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ధర్మం కోసం తన కుటుంబాన్ని సైతం త్యాగం చేసిన సత్య హరిశ్చంద్రుడు కంటే ఎక్కువగా ఉద్యోగ ధర్మం కోసం ఏ చిన్న తప్పును కూడా సహించనివాడు,రాజ్యాంగం రాసిన నాటి అంబెడ్కర్ కంటే ఎక్కువగా రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేసే అసలు ఉద్యోగం డైరెక్టరేట్ జాయింట్ డైరెక్టర్ అయ్యి సొంత జిల్లాను చక్కబెట్టాలని కడప ఆర్జేడీ గా డిప్యూటేషన్ పై బాధ్యతలు నిర్వర్తిస్తున్న వేంకటేశ్వర ప్రసాద్ ఈ వేలాయుధం వ్యవవహారం పై స్పందించి చర్యలు తీసుకుంటారా లేక సర్దుకు పోతారా అన్నది వేచి చేస్తూ ప్రస్తుత డైరెక్టర్ సమాచార శాఖలో జిల్లాలలో జరుగుతున్న అవినీతి పై ఉక్కుపాదం మోపక పోతే సమాచార శాఖకు చీడ పురుగుల బెడద ఎక్కువవుతుందని చెప్పక తప్పని పరిస్థితి.ఇంకొక ప్రధానమైన కీలకమైన అంశం ఏమిటంటే ఆయన ఉద్యోగం ప్రమోషన్ అంతా కూడా ఆయన స్వస్థలం రాయలసీమ, ఇప్పుడు చిత్తూరు జిల్లాకే పరిమితం కావడం ప్రత్యేకత.ఈ రాష్ట్రంలో వేలాయుధం ఏలుబడి బహుశా ఉమ్మడి రాష్ట్రంలో కూడా సమాచార శాఖ లో జరిగి ఉండదేమో అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మహిళా అధికారులని కూడా చూడకుండా జిల్లాల సరిహద్దులు దాటి సుదూర ప్రాంతాలకు ప్రమోషన్ పేరుతో బదిలీ చేస్తున్న సమాచార శాఖ వేలాయుధం ను మాత్రమే రాయలసీమ జిల్లాలకు పరిమితం చేయడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటనే ప్రశ్న అదే శాఖ అధికారుల నుండి బహిర్గతం చేస్తున్నారు. అదే మరి కులం కూడు పెడుతుందా అంటే వేలాయుధం కు మాత్రమే ఆ ఒక్క మినహాయింపు ఇచ్చారు మేడం స్వర్ణలత. అందుకే శభాష్ వేలాయుధం, శభాష్ స్వర్ణ లతని అనని తప్పని పరిస్థితి దాపురించింది.

# గోదావరి డెల్టాకు శాశ్వత భద్రత

గోదావరి పుష్కరాలకు గేట్లను అమర్చే పనులను పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. ధవళేశ్వరం బ్యారేజీ నుంచి ప్రస్తుతం సముద్రంలోకి ఎంత నీరు వెళ్తోందని సీఎం చంద్రబాబు ఆరా తీశారు. ప్రస్తుతం 27 వేల క్యూసెక్కుల నీరు సముద్రంలోకి వెళ్తోందని అధికారులు వివరించారు. అలాగే కాల్వలకు ఎన్ని క్యూసెక్కులు విడుదల చేశారని ముఖ్యమంత్రి అడిగారు. 14,700 క్యూసెక్కుల నీరు కాల్వలకు వదిలామని అధికారులు చెప్పారు. కాల్వ చివరి భూములకూ నీరు అందేలా నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని సీఎం ఆదేశించారు. ఈ విషయంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు బాధ్యత తీసుకోవాలని ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలోని పిచ్చుకలంకలో రైతులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గోదావరి డెల్టాకు దేశానికే అన్నపూర్ణ అనే ఖ్యాతి రావడానికి సర్ ఆర్థర్ కాటన్ నిర్మించిన ఆనకట్టే కారణమని, అనంతరం ఎన్టీఆర్ హయాంలో నిర్మించిన కొత్త బ్యారేజీతో మరో పంటకు సాగునీరు అందించే అవకాశం ఏర్పడిందని చంద్రబాబు గుర్తుచేశారు. 2.9 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం, 32.2 లక్షల క్యూసెక్కుల వరదను తట్టుకునే సామర్థ్యంతో పాటు ఈస్టర్న్, సెంట్రల్, వెస్టర్న్ డెల్టాల్లో కలిపి 10.13 లక్షల ఎకరాలకు సాగునీరు అందేలా బ్యారేజీ ఉపయోగపడుతోందన్నారు. అయితే 50 ఏళ్లకు పైగా గేట్లు, మోటార్లు, విద్యుత్ వ్యవస్థలు పాతబడటంతో వాటి ఆధునీకరణ అత్యవసరమైందని ముఖ్యమంత్రి చెప్పారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం రూ.32 కోట్లతో కొత్త గేట్లను అమర్చిందని, ఇప్పుడు మిగిలిన పాత గేట్ల స్థానంలో 117 కొత్త గేట్లను తొమ్మిది నెలల్లో అమర్చేలా చర్యలు ప్రారంభించామని సీఎం తెలిపారు. గత పాలకులు ఇరిగేషన్ ప్రాజెక్టులను కనీస నిర్వహణ కూడా చేపట్టలేదని విమర్శించారు. గేట్లు కొట్టుకుపోయినా పట్టించుకోలేదని... కనీసం గ్రీజ్ పెట్టేందుకు అవసరమైన నిధులను కూడా గత పాలకులు ఇవ్వలేదని ముఖ్యమంత్రి అన్నారు. తుంగభద్ర ప్రాజెక్టుకు మొత్తంగా కొత్త గేట్లను బిగించామని వివరించారు. తాము గత రెండేళ్లలోనే సాగునీటి రంగానికి రూ.24 వేల కోట్లు వెచ్చించామని ముఖ్యమంత్రి తెలిపారు.

**పోలవరం నిర్వాసితులను ఆనందంగా ఉంచుతాం :** ఒకప్పుడు కోనసీమలో వరికి మద్దతు ధర లేక రైతులు క్రాప్ హాలిడే ప్రకటించే పరిస్థితి నెలకొంటే, ఇప్పుడు రైతుల ధాన్యానికి గిట్టుబాటు ధరతో పాటు విక్రయించిన 24 గంటల్లోనే డబ్బులు వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని, అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో గత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించిందని సీఎం విమర్శించారు. 2014-19 మధ్య 72 శాతం పనులు పూర్తిచేయగా, ఆ తర్వాత ఐదేళ్లలో కేవలం 2 శాతం పనులు మాత్రమే జరిగాయని అన్నారు. టీడీపీ ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021 నాటికే పోలవరం పూర్తయ్యేదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పనులు వేగవంతమై ప్రస్తుతం 89 శాతం పురోగతి సాధించామని తెలిపారు. నిర్వాసితులకు పూర్తి న్యాయం చేస్తామని, పునరావాసం, పరిహారం విషయంలో ఎలాంటి రాజీ ఉండదన్నారు. వారిని ఆనందంగా ఉంచుతామని... అనుకున్న సమయానికి పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ప్రకటించిన క్యాలెండర్ కు అనుగుణంగా ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులు చేపడుతోందని చెప్పారు. పోలవరం పూర్తయితే గోదావరి జిల్లాలకు నీటి సమస్య శాశ్వతంగా తీరుతుందని, పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను కృష్ణా డెల్టా, రాయలసీమకు తరలించి అక్కడి వ్యవసాయ రూపురేఖలనే మార్చామని ముఖ్యమంత్రి వివరించారు. మైక్రో ఇరిగేషన్ విస్తరించడంతో ఉద్యాన పంటలు అభివృద్ధి చెందాయని, పరిశ్రమలకు నీటి సరఫరా సాధ్యమై కియా వంటి భారీ పరిశ్రమలు రాయలసీమకు వచ్చాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**కూటమిపై గోదావరి జిల్లాల ప్రజల అభిమానం తరగనిది :** గోదావరి ప్రజలు అభివృద్ధిని ఆదరించే స్వభావం కలవారని, గతంలోనూ టీడీపీకి అపూర్వ ఆదరణ ఇచ్చారని చంద్రబాబు గుర్తు చేశారు. 2024 ఎన్నికల్లో కూటమికి ఇచ్చిన భారీ విజయాన్ని రాష్ట్ర అభివృద్ధికి ఇచ్చిన ఆశీర్వాదంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల సహకారం, భగవంతుడి ఆశీస్సులతో ఆర్థిక సవాళ్లను అధిగమించి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, పుష్కర ఘాట్ల అభివృద్ధితో పాటు రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల్లో సుమారు రూ.1,200 కోట్లతో మౌలిక వసతులు కల్పించనున్నట్లు వెల్లడించారు. పిచ్చుకలంక, బొబ్బర్లంక ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని, కోనసీమకు రైల్వే లైన్ తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. కోవ్వూరులో కోకో సిటీ ఏర్పాటు చేయనున్నట్లు కూడా ప్రకటించారు. ఆక్వా రైతులకు యూనిట్‌కు రూ.1.50కే విద్యుత్ అందిస్తున్నామని, మెట్ట ప్రాంతాల్లో పామాయిల్, కోకో సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తోందని చెప్పారు. వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గుతున్న నేపథ్యంలో రైతులు పంటల ఎంపికలో శాస్త్రీయ విధానాలు అనుసరించాలని సీఎం సూచించారు.

**అభివృద్ధి-సంక్షేమమే కూటమి లక్ష్యం :** రాష్ట్ర పునర్నిర్మాణమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రధాని నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో కలిసి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ నెలలోనే తల్లికి వందనం నిధులు జమ చేస్తామని, సామాజిక భద్రత పెన్షన్లు, రైతు సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్నప్పటికీ ప్రజల మధ్యకే రావాలనే తపనతో ఉన్నారని, ముంబై వెళ్లి ఆయనను పరామర్శించి పూర్తిగా కోలుకున్న తర్వాతే ప్రజాసేవలో పాల్గొనాలని సూచించినట్లు చెప్పారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్, రౌడీయిజంపై రాజీపడబోమని సీఎం హెచ్చరించారు. మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు, వ్యక్తిత్వ హననం, సోషల్ మీడియా దుర్వినియోగాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందన్నారు. గంజాయిని ప్రోత్సహించే వారిపైనా, మహిళలను కించపరిచే వారిపైనా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రౌడీలతో, బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్ లను మించి గొడ్డలి పార్టీతోనే సమస్యలు సృష్టిస్తోందని సీఎం మండిపడ్డారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులపై అసభ్యంగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని... ఆడవాళ్లని అసభ్యంగా మాట్లాడే వారిని గొడ్డలి పార్టీ సమర్థిస్తోందని విమర్శించారు. సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తూ... గొడ్డలి పార్టీ నేతలు ఫైనాన్స్ చేస్తున్నారు.. స్టూడియోలు పెట్టిస్తున్నారని విమర్శించారు. గంజాయి, బ్లేడ్ బ్యాచ్ లను గొడ్డలి పార్టీ సపోర్ట్ చేస్తోందని... వారికి డబ్బులిచ్చి ప్రోత్సహిస్తోందని ముఖ్యమంత్రి చెప్పారు. వీళ్లపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేష్, పొంగూరు నారాయణ, వాసంశెట్టి సుభాష్, ఎంపీ గంటి హరీష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## రాయలసీమ లిఫ్ట్ గేమ్ చేంజర్

రాయలసీమ ఎత్తిపోతల పథకం టాస్క్ ఫోర్స్ కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరులో నిర్వహించిన రౌండ్‌టేబు ల్ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, రాయలసీమ నీటి హక్కుల పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాన్ని చేపడతామని స్పష్టం చేశారు. ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపు, పోలవరం అంశం, రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టు నిలిపివేత వంటి విషయాలపై ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిందేనని, రైతులు, మేధావులు, ప్రజాసంఘాలు, అన్ని రాజకీయ పక్షాలు ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రెస్‌మీట్‌లో సజ్జల రామకృష్ణారెడ్డి ఏమన్నారంటే.''రాయలసీమ లిఫ్ట్ ఈ ప్రాంతానికి జీవనాధారం రాయలసీమ, నెల్లూరు, చెన్నైకి కృష్ణా జలాల్లో 101 టీఎంసీల నికర జలాల కేటాయింపు ఉన్నా, ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపు, ఎగువ రాష్ట్రాల్లో కొత్త ప్రాజెక్టులు, తెలంగాణ రాష్ట్రం తక్కువ ఎత్తు నుంచే నీటిని తీసుకుంటున్న పరిస్థితుల వల్ల ఆ నీటిని వినియోగించుకునే అవకాశం క్రమంగా తగ్గిపోయింది. ఈ సంక్షోభానికి ఏకైక పరిష్కారం రాయలసీమ ఎత్తిపోతల పథకమే. తెలంగాణ తీసుకుంటున్న అదే స్థాయి నుంచి రోజుకు 3 టీఎంసీల నీటిని ఎత్తిపోసేలా శ్రీ వైయస్ జగన్ గారు ఈ ప్రాజెక్టును ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో రాయలసీమ లిఫ్ట్ పనులు 80 శాతానికి పైగా పూర్తయ్యాయి. కాలువలు, సివిల్ పనులు పూర్తి చేసి రూ.900 కోట్లకు పైగా బిల్లులు చెల్లించాం. పంపులు, మోటార్లకు కూడా ఆర్డర్లు ఇచ్చాం. ప్రభుత్వం మారిన తర్వాత వాటిని బిగించి ప్రాజెక్టును పూర్తి చేయాల్సింది పోయి కూటమి ప్రభుత్వం పనులు నిలిపివేసింది. దీంతో రాయలసీమకు కేటాయించిన నికర జలాలను కూడా వినియోగించుకోలేని ప్రమాదం ఏర్పడింది. ఈ ఏడాది జనవరిలో తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టు ఎందుకు ఆగిపోయిందో ప్రజలకు తెలిసింది. తనతో జరిగిన చర్చలో చంద్రబాబు రాయలసీమ లిఫ్ట్‌ను ఆపేస్తానని చెప్పారని ఆయన వెల్లడించారు. దాదాపు పూర్తయిన ఈ ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నిస్తే ప్రభుత్వం ఇప్పటి వరకు స్పష్టమైన సమాధానం చెప్పలేదు. ఒకసారి పర్యావరణ అనుమతుల పేరుతో, మరోసారి ప్రాజెక్టును తామే ఆపలేదంటూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసింది. కానీ అందుకు విరుద్ధంగా ఆధారాలను కూడా మేము ప్రజల ముందుంచాం. ప్రస్తుతం నీటి లభ్యతపై తీవ్ర అనిశ్చితి నెలకొన్న సమయంలో రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలి. ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపు వల్ల కేవలం రాయలసీమ మాత్రమే కాదు, కృష్ణా జలాలపై ఆధారపడిన మొత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభావితమవుతుంది. అయినా ఆల్మట్టి ఎత్తు పెంపుపై చంద్రబాబు నాయుడు కేంద్రాన్ని ప్రశ్నించడం లేదు. గతంలోనూ ఇదే వైఖరి ప్రదర్శించారు. ఇప్పుడు కూడా కేంద్రంలో కీలక పాత్రలో ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఒక్క మాట మాట్లాడకుండా ఇరిగేషన్ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. పోలవరం ఎత్తు తగ్గింపు అంశంపైనా ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదు.

రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టు పూర్తి చేయడం, ఆల్మట్టి ఎత్తు పెంపుపై కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడం, పోలవరం అంశంపై ప్రభుత్వం సమాధానం చెప్పేలా చేయడం కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్ని రాజకీయ పార్టీలు, పౌరసంఘాలు, మేధావులతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుంది. పూర్తి కావాల్సిన రాయలసీమ లిఫ్ట్‌ను వదిలేసి బనకచర్ల పేరుతో కొత్త భ్రమలు సృష్టించడం ప్రజలను మోసం చేయడమే. రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టే రాయలసీమ భవిష్యత్తును మార్చే గేమ్ చేంజర్. అది లేకపోతే రాయలసీమ, నెల్లూరు జిల్లాలకు కేటాయించిన నికర జలాలను కూడా వినియోగించుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. అందుకే రైతులు, మేధావులు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలన్నీ ఈ పోరాటంలో భాగస్వాములు కావాలి ''అని సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు

# వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేదు: కలెక్టర్ డీకే బాలాజి

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం నిర్వహించి అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావు లే కుండా, ప్రతి వినతిని నిర్ణీత గడువులో పరిష్క రించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశిం చారు.సోమవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆయన జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, ఇంచార్జి డిఆర్ఓ పి పోతురాజు, కేఆర్ఆర్సి ఎస్డిసి పి నీలకంఠేశ్వర రెడ్డి, చిలకలపూడి సిఐ ఎస్కే అబ్దుల్ నబీతో కలసి వినతులు స్వీకరిం చారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ మీకోసం కార్యక్రమంలో ప్రజలు సమ ర్పించే అర్జీలను పరిష్కరించే విధానం, వాటిని ఆన్లైన్లో సమర్పించే ప్రక్రియపై జిల్లా కలెక్టర్ అధికా రులకు వివరించారు. అర్జీలను సరైన రీతిలో ఎండార్స్మెంట్ చేయకుండా పదే పదే తప్పులు చేస్తున్నారని, దీనివల్ల అర్జీలు రీఓపెన్ అవుతున్నా యని, ఆ తప్పిదాలు పునరా వృతం కాకుండా చూడాలని చెప్పారు. ఒక వ్యక్తికి చెందిన అర్జీను పూర్తిగా పరిష్కరిస్తేనే ఆన్లైన్ పోర్టల్ లో సిటిజన్ బెనిఫిటెడ్ అనే ఆప్షన్ ను ఎంచుకొని సమర్పించా లని, అలా కాకుండా అర్జీదారుని పరిష్కారం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉంటే గనక సిటిజెన్ యెట్ టు బి బెనిఫిటెడ్ అనే ఆప్షన్ను ఎంచుకొని సమర్పించాల్సి ఉంటుం దన్నారు. ఈ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అర్జీలలో కొన్ని: బాపులపాడు మండలం రామన్నగూడెం గ్రామంలో ఉపాధి హామీ పథకం పనుల్లో ఫీల్డ్ అసిస్టెంట్ కొన్నేళ్లుగా అవకతవక లకు పాల్పడుతున్నారని గ్రామస్థులు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. పనికి రాని వ్యక్తులకు హాజరు నమోదు చేసి, వారి వేతనాల్లో వాటా తీసుకుంటున్నారని చెప్పారు.

అలాగే అర్హులైన తమకు పని కల్పించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొంటూ, సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్పై సమగ్ర విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ను కోరారు.* మచిలీపట్నం మండలం



గోకవరం పంచాయతీ ఓడరేవుపాలెంకు చెందిన చిట్టిప్రోలు రమా సత్యవతి జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు.

తన ఇద్దరు కుమార్తెలు పుట్టుకతోనే వికలాంగులని, పెద్ద కుమార్తె (36) ఇప్పటికీ మంచానికే పరిమితమై ఉందని తెలిపారు. వారి సంరక్షణ కారణంగా తాను ఉపాధికి వెళ్లలేకపో తున్నానని, భర్త కూలి పనులతోనే కుటుంబం నడుస్తోందని పేర్కొ న్నారు. ప్రస్తుతం పెద్ద కుమార్తెకు అందుతున్న రూ.6 వేల పింఛన్ను రూ.15 వేలకు మార్పు చేసి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కలెక్టర్ను కోరారు.కార్యక్రమంలో జెడ్పీ సీఈవో డాక్టర్ జే అరుణ, ఆర్ అండ్ బి ఈఈ లోకేశ్వరావు, ఎల్డిఎం రవీంద్రారెడ్డి, మత్స్య శాఖ అధికారి అయ్యా నాగరాజా, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి, వ్యవసాయ ఉద్యాన శాఖల అధికారులు జ్యోతి రమణి, జే జ్యోతి, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ యుగంధర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సోమశేఖర్, సర్వే ఏడి లక్ష్మణరావు, ఎన్టీఆర్ వైద్యసేవ డిసి సతీష్, డ్వామా పీడీ ఎన్ శివప్రసాద్ యాదవ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా యువనేత శ్రీరాం ధనుంజయ (చినబాబు) జన్మదిన వేడుకలు

– వేడుకలలో పాల్గొన్న శ్రీరాం కృష్ణ పవన్

జగ్గయ్యపేట,ప్రజాభూమి

నియోజకవర్గ తెలుగుదేశం పార్టీకి సమన్వయకర్త యువ నాయకులు శాసనసభ్యులు శ్రీరాం తాత య్య సోదరులు శ్రీరాం ధనంజయ (చినబాబు) జన్మదిన వేడుకలను జగ్గయ్యపేట పట్టణంలో పేద లతో కలిసి వారి అభిమానులు ఘనంగా నిర్వ హించారు.మొదటగా ముస్లిం మైనార్టీ ఆధ్వ ర్యంలో టౌన్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఉమ్మర్ వితరణతో జగ్గయ్యపేట పట్టణం మిట్టగూడెం మండల పరిషత్ సెంటర్ ఉర్దూ స్కూల్లోని సుమా రు 65 మంది పిల్లలకు భోజనం చేసే ప్లేట్లు, గ్లాసు లు మరియు రెండు వాటర్ క్యాన్లను యువ నాయ కులు శ్రీరాం తాతయ్య తనయులు శ్రీరాం కృష్ణ పవన్ చేతుల మీదుగా అందజేశారు.అదేవి ధంగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాత య్య నివాసం వద్ద యూత్ సభ్యులు లొల్ల గోపి, నవీన్ ల వితరణతో సుమారు 155 మందికి దుస్తులను యువ నాయకులు శ్రీరామ కృష్ణ పవన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇందులో 110 మంది మహిళలకు చీరలు, 45 మంది పురు షులకు ప్యాంటు, షర్టులు పంపిణీ చేయడం జరిగింది. అలాగే గుంజ నాగరాజ్ ఆధ్వర్యంలో, శ్రీ శివానంద సేవా సమితి వారి సహకారంతో భోజన ఏర్పాట్లు కూడా చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ కొండయ్య, నియోజవర్గ మైనార్టీ అధ్యక్షు లు అక్బర్,షేక్.మదార్ సాహెబ్, మైనేని రాధా,ఖాసిం, ఇజాజ్, సైదా నాయుడు, గుంజ నరసయ్య, నకరికంటి వెంకట్, అప్పారావు, అమ్మనబోయినరాని, పితాని, బబ్లూ, నాగుల్ మీరా(PA), షబ్బు, గురునాథం, త్రినాథ్, తోకల అశోక్, ఉద్దగిరి.గిరి గోపి, నీలం శివ,కోటి, రఫీ, కొత్త మాస్ రామారావు, రహీం, అజగర్, బాలే బాబు, అబూబకర్, తదితరులు పాల్గొన్నారు.





## మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలి

### కలెక్టర్కు నారీశక్తి వినతిపత్రం... మద్దతు తెలిపిన సిపిఐ



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

పార్లమెంటు, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33 శాతం సీట్ల రిజర్వేషన్ కల్పించే "నారీ శక్తి వందన్ అధినియమ్-2023" చట్టాన్ని ఈ వర్షాకాల పార్లమెంట్ సమావేశాల నుంచే అమలు చేసేలా కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని డి మాండ్ చేస్తూ సోమవారం మచిలీ పట్నంలో కలెక్టర్కు వినతి పత్రం సమర్పించారు.ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య (NFIW) కృష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్లో నిర్వ హిం చిన 'స్పందన' కార్యక్రమంలో కలెక్టర్ను కలిసి ఈ అర్జీని అందజేశారు. ఈ నారీశక్తి పోరాటానికి సిపిఐ (CPI) పార్టీ పూర్తి మద్దతు ప్రకటిం చింది. ముఖ్య నేతల డిమాండ్లు:తక్షణ అమలు: ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత వచ్చిన 33% మహిళా రిజర్వేషన్ చట్టాన్ని కాలయాపన చేయకుండా రాబోయే పార్లమెంట్ సమావేశాల నుంచే అమలు చేయాలి.మహిళా సాధికారత: చట్టసభల్లో మహిళలకు తగిన ప్రాధాన్యత దక్కినప్పుడే నిజమైన నారీశక్తి వికాసం జరుగుతుంది. హాజరైన ప్రముఖులు:ఈ కార్యక్ర మంలో మహిళా సమైక్య కృష్ణా జిల్లా కార్యదర్శి మల్లు పెద్ది రత్నకు మారి, సిపిఐ సీనియర్ నాయకురాలు దేవభక్తిని నిర్మల, జిల్లా మహిళా సమైక్య కోశాధికారి కంతమునేని జ్యోత్స్నదేవి, కృష్ణా జిల్లా ఏఐటీయూసీ (AITUC) ప్రధాన కార్యదర్శి లింగం ఫిలిప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండమావులవుతున్న వరి నారుమళ్లు .. గుక్కెడు నీటి కోసం రైతన్న ఆరాటం



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

దేశానికి అన్నం పెట్టే అన్నదాత ఈరోజు కన్నీరు పెడుతున్నాడు. చెమటోడ్చి పండించే పంటకు ఆరంభంలోనే కష్టాల సుడిగుండం ఎదురైంది. కృష్ణా జిల్లా మచిలీపట్నం మరియు దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో వరి సాగు చేసేందుకు రైతులు ఎంతో ఆశతో ఆకు మడులు (నారుమళ్లు) పోశారు. విత్తనాలు మొలకెత్తి పచ్చగా పైకి లేస్తున్న తరుణంలో ప్రకృతి కన్నెర్ర జేసింది. సరైన వర్షాలు లేక, కాలువల్లో నీరు విడుదల కాక ఆకు మడులు కళ్ల ముందే ఎండిపోతుంటే, వాటిని కాపాడుకోవడా నికి రైతులు పడుతున్న పాట్లు వర్ణనాతీతంగా మారాయి.ఎండ తీవ్రత.. ఎల్ నినో భయంఈ ఏడాది ఎల్ నినో ప్రభావం వల్ల ఆశించిన స్థాయిలో వర్షాలు కురిసే అవకాశం లేదని అధికారులు ముందే హెచ్చరిస్తుండటంతో రైతుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. వాతావరణం అనుకూలించక పోవడం, మరోవైపు సాగునీటి కాలువలు వెలవెలబో తుండటంతో పచ్చని నారుమళ్లు కాస్తా ఎండ తీవ్రతకు ఎండిపోయి చనిపోయే పరిస్థితికి చేరుకు న్నాయి. పెట్టిన పెట్టుబడి, పడ్డ కష్టం అంతా బూడిదలో పోసిన పన్నీరు అవుతుందేమోనని అన్నదాతలు తీవ్ర ఆందోళన చెందు తు న్నారు.బిందెలతో సాగునీరు.. రైతన్న భగీరథ ప్రయత్నంకళ్ల ముందే ప్రాణం లాంటి నారుమళ్లు ఎండిపో తుంటే తట్టుకోలేని రైతులు.. ఎక్కడో దూరంగా ఉన్న నీటి వనరుల నుండి బిందెల ద్వారా నీటిని మోసుకువచ్చి మడులను తడుపుతున్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా, కుటుంబ సభ్యులతో కలిసి నీటి బిందెలను నెత్తిన మోస్తూ నారుమళ్లను బ్రతికించుకో వడానికి భగీరథ ప్రయత్నం చేస్తు న్నా రు. ఒక పక్క వర్షం లేదు, ఇంకోపక్క కాలువల్లో నీళ్లు లేవు.. చేతికొచ్చిన నారు ఎండిపోతుంటే చూడలేక ఇలా బిందెలతో నీళ్లు పోస్తున్నాం అని పలువురు రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు.ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూపు ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతిని ధులు స్పందిం చి, ఎండి పోతున్న నారుమళ్లను, వాటిని నమ్ముకున్న రైతులను ఆదుకోవాలని మచిలీపట్నం ప్రాంత రైతాంగం కోరుతోంది. ప్రత్యా మ్నాయ నీటి వనరుల ద్వారా నారుమళ్లకు నీరందించేలా చర్యలు తీసు కోవాలని, తద్వారా ఈ ఖరీఫ్ సీజన్ నష్టపోకుండా కాపాడాలని అన్నదాతలు విజ్ఞప్తి చేస్తున్నారు.




**అధికారుల ఎల్ నినో హెచ్చరికలతో గుండెల్లో రైళ్లు**
**ఆకాశం వైపు దీనంగా ఎదురుచూపులు..**
**కాలువల్లో రాని చుక్క నీరు**
**బిందెలతో నీళ్లు మోస్తూ నారుమళ్లను బ్రతికించుకుంటున్న అన్నదాతలు**
**మచిలీపట్నం పరివాహక ప్రాంతంలో రైతుల కన్నీటి గాథ**

## గడువు కన్నా ముందే ముత్యాల లిఫ్ట్ స్కీమ్ రైతులకు అందిస్తాం

**ముక్త్యాల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమును పరిశీలించిన శాసన సభ్యులు & తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులుశ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**

జగ్గయ్యపేట, ప్రజాభూమి

ముక్త్యాల లిఫ్టు స్కీం జూన్ 2027 వరకు సమయం ఉన్న ముందుగానే పనులు పూర్తి చేసి రైతుల సాగునీటి కష్టాలను శాశ్వతంగా తీర్చా లన్నది తమ లక్ష్యమని శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు.నియోజక వర్గ సాగునీటి గుండెకాయ వంటి ముక్త్యాల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పనులను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సోమవారంస్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వేలా ది ఎకరాల వ్యవసాయ భూములకు సాగునీరు అందించే ఈ ప్రతి ష్టా త్మక పథకం పనులను వివిధ దశల వారీగా ఆయన పరిశీలించి, అధికా రులతో సమీక్ష నిర్వహించారు._ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూస్కీం పనులన్నింటినీ ఎప్పటికప్పుడు తాను స్వయంగా క్షుణ్ణంగా పరిశీలిస్తున్నానని, పను ల్లో ఎలాంటి జాప్యం జరగ కుం డా చూసుకుంటున్నానని తెలిపారు. మొదటగా పైప్లైన్ పనులను పరిశీ లించగా, 2.4 డయా వేదాద్రి నుండి భీమవరం వరకు మొత్తం 14 కిలో మీటర్లకుగాను ఇప్పటివరకు 1.4 కిలోమీటర్ల పని పూర్తయినట్లు తెలి పారు. అదేవిధంగా 2.3 డయా భీమవరం నుండి మంగొల్లు వరకు మొత్తం 4 కిలోమీటర్లకుగాను ఇప్పటికే 3.2 కిలోమీటర్ల పని పూర్తయిందని, వేగంగా మిగిలిన పనులు కూడా కొనసాగుతున్నాయని వివరించారు. 1.1 డయా స్కోప్ మంగోళ్లు నుండి గండ్రాయి వరకు 6.8 కిలోమీటర్ల పని పూర్తిగా ముగిసిందని, ఈ దశ పూర్తికావడం పథకం విజయవంతానికి కీలకమని పేర్కొన్నారు._అదే విధంగా పంప్ హౌస్లో వేయాల్సిన స్లాబ్ పని ఆగస్టు నాటికి పూర్తవుతుం దని, ఇంకా 6 పంపులను బిగించే పని కూడా వేగంగా జరుగుతోందని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు ప్రభుత్వం విధించిన గడువు ప్రకారం జూన్ 2027 వరకు సమయం ఉందని, అయితే ప్రస్తుతం జరుగుతున్న పనుల వేగాన్ని బట్టి చూస్తే నిర్ణీత గడువు కంటే ముందుగానే పథకాన్ని పూర్తి చేయగలమన్న విశ్వాసం తనకు ఉందని ఆయన అన్నారు. రైతుల సాగు నీటి కష్టాలను శాశ్వతంగా తీర్చాలన్నదే తన లక్ష్యమని, అందు కోసం ఏ చిన్న అవకాశాన్ని కూడా వదులుకోబోనని స్పష్టం చేశారు.అలాగే నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రతి నెలా ఒకరోజు తాను స్వయంగా క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలన మరియు పర్యవేక్షణ చేస్తానని, పనుల్లో నాణ్యత విష యంలో ఎలాంటి రాజీ పడబోమని ఎమ్మెల్యే రాజగోపాల్ తెలిపారు. త్వరలో ఈ పథకం పూర్తయి, నియోజకవర్గంలోని రైతులందరికీ సాగునీటి కష్టాలు తీరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జగ్గ య్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహా రావు, జగ్గయ్యపేట మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అడుసుమల్లి ప్రభాకర్, బొల్లి నీడి అప్పారావు, పసుమర్తి జగ్జీవన్ రావు, బాణావతు రవి, మూడు రాంబాబు,ఇనుపనూర్తి రాజు, ఇస్లావతు శ్రీను నాయక్, కన్న జానకి రామయ్య, శ్రీకాంత్, బండి వంశీ,నరేష్, జవ్వాజి రాంబాబు,రవి, జ్వాల, పరుశురాం,బుజ్జిబాబు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## రైతులకు పారదర్శకంగా యూరియా పంపిణీ దళారుల ప్రమేయానికి తావులేదు

**కానూరు సొసైటీ ఆధ్వర్యంలో 635 మంది రైతులకు ఎరువుల అందజేతఎరువుల పంపిణీని ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ**

మచిలీపట్నం రూరల్ ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం మండలం తాళ్ళపాలెం, కానూరు గ్రామ పంచాయతీ పరిధిలోని రైతులకు కానూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా యూరియా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ ఎరువుల పంపిణీని ప్రారంభించారు. రెండు విడతలుగా సాగిన ఈ కార్యక్రమంలో మొత్తం 635 మంది రైతులకు 1,110 సంచుల యూరియాను అందజేశారు.రెండు విడతల్లో పంపిణీ వివరాలు:మొదటి విడత: 311 మంది రైతులకు 25 మెట్రిక్ టన్నుల (555 సంచులు) యూరియా.రెండో విడత: 324 మంది రైతులకు 25 మెట్రిక్ టన్నుల (555 సంచులు) యూరియా.మొత్తం: 635 మంది రైతులకు కలిపి 50 మెట్రిక్ టన్నుల (1,110 సంచులు) యూరియా పంపిణీ పూర్తయింది.యాప్ ద్వారా పారదర్శకత: గోపు సత్యనారాయణఈ సందర్భంగా గోపు సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రస్తుత కూటమి ప్రభుత్వం 'Framework for fertilizer sale' యాప్ ద్వారా ఎరువుల పంపిణీని అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తోందని తెలిపారు. దీనివల్ల బ్లాక్ మార్కెట్, దళారుల ప్రమేయం పూర్తిగా నశించి, నేరుగా రైతులకు సకాలంలో ఎరువులు అందుతున్నాయని వివరించారు.పాల్గొన్న ప్రముఖులు, అధికారులు:ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ గోపు ప్రతాప్ నరేష్ కుమార్, డైరెక్టర్లు దివి మహేష్, చెక్కా నాగరాజు, సొసైటీ సెక్రెటరీ అడపా శ్రీనివాసరావు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ (VAA) కె. స్వామి పాల్గొన్నారు.హాజరైన రైతులు, నాయకులు:కార్యక్రమంలో స్థానిక రైతులు, నాయకులైన సిద్దిరెడ్డి పాండురంగారావు, గోపు కనకపెద్దిరాజు, సిద్దిరెడ్డి నాగేశ్వరరావు, వీరా శ్రీనివాస్, మారుబోయిన నాగేశ్వరరావు, పుప్పాల గోపయ్య, కోటప్రోలు బాలాజీ, ఈవన శ్రీనివాసరావు, జొన్నల సత్యనారాయణ, జొన్నల రాము, గణపాబత్తుల నాగపాము, చిటికినేటి దేవీ వర ప్రసాద్, జొన్నల లవయ్యతో పాటు పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యారు.

## వై జె ఆర్ డి ఎం ఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎస్బీఐ ఆధ్వర్యంలో విద్యా రుణాలపై అవగాహన సదస్సు

**'విద్యాలక్ష్మి' పథకంతో విద్యార్థినులకు తక్కువ వడ్డీకే రుణాలు ఎస్బీఐ చీఫ్ మేనేజర్ భగత్ కుమార్**





మచిలీపట్నం రూరల్ ప్రజాభూమి

స్థానిక YJR DMS కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SBI) మచిలీపట్నం ప్రధాన శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా రుణాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్బీఐ మచిలీపట్నం ప్రధాన శాఖ చీఫ్ మేనేజర్ జి. భగత్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ బి. శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు విద్యా రుణాలు పొందే విధానం, అందుకు కావాల్సిన అర్హతలపై క్షుణ్ణంగా అవగా హన కల్పించారు.'విద్యాలక్ష్మి' పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలిచీఫ్ మేనేజర్ జి. భగత్ కుమార్ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ ఒక్కరూ ఉన్నత విద్యకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ఎస్బీఐ విద్యా రుణాలను అందిస్తోందని తెలిపారు. ముఖ్యంగా 'విద్యాలక్ష్మి' పథకం ద్వారా విద్యార్థినులకు ఎంతో తక్కువ వడ్డీకే రుణాలు అందజేస్తున్నామని స్పష్టం చేశారు. విద్యా రుణాలు అవసరమున్న విద్యార్థులందరూ ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఘనంగా జరిగిన కార్యక్రమంఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ డా. టి. రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా. బి. నాగజ్యోతి, కళాశాల మేనేజ్మెంట్ సభ్యులు కిరణ్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఇలాంటి అవగాహన సదస్సులు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## విద్యుత్ విజిలెన్స్ అధికారుల మెరుపు దాడులు

**మచిలీపట్నం D3 సెక్షన్లో రూ. 10.26 లక్షల అపరాధ రుసుము విధింపు**



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం D3 సెక్షన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ విజి లెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి భారీగా జరిమానాలు విధిం చారు. కృష్ణాజిల్లా DPE విభాగం EE సిహెచ్. వాసు, మచిలీపట్నం ఆపరేషన్ EE జి. గోవిందరావుల సంయుక్త ఆధ్వర్యంలో ఈ దాడులు జరిగాయి.మొత్తం 37 ప్రత్యేక బృందాలుగా ఏర్పడిన అధికారులు నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృత సోదాలు చేపట్టారు.తనిఖీల వివరాలు ఒక్క నజర్ లో:మొత్తం తనిఖీ చేసిన సర్వీసులు: 507గృహ విద్యుత్ సర్వీసులు: 314 వాణిజ్య సముదాయాలు (కమర్షియల్): 185పరిశ్రమలు: 4జనరల్ సర్వీసులు: 4374 సర్వీసులపై చర్యలు – రూ. 10.26 లక్షల జరిమానాఈ తనిఖీల్లో అనుమతించిన లోడ్ కంటే అదనంగా విద్యుత్ను వినియోగిస్తున్న 374 సర్వీసులను అధికారులు గుర్తించారు. నిబంధనలు ఉల్లంఘించిన సదరు వినియోగదారులపై రూ. 10.26 లక్షల అపరాధ రుసుము (ఫైన్) విధిస్తూ అక్కడికక్కడే చర్యలు తీసుకున్నారు.అధికారుల హెచ్చరిక:"ఎవరైనా విద్యుత్ చౌర్యానికి (కరెంట్ దొంగతనం) పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు. వినియోగదారులు తమకు లోడ్ పరిమితికి లోబడే విద్యుత్ను వాడుకో వాలి."విద్యుత్ దొంగతనంపై సమాచారం ఇవ్వండి – మీ వివరాలు గోప్యంగా ఉంచబడునుమీ ప్రాం తంలో ఎక్కడైనా విద్యుత్ చౌర్యం జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే క్రింది నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని అధికారులు తెలిపారు. సమాచారం అందించిన వారి వివరా లను పూర్తిగా రహస్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. 9440812091, 9440 812362, 94906 15802 పాల్గొన్న సిబ్బంది:ఈ విస్తృత తనిఖీ కార్యక్రమాల్లో మచిలీపట్నం టౌన్, రూరల్, పెడన, పామర్రు DEEలు వెంకన్న, రామకృష్ణ, మాణిక్యాల రావు, సుందర రావులతో పాటు మచిలీపట్నం D3 సెక్షన్ AE రమణ మరియు డివిజన్ పరిధిలోని అందరూ AEలు, లైన్ స్టాఫ్, విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి

మంగళవారం 14 జూలై 2026




## రాష్ట్ర విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఏఐఎస్ఎఫ్ మహాధర్నా



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఫైర్ స్టేషన్ నుంచి వందలాది మంది విద్యార్థులతో ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బందెల నాసర్ జీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. సాయికుమార్, జిల్లా అధ్యక్షుడు డి. శివకుమార్ మాట్లాడుతూ రూ. 6,400 కోట్లకు పైగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల సమస్యలను పరిష్కరించి ఖాళీగా ఉన్న వార్డెన్, కుక్, కమాటి పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలలను విస్తరించడంతో పాటు విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేసి, విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్య అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దెందులూరు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి: ఎమ్మెల్యే చింతమనేని

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు



దెందులూరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. సోమవారం దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన నిత్య ప్రజా దర్బార్ లో ప్రజల నుంచి వినతులు స్వీకరిం చి, వాటి సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భం గా ఇటీవల ఏలూరు జిల్లా ముఖ్య ప్రణాళికా అధికారిగా బాధ్యతలు చేపట్టిన కె. శ్రీనివాస్ ఎమ్మె ల్యేను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనంతరం నియోజ కవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, నిధుల మంజూరు, భవిష్యత్ కార్యాచరణపై ఎమ్మెల్యే ఆయనతో చర్చించి పలు సూచనలు చేశారు.


## పాలకొల్లు కళాకారులు కోడి రామకృష్ణ ఫిలిం అవార్డులకు ఎంపిక

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

పాలకొల్లుకు చెందిన పలువురు కళాకారులు, సేవ మూర్తులకు కోడి రామకృష్ణ ఫిలిం అవార్డ్స్ 2026 కి ఎంపికయ్యారు . ఈనెల 23వ తేదీన హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్ లో పలువురు సినీ ప్రముఖులు, రాజకీయ ప్రముఖుల చేతుల మీదుగా వీరు ఈ అవార్డులను అందుకో బోతున్నారు. వీరిలో పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి 14 ఎకరాలు భూదానం చేసి ఇమిడి సత్యనారాయణ వారసుడు రోటరీ, వాసవి క్లబ్ తదితర సేవా సంస్థల ద్వారా అనేక సేవా కార్య క్రమాలు నిర్వహించిన ఇమిడి నాగ సత్య వెంకటరత్నం (రాజేష్), అలాగే పాలకొల్లు లో 37 సంవత్సరాల పాటు ప్రముఖ సినీ దర్శకుడు , దివంగత కోడి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన లలిత కళాంజలి నాటకోత్సవాలు దిగ్విజయం కావడానికి అహర్నిశలు శ్రమించిన నీలంశెట్టి సత్యప్రసాద్, ఇందుకూరి దిలీప్ కుమార్ రాజు,అలాగే పాలకొల్లులో పాత్రికేయుడుగా, సినీ, బుల్లితెర, రంగస్థల నటుడుగా ప్రసిద్ధి చెందిన కొంతేటి శాంతారావు , చింతామణి నాటకంలో శ్రీహరిగా, చిల్లర కొట్టు చిట్టెమ్మలో పువ్వుల పున్నయ్యగా విభిన్న పాత్రల ద్వారా రంగస్థల నటుడుగా పేరు ప్రఖ్యాతులుగాంచిన దొడ్డ సూర్యారావు నాయుడులను ఈ అవార్డులు వరించాయి . పద్మశ్రీ మురళి మురళీమోహన్, పద్మశ్రీ రాజేంద్రప్రసాద్, అసెంబ్లీ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు, ప్రముఖ సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు, సినీ హీరోయిన్ దివ్యవాణి ప్రముఖ హాస్య నటుడు బాబు మోహన్ తదితర చేతుల మీదుగా అవార్డులు అందుకోనున్నారు.

## పాలకొల్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐగా రామ శేషయ్య

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు



పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు సర్కిల్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సీఐగా మద్ది రామ శేషయ్య ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు ఆయన విజయవాడలో ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై గా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పై సీఐగా ఇక్కడ ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు ఇక్కడ విధులు నిర్వహించిన సిఐ మద్దాల శ్రీనివాస్ జిల్లా ప్రొహి బిషన్ మరియు ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపరింటెండెంట్ గా బదిలీపై భీమవరం కార్యాలయంకు వెళ్లిన విషయం తెలిసిందే. నూతనంగా పాలకొల్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన మద్ది రామశేసయ్యకు కార్యాలయంలోని ఎస్ఐలు,సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ఆక్వా రైతులకు అండగా 'ఛలో భీమవరం'.. పోస్టర్‌ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

ఈ నెల 15వ తేదీన ఆక్వా రైతుల సమస్యలకు మద్దతుగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై . ఎస్. జగన్ మోహన్ రెడ్డి భీమవరంలో నిర్వహించనున్న "ఛలో భీమవరం" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను దెందులూరు మాజీ శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి ఆవిష్కరించారు. ఏలూరు అశోక్‌నగర్‌లోని పార్టీ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కొఠారు అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ, ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని తెలిపారు. రైతుల హక్కుల పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న "ఛలో భీమవరం" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దెందులూరు నియోజకవర్గానికి చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# పోలవరం ప్రాజెక్టు పనుల ప్రగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన రాష్ట్ర ముఖ్యమంత్రి.





ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా.

పోలవరం ప్రాజెక్ట్ పనులు పరిశీలనలో భాగంగా సోమవారం పోలవరం ప్రాజెక్ట్ సైట్ కి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పోలవరం ప్రాజెక్ట్ పనులు ప్రగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా ప్రాజెక్ట్ వ్యూ పాయింటు నుండి ప్రాజెక్ట్ పనులు ప్రగతిని జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు, జలవనరుల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శశిభూషణ్ కుమార్, జలవనరుల శాఖ సలహాదారు ఎం. వెంకటేశ్వరరావులు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం ఈసిఆర్ఎఫ్ గ్యాప్, 1, గ్యాప్ 2, పోలవరం ప్రాజెక్ట్ హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టు ( పవరు హౌసు), తదితర ప్రాజెక్టు పనులను పరిశీలించారు. ఆయా ప్రాంతాలలో ఇంజనీరింగు అధికారులు ప్రాజెక్ట్ పనులు పురోగతిపై ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్లు ద్వారా జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు, జలవనరుల శాఖ సలహాదారు ఎం. వెంకటేశ్వరరావు లు ముఖ్యమంత్రికి వివరించారు. పర్యటన ఆద్యంతం పనులు పురోగతికి ఇంజనీరింగు అధికారులను చర్యలను ముఖ్యమంత్రి నిశితంగా పరిశీలించి, పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు తీసుకోవలసిన చర్యలను వారి నుండి తెలుసుకుంటూనే, వారికి తగు సూచనలు ముఖ్యమంత్రి అందజేశారు.ద

ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్,జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, పోలవరం జిల్లా కలెక్టరు కె.దినేష్ కుమార్, ఐజి జి.వి.జి. అశోక్ కుమార్, ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్, జిల్లా జాయింటు కలెక్టరు ఎం.జె.అభిషేక్ గౌడ, ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చిర్రి బాలరాజు, చింతమనేని ప్రభాకర్, మద్దిపాటి వెంకటరాజు, పత్సమట్ల ధర్మరాజు, సొంగా రోషన్ కుమార్, రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీషదేవి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటరు ఎక్స్ అఫీషియో జాయింటు కలెక్టరు వి.అభిషేక్, పోలవరం ఇరిగేషన్ యస్ఇ ఆర్.రామచంద్ర రావు,ఏపి కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, ఏపి ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాస రావు, ఏలూరు ఉడా చైర్మన్ పెద్దిబోయిన వాణి శివప్రసాదు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ, మెగా ప్రతినిధులు, ఇంజనీరింగు బృందం, తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుకి

# మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు అపూర్వ ఘనస్వాగతం

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా



పోలవరం ప్రాజెక్ట్ పనులు పరిశీలనలో భాగంగా సోమవారం పోలవరం ప్రాజెక్ట్ సైట్ కి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. ముందుగా రాష్ట్ర జలవనరులు శాఖా మంత్రి డా.నిమ్మల రామానాయుడు, రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధా ల శాఖ మంత్రి కొలుసు పార్థసారధిలు పూల మొక్కలను అందించి రాష్ట్ర ముఖ్యమంత్రికి సాదరంగా ఆహ్వానం పలికారు. ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చిర్రి బాలరాజు, చింతమనేని ప్రభాకర్, మద్దిపాటి వెంకటరాజు, పత్సమట్ల ధర్మరాజు, సొంగా రోషన్ కుమార్, రంపచోడవరం ఎమ్మెల్యే శ్రీమతి మిర్యాల శిరీషదేవి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జలవనరుల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శశిభూషణ్ కుమార్, జలవనరుల శాఖ సలహాదారు ఎం. వెంకటేశ్వరరావు ఆర్‌డఆర్ కమీషనరు పి.ప్రశాంతి, ఐజి జి.వి.జి. అశోక్ కుమార్, ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్, జిల్లా జాయింటు కలెక్టరు ఎం.జె.అభిషేక్ గౌడ, శాప్ డైరెక్టరు కె.జగదీశ్వరి, పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటరు ఒ ఎక్స్ అఫీషియో జాయింటు కలెక్టరు వి.అభిషేక్, అసిస్టెంటు కలెక్టరు సి.హెచ్. శ్రావణ్ కుమార్ రెడ్డి, పోలవరం ఇరిగేషన్ యస్ఇ ఆర్.రామచంద్ర రావు,ఏపి కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, ఏపి ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాస రావు, ఏలూరు ఉడా చైర్మన్ పెద్దిబోయిన వాణి శివప్రసాదు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ లు ప్రభృతులు ముఖ్యమంత్రికి పూలమొక్కలు అందించి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతీ ఒక్కరినీ పేరుపేరున పలకరించారు. అంతకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను హెలికాప్టర్ నుండి ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు.

## జనసేనాని త్వరగా కోలుకోవాలని జనసైనికుల ప్రత్యేక పూజలు.

బుట్టాయగూడెం.



జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భుజానికి జరిగిన శస్త్ర చికిత్స నుండి త్వరగా కోలుకోవాలని బుట్టాయగూడెం మండల జనసైనికులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక శివాలయంలో సోమవారం ఉదయం మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గుండుమోగుల సత్యనారాయణ నాయుడు( జిఎస్ఎన్. నాయుడు) ఆధ్వర్యంలో శ్రీ త్రిపుర సుందరి కామేశ్వర స్వామి ఆలయ అర్చకుడు స్వర్ణ బాలసుబ్రహ్మణ్యం వేదమంత్రోచారణల మధ్య స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎస్ఎన్ నాయుడు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భుజానికి జరిగిన శస్త్ర చికిత్స నుండి త్వరగా కోలుకొని, తిరిగి ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. శివాలయంలో పూజల అనంతరం సుమారు 150 మంది జనసైనికులతో గుబ్బల మంగమ్మ ఆలయానికి వెళ్లి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద సుమారు 200 మందికి అన్న సమారాధన కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కొయ్యలగూడెం మండల అధ్యక్షుడు తోట రవి, టి. నర్సాపురం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు అడపా నాగరాజు, పార్టీ సీనియర్ నేతలు కరాటం సునీల్, కైకాల సూరిబాబు అల్లం సత్తిరాజు, మద్దాల ఉమా, తదితరులు పాల్గొన్నారు

## మాస శివరాత్రి సందర్భంగా శివాలయాల్లో విశేష పూజలు



ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

పరాభవ నామ సంవత్సరం నిజ జ్యేష్ఠ మాస కృష్ణపక్ష చతుర్దశి తిథి, ఆరుద్ర నక్షత్రం, సోమవారం ఒకే రోజు రావడం అరుదైన సందర్భంగా భావిస్తూ మండలంలోని శివాలయాల్లో మాస శివరాత్రి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ శోభనాచల గట్టుపై బ్రహ్మసూత్ర సహిత దుర్గాపార్వతి సమేత మల్లికార్జున స్వామి ఆలయం, బస్టాండ్ సమీపంలోని గంగాఅన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయం, వరాహ పుష్కరిణి వద్ద ముక్తేశ్వర స్వామి ఆలయంలో మహాన్యాస పూర్వక ఏకవార రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, సహస్రనామార్చనతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ముక్తేశ్వర స్వామికి అన్నాభిషేకం నిర్వహించారు. ఆలయాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ వివరాలను ఆలయ కార్యనిర్వహణాధికారి సి.హెచ్. సాయి తెలిపారు.

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందాం.

### ఉపాధి హామీ పథకాన్ని నీరుగారుస్తున్న వి బి.జి.రామ్‌జీ పథకాన్ని వ్యతిరేకించండి.


ప్రజా భూమి ప్రతినిధి–చాట్రాయి.



వి. బి జి . రా మ్ జి పథకాన్ని రద్దు చేయాలని అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దుర్గం పుల్లారావు అన్నారు. సోమవారం చాట్రాయి మండలం మర్లపాలెం గ్రామంలో జరుగుతున్న ఉపాది హామీ కూలీల ను సిపిఐ ఎంఎల్ లిబరేషన్ చాట్రాయి మండల కార్యదర్శి కలపాలి వెంకటేశ్వరా వు,చాట్ల బాబూరావు ఆధ్వర్యంలో కలవటం జరిగింది. ఈ కార్యక్ర మంలో జిల్లా కార్యద ర్శి దుర్గం పుల్లారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతు న్న కాంపెయిన్ లో భాగంగా ఏలూరు జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ క్యాంపియన్ జరుగు తుందని,తెలిపారు . జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిదినాల్ని 200 రోజులకు, రోజు వేతనాన్ని రూ 600 లకు పెంచాలనీ, అవకతవకల్ని సరిచేసి పటిష్టంగా అమలు చే యాలని గ్రామీణ కార్మికులు ఒకపక్క కోరు తుంటే, ఉన్న పథకాన్నే నీరుగార్చేందుకు మోడి ప్రభుత్వం విబి జి రామ్ జీ పథకాన్ని తీసుకొచ్చిం దనీ, దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. 2005 లో పేదల ఆకలి తీర్చటా నికి వలసలు నివారిం చడానికి తీసుకొచ్చిన పథకం ద్వారా లక్షలాది పేద ప్రజలకు ఉపాధి హక్కుగా దొరుకుతుం ది అనీ, అయితే కేంద్ర ప్రభుత్వం పేరు మార్పు చేస్తూ మోసపూరితం గా హామీనితొలగిస్తోంద ని ఆయన తెలిపారు. ఉపాదా హామీ చట్టాన్ని 200 రోజులు పని దినాలు కల్పించాలని అలాగే ప్రతి కూలీకి 700 రూపాయలు ఇవ్వాలని కోరారు. ఉపాధి కూలీలకు షా మీయానా టెంట్లు వేసి మజ్జిగ వాటర్ ప్యాకెట్లు తదితర మౌలిక సదు పాయాలు కల్పించాల ని ఆయన అన్నారు. పేదల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం తీరును ఆయన ఎండగట్టారు. రాష్ట్ర ప్రభుత్వం నిసుగ్గుగా కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తలాడి స్తూ ఉండటం ఈ కూట మి ప్రభుత్వం చేతకానితనానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో ముళ్ళపూడి నాగేశ్వ రరావు, తాణిం కి జయరా జు,దేవరా జు,తిలక్,కంకట నాగేశు తదితర ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు .

## ఓటరు జాబితా ప్రక్రియపై రాజకీయ పార్టీలతో సమీక్ష

ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి:



ఆగిరిపల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్, ఎంపీడీవో అబ్దుల్ సలాం ఆధ్వర్యంలో బీఎల్ఏలు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆగిరిపల్లి గ్రామానికి సంబంధించిన బీఎల్ఓలు, బీఎల్ఏల ద్వారా ఇప్పటివరకు పూర్తైన నో మ్యాపింగ్ డేటా సేకరణ, ఏఎస్‌డీల ధృవీకరణ పురోగతిని సమీక్షించి, మిగిలిన ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటివరకు చేపట్టిన పనులు, ఇంకా చేయాల్సిన ప్రక్రియపై రాజకీయ పార్టీలకు వివరించారు. అందుబాటులో లేని ఓటర్లను తాత్కాలికంగా షిఫ్టెడ్‌గా నమోదు చేస్తామని, అనంతరం వారు సంబంధిత అధికారులను సంప్రదించి లిఖితపూర్వకంగా దరఖాస్తు సమర్పిస్తే నిబంధనల ప్రకారం తిరిగి ఓటు హక్కు కల్పిస్తామని తహసిల్దార్ ప్రసాద్ తెలిపారు.

## పాడి రైతులకు పశుసంరక్షణపై అవగాహన

ప్రజాభూమి ప్రతినిధి, ఆగిరిపల్లి



గన్నవరం క్లస్టర్ పరిధిలోని అడవినెక్కలం పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘంలో కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు పాడి రైతులతో సమావేశమై పశుసంరక్షణపై అవగాహన కల్పించారు. నిర్వహించిన పశువైద్య శిబిరంలో చూడి కట్టని, తిరగఎ్ోలిన పశువులకు ప్రత్యేక చికిత్స అందించారు. ఈ సందర్భంగా పశువులకు సకాలంలో చూడి కట్టించడం, ప్రతి నాలుగు నెలలకు ఒకసారి నులిపురుగుల నివారణ మందులు వేయించడం, ఖనిజ మిశ్రమం వినియోగించడం వల్ల పశువుల ఆరోగ్యం, పాల ఉత్పత్తి, సంతానోత్పత్తి మెరుగుపడుతాయని వివరించారు. అలాగే మేలుజాతి వీర్యం వినియోగం, పశుపోషణ పద్ధతులపై సూచనలు చేసి రైతుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు మాదల జనార్ధన్ రావు, పశువైద్య సిబ్బంది, క్లస్టర్ సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

### పిచ్చుకలంక పర్యాటక భూముల పూర్తి వినియోగానికి

# సీఎంను జీవో సవరణ కోరిన మంత్రి దుర్గేష్




- ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ గేట్ల పునరుద్ధరణ పనుల్లో భాగంగా సీఎం చంద్రబాబు శంకుస్థాపన
- రూ.151 కోట్లతో 117 నూతన గేట్ల ఏర్పాటు
- సహచర మంత్రులు నిమ్మల రామానాయుడు, నారాయణ, వాసంశెట్టి సుభాష్‌లు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్

**ప్రజాభూమి ప్రతినిధి – రాజమహేంద్రవరం**

:తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం వద్ద ప్రతిష్టాత్మక సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ గేట్ల పునరుద్ధరణ పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్య అతిథిగా విచ్చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పునరుద్ధరణ పనుల శిలాఫలకాన్ని సీఎం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రికి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణ, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు ఉన్నతాధికారులు సీఎం చంద్రబాబునాయుడుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లోనైనా, నేటి విభజిత ఏపీలోనైనా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించిన దార్శనికత ఒక్క సీఎం చంద్రబాబునాయుడికే దక్కుతుందన్నారు. సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో రంగరించిన అద్భుత నాయకుడు సీఎం చంద్రబాబు అని కొనియాడారు. గోదావరి డెల్టా రైతాంగ శ్రేయస్సు కోరి సర్ ఆర్థర్ కాటన్ నిర్మించిన ఈ బ్యారేజ్ గేట్లు పాడైపోతే, వాటిని కనీసం పట్టించుకునే ఆలోచన కూడా గత వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి లేకపోవడం విచారకరమన్నారు. గతంలో 2014-19 మధ్యకాలంలోనే సీఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వం 58 గేట్లకు అత్యవసర మరమ్మత్తులు చేసిందని గుర్తుచేశారు. ఇప్పుడు మిగిలిన 117 గేట్ల స్థానంలో రూ.151 కోట్ల భారీ వ్యయంతో సరికొత్త గేట్లను అమర్చి ఈ ప్రాంతాన్ని శాశ్వతంగా సస్యశ్యామలం చేసేందుకు సీఎం శ్రీకారం చుట్టారని హర్షం వ్యక్తం చేశారు. రాయలసీమ, కోస్తా, ఉత్తరాంధ్ర అనే తేడా లేకుండా ఏ ప్రాంతంలో సమస్య ఉన్నా క్షేత్రస్థాయికి వెళ్లి పరిష్కరించే ధీశాలి చంద్రబాబు అని మంత్రి దుర్గేష్ కొనియాడారు. రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ తెచ్చి పెట్టుబడి సాయాన్ని అందిస్తున్నామన్నారు. రైతన్న ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేసి, సకాలంలో నేరుగా వారి ఖాతాల్లోకే నగదు జమ చేశామని పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా ద్వారా పేదలు, వృద్ధులు, వితంతువుల పెన్షన్లను పెంచి ఆసరాగా నిలిచామన్నారు. దీపం 2.0 ద్వారా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేయడంతో పాటు స్త్రీ శక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి వారి సాధికారతకు బాటలు వేశామని తెలిపారు. పర్యాటక మంత్రిగా ఒక కీలక అంశాన్ని మంత్రి కందుల దుర్గేష్ ఈ వేదికపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ధవళేశ్వరం పరిధిలోని పిచ్చుకలంకలో 62 ఎకరాల భూమి అందుబాటులో ఉందని, అయితే ప్రస్తుతం ఉన్న జీవో ప్రకారం అందులో కేవలం 20 శాతం ల్యాండ్ మాత్రమే పర్యాటక శాఖ ఉపయోగించుకునే వీలుందన్నారు. ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు వీలుగా, పూర్తి భూమిని పర్యాటక శాఖే వాడుకునేలా జీవోకు తగిన సవరణలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని సభాముఖంగా అభ్యర్థించారు. గోదావరి ప్రాంత సమగ్ర అభివృద్ధికి ఇంతటి భారీ కార్యక్రమాన్ని చేపట్టినందుకు జనసేన పార్టీ తరపున, అధికార కూటమి తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## భక్తులతో పోటెత్తిన శివాలయం



**ప్రజాభూమి ప్రతినిధి, – వి.ఆర్.పురం.**

ఆరుద్ర నక్షత్రం, సోమవారం, మాస శివరాత్రి మూడు కలిసి వచ్చిన అరుదైన పర్వదినం ను పురస్కరించుకొని, శబరి గోదావరి జీవనదుల సంగమ తీరం వద్ద గల వడ్డీగూడెం గ్రామంలో వెలసియున్న శ్రీసతి పార్వతి రుద్రకోటేశ్వర స్వామి వారి పురాతన ఆలయం భక్తులతో పోటెత్తింది. ఈసందర్భంగా భక్తులు జీవనదుల సంగమ తీరంలో పవిత్ర స్నానాలు ఆచరించి, ఆలయంలోని పరమేశ్వరుని దర్శించుకుని, అభిషేక



సేవలో పాల్గొని, గోత్ర నామాలు జపించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా శివాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు మల్లాది సత్యనారాయణ శాస్త్రి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. హిందూ పురాణాల ప్రకారం పరమ శివుని జన్మ నక్షత్రం ఆరుద్ర , శివుని రుద్ర రూపానికి ఈ నక్షత్రాన్ని అధిదేవతగా భావిస్తారు, ఆరుద్ర నక్షత్రం ఒకటి, పరమ శివుని కి ప్రీతి కరమైన రోజు సోమవారం మరొకటి, లాగే మాస శివరాత్రి ఈ మూడు అరుదుగా కలిసి వస్తాయి, అవి ఈరోజున కలిసిరావడంతో వడ్డిగూడెంలోని శివాలయంకు భక్తుల తాకిడి ఎక్కువైంది.

## విష జ్వరాల ఉధృతి నేపథ్యంలో ఎంపీపీ ఆసుపత్రి సందర్శన

**ప్రజాభూమి ప్రతినిధి – వి.ఆర్.పురం.**



మండలంలో రోజురోజుకూ విష జ్వరాలు, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు పెరుగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వి.ఆర్.పురం మండల ఎంపీపీ కారం లక్ష్మి, సీపీఎం మండల కమిటీ బృందం రేఖపల్లిలోని ప్రభుత్వ వైద్యశాలను సోమవారం సందర్శించారు. ఈసందర్భంగా వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను, వారి కుటుంబ సభ్యులను కలిసి ఆరోగ్య పరిస్థితి, వైద్య సేవలపై ఆరా తీశారు. రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వైద్య సిబ్బందితో కూడా మాట్లాడారు. మండల ప్రజలకు ప్రధాన వైద్య సేవలు అందిస్తున్న రేఖపల్లి పీహెచ్‌సీలో ప్రస్తుతం ఒక్కరే వైద్యుడు విధులు నిర్వహిస్తుండటంతో, ప్రతిరోజూ అధిక సంఖ్యలో వచ్చే రోగులకు సకాలంలో వైద్యం అందించడం కష్టంగా మారిందని వారు పేర్కొన్నారు. వైద్యుల కొరత కారణంగా రోగులు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని, అత్యవసర వైద్య సేవలు కూడా ప్రభావిత మవుతున్నాయని తెలిపారు. మండలంలో విష జ్వరాల ఉధృతి కొనసాగుతున్న నేపథ్యంలో వెంటనే మరో వైద్యుడిని నియమించడంతో పాటు అవసరమైన మందులు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, అన్ని గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి డెంగ్యూ, టైఫాయిడ్, వైరల్ ఫీవర్ల నివారణకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, లేకపోతే ప్రజల తరపున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని ఎంపీపీ, సీపీఎం మండల కమిటీ హెచ్చరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సోయం చిన్నబాబు, ఎంపీటీసీ పూనెం ప్రదీప్ కుమార్, మండల కమిటీ సభ్యులు కారం సుందరయ్య, గుండుపూడి లక్ష్మణరావు, పోడియం శ్రీరామ్ మూర్తి, జల్లి సత్యనారాయణ, పెస కమిటీ ఉపాధ్యక్షులు కుంజా కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈవారం శానిటేషన్ హీరో నరసింహారావు

**ప్రజాభూమి ప్రతినిధి – నూజివీడు**



నూజివీడు పట్టణంలో క్లీన్ అండ్ బ్యూటీఫికేషన్ లో భాగంగా ఈవారం శానిటేషన్ హీరో గా గుర్రం నరసింహారావు ను ఎంపిక చేశారు. సోమవారం మీకోసం కార్యక్రమంలో శానిటేషన్ హీరో నరసింహారావుకు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న నూతన వస్త్రాలు బహూకరించారు. సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న మాట్లాడుతూ నూజివీడు పట్టణాన్ని ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. చెత్తను డస్ట్ బిన్నులో మాత్రమే వేయాలని సూచించారు. ఇంటింటికి వచ్చే గ్రీన్ అంబాసిడర్స్ కు చెత్తను ఇవ్వాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలన్నారు. నూజివీడు పట్టణ క్లీన్ అండ్ బ్యూటిఫికేషన్ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. అత్యంత సుందరమైన పట్టణంగా నూజివీడు టౌను తీర్చిదిద్దే ఎలక్షన్‌తో ప్రణాళిక బద్ధంగా ముందడుగులు వేస్తున్నట్లు వివరించారు. ఇందుకోసం శానిటేషన్ సిబ్బంది చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ఉత్తమ సేవలు అందించిన శానిటేషన్ వర్కర్స్ ను ఆ వారం హీరోగా గుర్తించి... నూతన వస్త్రాలను బహుకరిస్తున్నట్లు చెప్పారు. శానిటేషన్ హీరో లకు నూతన వస్త్రాలు బహూకరించడంలో సహకరిస్తున్న పలువురు వ్యక్తులు, పలు సంస్థల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# చేపలు వేలంపాట వాయిదాపై జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు

**ప్రజాభూమి ప్రతినిధి – కాజులూరు**

గొల్లపాలెం సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో సాహసిద్ధంగా పెరిగిన చేపల పట్టుకునేందుకు వేలంపేట వాయిదాపై జరిగిన నాటకీయ పరిణామాలుపై జిల్లా కలెక్టర్‌కి పాట పాడుకోవాల్సిన దరావత్తు దారులు ఫిర్యాదు చేశారు. ఈమేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్లో జరిగిన ప్రజా ఫిర్యాదుల వేదికలో కాజులూరు మండలం ఆర్యవటం గ్రామానికి చెందిన వీరవల్లి గణపతి చేపల వేటపై జరిగిన పరిణామాలను కలెక్టర్‌కు వివరించి ఫిర్యాదు చేశారు. కాకినాడ జిల్లా కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామంలో గల సిపిడబ్ల్యూఎస్ చెరువులో సహజసిద్ధంగా పెరిగిన చేపలు ఒక్క రోజులో పట్టుకొనుటకు అధికారులు జిల్లా పరిషత్ ఆర్ ఓ కె .శ్రీనివాస్ కాజులూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జే రాంబాబు సమక్షంలో ఈనెల 10వ తేదీన శుక్రవారం కాజులూరు మండల పరిషత్ కార్యాలయంలో చేపలు వేలంపాట నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ వేలం పేటకు సంబంధించి ఎనిమిది మంది సభ్యులు ప్రభుత్వ నిబంధనకు లోబడి డిపాజిట్లు చెల్లించారు. ఉదయం 11 గంటలకు జరగవలసిన వేలంపాట ఒంటిగంట వరకు అధికారులు తత్సరం చేసుకుంటూ వచ్చారు ఒంటిగంటకు పాటకు హాజరైన వారి నుండి ధరావత్తు సొమ్ము 9000 రూపాయలతో పాటు సాల్వన్సి సర్టిఫికెట్ తీసుకుని వేలంపాట నిర్వహించేందుకు సిద్ధం అవ్వగా ఒక అజ్ఞాత వ్యక్తి ఫోన్ తెచ్చి ఆర్వో శ్రీనివాస్ కు అందజేశారు. దీంతో ఆర్వో శ్రీనివాస్ వేలంపాట వాయిదా వేస్తున్నట్లు తెలిపారు దీంతో ఆగ్రహించిన డిపాజిట్ దారులు వేలంపాట వాయిదా కు కారణాలు తెలపాలని డిమాండ్ చేశారు కొంతసేపు గందరగోళ పరిస్థితులు నెలకొనగా ఏ విషయమైనా జిల్లా పరిషత్ సీఈఓతో తేల్చుకోవాలని ఎంపీడీవో జె రాంబాబు తెలిపారు. మళ్లీ పాట కొనసాగే వరకు తమ డిపాజిట్లు జిల్లా పరిషత్ ఆరో శ్రీనివాస్ వద్ద ఉంచాలని డిపాజిట్ ధరలు కరాకండిగా చెప్పారు. వేలం పాట వాయిదాకు కారణాలు సరైనవి చెప్పకుండా అక్కడ అక్కడ నుండి ఆర్వో శ్రీనివాస్ వెళ్లిపోయారు. ఈ విషయంపై సోమవారం కాకినాడ జిల్లా కలెక్టర్ వారికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో అర్జీ ఇవ్వడం జరిగింనిని వీరవల్లి గణపతి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి వానపల్లి వివిఎస్ లక్ష్మణరావు కు సైతం ఈవిషయంపై వివరించడం జరిగిందని ఈ ఫిర్యాదులో పేర్కొన్నారు. గొల్లపాలెం గ్రామంలో సిపిడబ్ల్యూఎస్ చెరువు చేపల బహిరంగ వేలం పాట హఠాత్తుగా నిలిపివేయటం గల కారణాలు వివరించాలని బహిరంగ వేలం పాటలో పాల్గొనడానికి అధికారికంగా దరఖాస్తు చేసుకొని ధరావత్తు సొమ్ము 9000 రూపాయలు ఎందుకు



కట్టించుకున్నారు అలాగే సాల్వించి సర్టిఫికెట్ ఎందుకు తీసుకున్నారు ఒకవేళ సదరు జీవో లేదా పంచాయతీ తీర్మానం కాపీ ముందు నుంచి ఉంటే అధికారులు బహిరంగ వేలం నోటీసు ఎందుకు విడుదల చేశారు ఈ విధంగా జీవో కాపీలు పేరుతో ఆఖరి నిమిషంలో వేలాన్ని నిలిపివేయడం వెనుక తీవ్రమైన అవకతవకలు జరిగాయని డిపాజిట్ దారులు అనుమానించామన్నారు దీనివల్ల తాము ఆర్థికంగా మానసికంగా తీవ్రంగా నష్టపోయామని అధికారుల వద్ద ఉన్నట్లు చెబుతున్న జీవో తీర్మానం కాపీ యొక్క ప్రాధాన్యతను , అది ఏ తేదీన జారీ అయిందో వివరించాలని డిమాండ్ చేస్తున్నారు.ఒకవేళ అది పాతదైతే తెలిసి కూడా వేలం నోటీసు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. డిపాజిట్ దారులు చెల్లించిన ధరావత్తు సొమ్ము మరియు ఇతర రుసువులను వెంటనే వడ్డీతో సహా తిరిగి ఇప్పించాలని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి మమ్మల్ని నష్టపరిచిన బాధ్యులపై తగిన విచారణ జరిపించాలని ప్రభుత్వ అధికారులు అధికారిక నోటీసు జారీ చేసి మా వద్ద నుండి ధరావత్ సొమ్మును స్వీకరించి ఆఖరి నిమిషంలో వేలం పాట నిలిపియడం ఏకపక్షమైనది మరియు చట్టం విరుద్ధమైనది ఇది భారత రాజ్యాంగంలోని అధికరణ 21 ప్రకారం మాకు లభించిన గౌరవప్రదమైన జీవనోపాధి మరియు వ్యాపార హక్కుల కు తీవ్రమైన భంగం కలిగించడమే అవుతుందని అన్నారు. అధికారుల బాధ్యతారాహిత్యం వల్ల ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా మానసిక శోభకు గురయ్యావని సదరు జీవో కాపీలను ముందు నుంచి ఉంటే అధికారులు బహిరంగ వేలం నోటీసు ఇచ్చి మమ్మల్ని ఎందుకు అవమానించారు దీని వెనక తీవ్రమైన అవకతవకలు జరిగాయని మేము అనుమానిస్తున్నామని అన్నారు అధికారుల వద్ద ఉన్నట్లు చెబుతున్న సదరు జీవో లేక తీర్మానం కాపీని పరిశీలించి తెలిసి కూడా వేలం నోటీసు ఇచ్చి మా ప్రాథమిక హక్కులకు భంగం కలిగించిన బాధ్యులైన అధికారులపై చట్టపరమైన శాఖా పరమైన కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గారిని కోరడం జరిగిందని తెలిపారు.

## ఉమ్మడివరంలో వైద్య శిబిరం, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన



**ప్రజాభూమి ప్రతినిధి – వి.ఆర్.పురం.**

ఉమ్మడివరం గ్రామంలో ఇటీవల వ్యాపిస్తున్న విష జ్వరాలు డెంగ్యూ జ్వరాలు కారణంగా రేఖపల్లి పి.హెచ్.సి డాక్టర్ నీలోపర్ ఆధ్వర్యంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించి, పరిశరాల పరిశుభ్రత, దోమలు కుట్టకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించారు. అలాగే మలేరియా ప్రభావిత గ్రామాలైనటువంటి నాగేంద్రపురం, రామాపురం, బూరుగువాడ ఇంటి ఇంటికి విసిట్ చేసి, దోమల నివారణ యాంటీ లార్వా స్ప్రే, పాఫింగ్ చేయించి , రక్త నమూనాల పరీక్షలు చేసి , బి.పి, సుగర్ పేషెంట్ లకు మందులు అందించి అనారోగ్య బాధితులను గుర్తించి హాస్పిటల్ కి తరలించారు. దీనిలో భాగంగా దోమలను అరికట్టేందుకు దోమతెరలు పంపిణీ కార్యక్రమం ఉమ్మడివరం గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల రేఖపల్లి పి.హెచ్.సి డాక్టర్ నీలోఫర్, జీడిగుప్ప డాక్టర్ పృథ్వి, రేకపల్లి హాస్పిటల్ హెల్త్ సూపర్ వైజర్ పి.భద్రకాళి, మెడికల్ సిబ్బంది, నూప.పవన్ కళ్యాణ్, రత్తయ్యా, శ్రీనివాస్, సత్యనారాయణ, సతీష్, పార్వతి , లక్ష్మి , చంద్రమ్మ , మంగ , సోడీ విజయ కుమారి, పంచాయతీ సెక్రెటరీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిగా డాక్టర్ కె. అనిత నియామకం

**ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ**



కాకినాడ జిల్లా నూతన వైద్య, ఆరోగ్య శాఖ అధికారిగా డాక్టర్ కె. అనిత నియమితులయ్యారు. ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ పరిపాలనా కారణాల రీత్యా సివిల్ సర్జన్ల (జనరల్ లైన్) బదిలీలు, పోస్టింగ్‌లలో భాగంగా సోమవారం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం శ్రీకాకుళంలో ఇన్చార్జ్ డిఎం అండ్ హెచ్ ఓ గా పనిచేస్తున్న ఆమెను కాకినాడకు బదిలీ చేశారు. వైద్య రంగంలో డాక్టర్ అనితకు సుదీర్ఘ అనుభవం ఉంది. 1998 – 1999 వరకూ ఏలేశ్వరంలో మెడికల్ ఆఫీసర్‌గా తన ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1999 – 2002: పిఠాపురంలో మెడికల్ ఆఫీసర్‌గా సేవలు అందించారు. 2002 – 2004: కాకినాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పనిచేశారు. 2004–2010 తిరిగి పిఠాపురం మెడికల్ ఆఫీసర్‌గా బదిలీపై వెళ్లారు. 2010: కొంతకాలం పాటు రావికంపాడు పీహెచ్‌సీలో పనిచేశారు. 2010 – 2013: మరోసారి పిఠాపురంలోనే విధులు నిర్వహించారు. 2013 – 2014: డిప్యూటీ సివిల్ సర్జన్ (ఐజుఎ) గా పదోన్నతి పొంది పి.గన్నవరం బదిలీ అయ్యారు. 2014 – 2017: కాకినాడ కార్యాలయంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిగా సేవలందించారు. 2017 – 2021: పెదపూడి పీహెచ్‌సీలో సూపరింటెండెంట్‌గా పనిచేశారు. 2021 – 2025: కాకినాడ జీజీహెచ్‌లో డిప్యూటీ సివిల్ సర్జన్ ఆర్.ఎమ్.ఓగా బాధ్యతలు నిర్వహించారు. 2025 జనవరి నుండి: శ్రీకాకుళం సి.ఎస్.ఆర్.ఎమ్.ఓగా బదిలీ అయి, అక్కడ ఇన్చార్జ్ విధులు నిర్వహిస్తూ, ఇప్పుడు పూర్తిస్థాయి బాధ్యతలతో కాకినాడ జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిగా రానున్నారు.

## ఆర్థిక ఇబ్బందులున్నా నిరుపేదలకు అండ

**తేటగుంటలో రూ.10.17 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విఫ్ యనమల దివ**



**ప్రజాభూమి ప్రతినిధి – తుని**

తేటగుంట క్యాంప్ కార్యాలయంలో నిరుపేద బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే శ్రీమతి యనమల దివ్య.. సీనియర్ నేత యనమల రాజేష్‌తో కలిసి మొత్తం తొమ్మిది మంది లబ్ధిదారులకు రూ. 10 లక్షల 17 వేల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యనమల దివ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ నిరుపేదలకు ఆర్థిక చేయూతనిచ్చి ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా దీర్ఘకాలిక రోగాల బారిన పడి, వైద్య ఖర్చులు భరించలేని స్థితిలో ఉన్న రోగులకు సీఎం సహాయ నిధి ఎంతో ఉపయుక్తంగా మారిందని ఆమె పేర్కొన్నారు. ప్రజల కష్టాలను, సమస్యలను తీర్చడమే ప్రధానలక్ష్యంగా ప్రస్తుత ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని ఈ సందర్భంగా వెల్లడించారు.

## ఆర్టీసీ బస్టాండులో చెట్టు కొమ్మ పడి ప్రయాణికునికి తీవ్ర గాయాలు

**ప్రజాభూమి ప్రతినిధి – నూజివీడు**



నూజివీడు ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ఆవరణములో చెట్టు కొమ్మ పడటం వలన ఓ ప్రయాణికునికి సోమవారం తీవ్ర గాయాలయ్యాయి. బస్టాండ్ ఆవరణంలో ఉన్న భారీ వృక్షాల కొమ్మ బష్ట్రలను తొలగించే క్రమంలో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం తో ఎవ్వరికీ సమాచారం అందించకుండా చెట్ల కొమ్మలను తొలగించడం జరిగిందని ప్రయాణికులు వ్యాఖ్యానించారు. బస్సు కోసం కూర్చుని ఉన్న ప్రయాణికుని తలపై భారీ కొమ్మ పడటం వలన గుర్తు తెలియని ప్రయాణికుడు గాయాల పాలైనట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న ఆర్టీసీ అధికారులు డిపోలోని ఆర్టీసీ బస్సులు క్షతగాత్రుడిని నూజివీడు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

**మద్యం సేవించడమే ప్రమాదానికి కారణం:** నూజివీడు పట్టణంలోని ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ఆవరణం లో మద్యం సేవించిన ఓ వ్యక్తి సంచరిస్తున్న సమయంలో చెట్టు కొమ్మపడి చిన్న గాయం అయిందని ఆర్టీసీ డిపో మేనేజర్ ధనంజనేయులు తెలిపారు. ఆయన సోమవారం మాట్లాడుతూ భారీ వృక్షాలను ప్రూనింగ్ చేస్తున్న సమయంలో మద్యం సేవించిన వ్యక్తి రావడంతో ఒక కొమ్మ తగిలినట్లు చెప్పారు. గాయమైన వ్యక్తికి వైద్యం చేయించి, గమ్యస్థానానికి పంపే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

ప్రజాభూమి
అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6
మంగళవారం 14 జూలై 2026

# సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలకు అమూల్య ఎంపిక




ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

కళాశాలలో నగదు ప్రోత్సాహం అందజేత. ఈ నెల15 నుంచి 21 వరకు వైజాగ్ లో నిర్వహించే సౌత్ జోన్ అండర్ 19 క్రికెట్ టోర్నమెంట్ పోటీలకు కళాశాల ప్రథమ సంవత్సర విద్యార్థిని బి. అమూల్య ఎంపికయ్యారు. చిత్తూరులో నిర్వహించిన అండర్ 19 క్రికెట్ పోటీల్లో విజయం సాధించి వైజాగ్ లో నిర్వహించే సౌత్ జోన్ అండర్ 19 క్రికెట్ పోటీలకు ఎంపిక యింది. ఈ సందర్భంగా గుంతకల్లు శ్రీ శంకరానందగిరిస్వామి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ శ్రీ కేసీ హరి 5,000 రూపాయల నగదు ప్రోత్సాహాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వెంకటేశ్వర్లు క్రీడాకారినికి నగదు ప్రోత్సాహాన్ని అందజేసి, అభినందించారు. మెరుగైన ఆట తీరును ప్రదర్శించి సౌత్ జోన్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించి ఉన్నతంగా ఎదగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రేగుల సురేష్ బాబు, ఫిజికల్ డైరెక్టర్ మహబూబ్ బాషా, అధ్యాపకులు తమ్మినేని వెంకటరమణ, డాక్టర్ కృష్ణానంద స్వామి, బసెట్టి క్రిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# హంద్రీనీవాకు నిధులు మంజూరు చేయడం అభినందనీయం

**-ఎమ్మెల్యే బాలకృష్ణకు కృతజ్ఞతలు తెలిపిన జలసాధన సమితి**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

మడకశిర బ్రాంచ్ కెనాల్ వెడల్పు చేయడానికి రూ.790.38 కోట్ల నిధులు మంజూరు చేయడానికి కృషి చేసిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు సోమవారం జలసాధన సమితి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జలసాధన సమితి నాయకులు బాలకృష్ణను సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే చలివెందుల, మేనకుంటపల్లి, రాచపల్లి, చౌళూరు, సంతేబిదనూరు, గోళ్లాపురం , తూమకుంట తదితర చెరువులకు స్మాల్ లిఫ్ట్ లు ఏర్పాటు చేసి హంద్రీనీవా నీటితో నింపాలని, పెన్నా నది పునరుజ్జీవనానికి చర్యలు తీసుకోవాలని, చిలమత్తూరు, గోరంట్ల మండలాల చెరువులకు హంద్రీనీవా కాలువ ఏర్పాటు చేసి నీటితో నింపాలని తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఓపిడిఆర్ శ్రీనివాసులు, జలసాధన సమితి నాయకులు ధనాపురం వెంకటరామిరెడ్డి, రైతు సంఘం నాయకులు సిద్ధారెడ్డి, నవీన్ కుమార్, అంజనప్ప, కార్మిక నాయకులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూపురం యువతికి గోల్డ్ మెడల్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని ముద్ధిరెడ్డిపల్లికి చెందిన సి. కావ్యశ్రీ విద్యారంగంలో విశిష్ట ప్రతిభ కనబరిచి అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. బెంగళూరులోని ఆచార్య కళాశాలలో ఎం. ఫార్మసీ విద్యను అభ్యసిస్తున్న ఆమె, అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కర్ణాటక రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించి గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు డికే శివకుమార్ చేతుల మీదుగా ఆమె గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. కావ్యశ్రీ సాధించిన ఈ ఘన విజయం గర్వకారణంగా నిలుస్తోంది. ఆమె విజయంపై కుటుంబ సభ్యులు, మిత్రులు, అధ్యాపకులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# బాలికా విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం

**--మలాలా స్ఫూర్తి ప్రతి విద్యార్థికి ఆదర్శం**

**-హెచ్ఎం రవీంద్రారెడ్డి**


ప్రజాభూమి, హిందూపురం టౌన్

బాలికలకు నాణ్యమైన విద్య అందినప్పుడే సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, విద్య అనేది ప్రతి చిన్నారి హక్కని, మలాలా యూసఫ్‌జాయ్ చూపిన ధైర్యం, విద్య కోసం చేసిన పోరాటం ప్రతి విద్యార్థికి ఆదర్శప్రాయం అని కె.బసవనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.హెచ్. రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. హిందూపురం మండలం కె.బసవనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మలాలా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికల విద్యా ప్రాధాన్యత, సమాన విద్యా హక్కులపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినులు జోయా విజయలక్ష్మి, అరీఫా, అలీషా, నవ్యలు మలాలా జీవితాన్ని ప్రతిబింబించే స్కిట్‌ను ప్రదర్శించారు. సామాజిక స్పృహతో కూడిన విద్య ద్వారానే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమని, కుల, మతాలకు అతీతంగా ప్రతి చిన్నారికి విద్య అందాలని తమ ప్రదర్శన ద్వారా సందేశం ఇచ్చారు. హిందీ ఉపాధ్యాయిని యాస్మిన్ గైడ్ టీచర్‌గా వ్యవహరించి కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. మలాలా జీవిత విశేషాలు, బాలికల విద్య కోసం ఆమె చేసిన పోరాటం గురించి విద్యార్థులకు వివరించి, చదువు ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని బాలికల విద్యాభివృద్ధికి కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.



# కార్మికుడి కుటుంబంలో నింపిన కొత్త భరోసా

**-కుటుంబానికి అండగా నిలిచిన బాలయ్య -రూ.28 లక్షల బీమా చెక్కు అందజేత -భార్యకు ఆప్కాస్ ఉద్యోగం**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన మున్సిపల్ కార్మికుడు రమేష్ కుటుంబానికి అండగా ఉంటానని ఇచ్చిన హామీని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నిలబెట్టుకున్నారు. ఇప్పటికే ఆర్థిక సాయం అందించి కుటుంబానికి భరోసా కల్పించిన ఆయన, తాజాగా మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున చొరవతో మంజూరైన రూ.28 లక్షల ప్రమాద బీమా చెక్కును సోమవారం రమేష్ భార్య రాధకు అందజేశారు. అంతేకాకుండా ఆమెకు హిందూపురం పురపాలక సంఘంలో ఆప్కాస్ విధానంలో ఉద్యోగం కల్పిస్తున్నట్లు ప్రకటించడంతో భర్తను కోల్పోయి ఆవేదనలో ఉన్న కుటుంబానికి కొత్త భరోసా లభించింది. హిందూపురం పురపాలక సంఘంలోని గొల్లపల్లి వాటర్ వర్క్స్‌లో ఆప్కాస్ కార్మికుడిగా పనిచేస్తున్న రమేష్ ఈ ఏడాది మార్చి 25న విధి నిర్వహణలో ఉండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. ఈ ఘటనతో కుటుంబం దిక్కుతోచని పరిస్థితిలో పడగా ఎమ్మెల్యే బాలకృష్ణ వెంటనే స్పందించి రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున మున్సిపల్ కార్మికులతో సమన్వయం చేసి మరో రూ.5.25 లక్షలను సేకరించి కుటుంబానికి అందజేశారు. రమేష్ యాక్సిస్ బ్యాంకు ఖాతాకు అనుసంధానంగా ప్రమాద బీమా సదుపాయం ఉన్న విషయాన్ని గుర్తించిన కమిషనర్ మల్లికార్జున, బ్యాంకు ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా చర్చించి బీమా క్లెయిమ్ ప్రక్రియను వేగవంతం చేశారు. అవసరమైన పత్రాలను పూర్తి చేయించి రూ.28 లక్షల బీమా మొత్తం మంజూరయ్యేలా కీలక పాత్ర పోషించారు. సోమవారం బాలకృష్ణ నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలకృష్ణ, బ్యాంకు అధికారులతో కలిసి రమేష్ భార్య రాధకు రూ.28 లక్షల మెగా చెక్కును అందజేశారు. ఇదే సందర్భంగా రాధకు పురపాలక సంఘంలో ఆప్కాస్ విధానంలో ఉద్యోగం కల్పిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలకృష్ణ మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేస్తూ ప్రాణాలు కోల్పోయిన కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవడం తమ బాధ్యత అన్నారు. కుటుంబానికి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం సంతోషంగా ఉందని, భవిష్యత్తులో కూడా అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. తమ కష్టకాలంలో ఎమ్మెల్యే బాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ఇచ్చిన అండను జీవితాంతం మరిచిపోలేమని రమేష్ కుటుంబ సభ్యులు భావోద్వేగంతో తెలిపారు. ఆర్థిక సహాయం, బీమా మొత్తం, ఉద్యోగం కల్పించడం ద్వారా తమ కుటుంబానికి కొత్త జీవితం ఇచ్చారని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు అంజి, బ్యాంకు అధికారులు, పురపాలక అధికారులు, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూపురం అభివృద్ధికి కొత్త వేగం

**● అధికార యంత్రాంగానికి ఎమ్మెల్యే బాలకృష్ణ దిశానిర్దేశం ● రూ.238 కోట్ల అభివృద్ధి పనులపై సమీక్ష..**

**● సెజ్ భూసేకరణ వేగవంతానికి ఆదేశం -శాంతిభద్రతలు, ప్రజాసేవలపై ప్రత్యేక దృష్టి**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం నియోజకవర్గాన్ని సమగ్రాభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వ శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అధికారులను ఆదేశించారు. పట్టణాభివృద్ధి పనుల్లో నాణ్యత, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రభుత్వ సేవల మెరుగుదల వంటి అంశాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సోమవారం తన నివాసంలో మున్సిపల్, పోలీసు, రెవెన్యూ, రవాణా, వాణిజ్య పన్నులు తదితర శాఖల అధికారులతో వరుస సమీక్ష సమావేశాలు నిర్వహించి శాఖలవారీగా అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, అసిస్టెంట్ కమిషనర్ క్రాంతికుమార్, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రామ్‌మోహన్‌రెడ్డి, మున్సిపల్ ఇంజినీర్ గంగాధర్, డీపీఎచ్ఓ నరసింహమూర్తిలతో జరిగిన సమావేశంలో రూ.136 కోట్ల యూఐడీఎఫ్, రూ.25 కోట్ల అమృత్-2, రూ.77.08 కోట్ల ఎస్‌టీపీ ప్రాజెక్టులతో కలిపి రూ.238.08 కోట్ల విలువైన అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. డంపింగ్ యార్డు నిర్మాణం, మురుగునీటి శుద్ధి కేంద్రం, తాగునీటి సరఫరా, పట్టణ మౌలిక వసతుల విస్తరణ తదితర పనులను నిర్ణీత గడువులో నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజాధనంతో చేపడుతున్న ప్రతి పనిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందేలా అన్ని చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. సమీక్ష సమావేశాల అనంతరం ఇటీవల విధి నిర్వహణలో విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన మున్సిపల్ కార్మికుడు రమేష్ కుటుంబ సభ్యులను బాలకృష్ణ తన నివాసంలో పరామర్శించారు. మృతుడి భార్య రాధాకు మెగా బీమా పథకం కింద రూ.28 లక్షల చెక్కును అందజేసి కుటుంబానికి అండగా నిలిచారు. కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా తోడ్పాటును అందిస్తుందని భరోసా ఇచ్చారు. అనంతరం అడిషనల్ ఎస్పీ మహేష్, టౌన్ సీఐ రాజగోపాల్ నాయుడు, రూరల్ సీఐ జనార్ధన్, అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ ఆంజనేయులతో సమావేశమై నియోజకవర్గంలోని శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించారు. నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, మహిళల భద్రత, ప్రజలకు సత్వర స్పందన వంటి అంశాల్లో మరింత సమర్థవంతంగా పనిచేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్‌ను బలోపేతం చేయాలని సూచించారు. ఆర్డీఓ ఆనంద్‌కుమార్, హిందూపురం, లేపాక్షి, చిలమత్తూరు తహసీల్దార్లు వెంకటేష్, సౌజన్య లక్ష్మిలతో జరిగిన సమావేశంలో ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్) కోసం చేపడుతున్న భూసేకరణ పురోగతిని సమీక్షించారు. భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూమిని త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. పరిశ్రమల ఏర్పాటుతో స్థానిక యువతకు విస్తృత స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అదే సందర్భంగా రవాణా శాఖ, వాణిజ్య పన్నుల శాఖతో పాటు ఇతర శాఖల అధికారులు తమ శాఖల పనితీరు, పెండింగ్ కార్యక్రమాలను ఎమ్మెల్యేకు వివరించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత వేగంగా, పారదర్శకంగా అందేలా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని బాలకృష్ణ స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశాల్లో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు, వీరయ్య, బాలాజీతో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హిందూపురం అభివృద్ధికి రూ.238 కోట్లు

**● నాణ్యతే ప్రమాణం, నిర్లక్ష్యానికి తావులేదు -అధికారులకు బాలకృష్ణ స్పష్టమైన హెచ్చరిక**

**● యూఐడీఎఫ్, అమృత్-2, ఎస్‌టీపీ పనులపై సమగ్ర సమీక్ష..**

**● గడువులోగా పూర్తి చేయాలని ఆదేశం**




ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రూ.238 కోట్ల విలువైన అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ఈ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీకి తావులేదని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్పష్టం చేశారు. ప్రజల సౌకర్యాలే ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యత అని పేర్కొంటూ ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. సోమవారం తన నివాసంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, అసిస్టెంట్ కమిషనర్ క్రాంతికుమార్, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రామ్‌మోహన్‌రెడ్డి, మున్సిపల్ ఇంజినీర్ గంగాధర్, డీపీఎచ్ఓ నరసింహమూర్తితో సమావేశమైన బాలకృష్ణ పట్టణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. పనుల పురోగతి, వ్యయ వివరాలు, నాణ్యత ప్రమాణాలు, ఎదురవుతున్న సమస్యలు, పూర్తి గడువులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రూ.136 కోట్ల యూఐడీఎఫ్ పథకం, రూ.25 కోట్ల అమృత్--2 పథకం, రూ.77.08 కోట్ల ఎస్‌టీపీ (సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్) ప్రాజెక్టుతో పాటు ప్రత్యేక నిధులతో చేపడుతున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాల అమలును సమీక్షించారు. ప్రతి పనిని నిర్ణీత గడువులో పూర్తి చేయడంతో పాటు నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రజాధనం వృథా కాకుండా ప్రతి పనిలో పారదర్శకత, బాధ్యత ఉండాలని సూచించారు. పట్టణ ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా సురక్షితమైన మంచినీటిని ప్రతి ఇంటికీ అందించేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పైప్‌లైన్ల విస్తరణ, లీకేజీల నివారణ, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే చర్యలను ప్రాధాన్యంతో చేపట్టాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణను మరింత బలోపేతం చేసి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు. డంపింగ్ యార్డు నిర్మాణ పనులను వేగవంతం చేసి ఘన వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయా లను త్వరగా పూర్తి చేయాలని బాలకృష్ణ సూచించారు. అభివృద్ధి పనుల కారణంగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్, రాకపోకలు, తాగునీటి సరఫరా వంటి అంశాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఉండేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అభివృద్ధి పనులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగించాలని, నాణ్యతలో లోపాలు, పనుల్లో జాప్యం లేదా నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. హిందూపురం సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అన్ని ప్రాజెక్టులను వేగంగా పూర్తిచేసి పట్టణానికి ఆధునిక రూపు తీసుకురావడమే తమ లక్ష్యమని బాలకృష్ణ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావుతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకుడు అంజనప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుపై కుట్రలు ఆపాలి

**-ఎస్ఐఆర్ పేరుతో విపక్షాల ఓట్ల తొలగింపు -కాంగ్రెస్, వైఎస్సార్‌సీపీ ఆరోపణ**

**-గడువు పెంచి ప్రతి ఓటరుకు అవకాశం కల్పించాలని డిమాండ్**




ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఓటు హక్కును కాపాడాల్సిన ఎన్నికల ప్రక్రియలోనే అనుమానాలు తలెత్తే పరిస్థితులు ఏర్పడుతున్నాయని కాంగ్రెస్, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పేరుతో విపక్ష పార్టీలకు అనుకూలంగా ఉన్న ఓటర్లను జాబితాల నుంచి తొలగించే కుట్ర జరుగుతోందని ఆరోపిస్తూ సోమవారం హిందూపురం రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం రెవెన్యూ అధికారి అమరేంద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యానికి పునాది అయిన ఓటు హక్కును రాజకీయ ప్రయోజనాల కోసం దెబ్బతీయడం తగదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, దానికి మద్దతుగా ఉన్న కూటమి పార్టీలు అధికారమే లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించకుండా తొందరపాటు నిర్ణయాలతో సామాన్య ఓటర్లను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. నెల రోజుల వ్యవధిలో కోట్లాది మంది ఓటర్ల వివరాల పరిశీలన ఎలా సాధ్యమని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా 97 కోట్లకు పైగా ఓటర్లు ఉండగా, కేవలం కొద్దికాలంలో ఎస్ఐఆర్ పూర్తి చేయాలనే నిబంధనలు సామాన్య ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయన్నారు. వలస కూలీలు, నిరక్షరాస్యులు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు, ఒంటరి మహిళలు, ఆధారాలు సమకూర్చుకోలేని నిరుపేదలు ఈ ప్రక్రియలో నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఓటు హక్కు కోల్పోయే పరిస్థితి రాకుండా ఎన్నికల సంఘం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. పశ్చిమ బెంగాల్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో లక్షల సంఖ్యలో ఓట్లు గల్లంతయ్యాయంటూ నాయకులు ప్రస్తావించారు. ఎస్ఐఆర్ నిర్వహణపై దేశవ్యాప్తంగా ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, ఎన్నికల సంఘం ప్రజల విశ్వాసాన్ని కాపాడే విధంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్‌కు మరింత సమయం కేటాయించి, ప్రతి పౌరుడికి తన ఓటు హక్కును నిర్ధారించే అవకాశం కల్పించాలని కోరారు. లేకుంటే ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, వైఎస్సార్‌సీపీ నాయకులు జమీల్, యూనస్, అమానుల్లా, సమీవుల్లా, సుహెబ్ ఖాన్, సద్రుల్లా, ఫైరోజ్, తిప్పే రుద్రయ్య, ముబారక్, ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారిక చర్యలు చేపట్టాలి

**- వైసీపీ నాయకుడు రాచినేని వేణుగోపాల్**



ప్రజాభూమి, వేంపల్లె

రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని వైసీపీ నాయకుడు రాచినేని వేణుగోపాల్ కోరారు. సోమవారం నేషనల్ హైవేస్ అథారిటీ అధికారి సురేంద్రనాథ్ రెడ్డిని కలిసి రహదారులపై అవసరమైన హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా కడప--పులివెందుల బైపాస్ లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లే క్రాసింగ్ వద్ద హెచ్చరిక బోర్డు, జీబ్రా లైన్, స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి వేగ నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. దీనిపై స్పందించిన నేషనల్ హైవేస్ అథారిటీ అధికారి సమస్యను పరిశీలించి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## గండి శ్రావణమాస ఉత్సవాలకు టీటీడీ నిధులతో తాత్కాలిక డార్మిటరీలు ఏర్పాటు చేయాలి

**- టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డికి వినతిపత్రం అందజేత**

ప్రజాభూమి, చక్రాయపేట



జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన గండి శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో ఆగస్టు 13 నుంచి సెప్టెంబర్ 10 వరకు నిర్వహించనున్న శ్రావణమాస ఉత్సవాల సందర్భంగా టీటీడీ నిధులతో భక్తులకు అవసరమైన వసతులు కల్పించాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ కోరారు. ఈ మేరకు సోమవారం గండి క్షేత్రం ఆలయ పాలకమండలి కమిటీ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి, పాలక మండలి సభ్యుడు కొరకూటి రామచంద్రారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకుడు కేసరి స్వామిలతో కలిసి తిరుపతిలో టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ, శ్రావణమాస ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక నుంచి కూడా లక్షలాది మంది భక్తులు తరలివస్తారని, వారికి తగిన వసతులు కల్పించడం అవసరమని పేర్కొన్నారు. టీటీడీ నిధులతో తాత్కాలిక డార్మిటరీలు ఏర్పాటు చేయడంతో పాటు, 80 మంది సులభ్ సిబ్బందితో షిఫ్ట్ విధానంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించడం, మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని టీటీడీ బోర్డు సభ్యుడిని కోరినట్లు తెలిపారు. ఈ అంశంపై టీటీడీ ఈవోతో మాట్లాడి శ్రావణమాస ఉత్సవాల్లో భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేయించేందుకు కృషి చేస్తానని టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు హరిప్రసాద్ తెలిపారు.

## నేటితో ముగియనున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియ

**సచివాలయాలలో జరుగుతున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పరిశీలించిన ఆర్డీఓ చిన్నయ్య**

ప్రజాభూమి,పులివెందుల



నేటితో ఎస్ఐఆర్ ప్రక్రియ ముగియనున్న సందర్భంగా పులివెందుల పట్టణంలోని సచివాలయాలలో జరుగుతున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియను ఆర్డీవో చిన్నయ్య సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 14వ తేదీ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ముగియనున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ మీ వార్డులోని బిఎల్ఓ లకు, బిఎల్ఏ లకు మీ ఆధారాలు అందజేయాలన్నారు. మీకు కేటాయించిన వార్డులలో ఎన్యూమరేషన్ ఫారాలు ఇవ్వకుంటే తొందరగా అందజేయాలన్నారు. సర్వర్ డౌన్ అయితే ఓటు అలాగే నిలిచిపోతాయని ప్రతి ఒక్కరు తొందర పడాలని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని నేటితోగా ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం బిఎల్ఓ లను ఎంత పర్సంటేజ్ అయిందని వారితో వివరాలను తీసుకున్నారు.

## ఈ-పంట నమోదు తప్పనిసరి

**- పంటల బీమా ప్రీమియం చెల్లించాలని రైతులకు సూచన**

**- మండల వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి**

ప్రజాభూమి, వేంపల్లె



రైతులు సాగు చేస్తున్న పంటలకు ఈ-పంట నమోదును తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి సూచించారు. సోమవారం బాల గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్, రబీ సీజన్‌లకు సంబంధించి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాల కింద ప్రీమియం చెల్లించాలని రైతులకు సూచించారు. పంట రుణాలు పొందని రైతులు సమీప కామన్ సర్వీస్ సెంటర్లలో ప్రీమియం చెల్లించి పంటలను నమోదు చేసుకోవాలని, రుణ గ్రహీత రైతులు బ్యాంకుల ద్వారా మాత్రమే ప్రీమియం చెల్లించాలని తెలిపారు. అతివృష్టి, అనావృష్టి, తుఫానుల వల్ల పంట నష్టపోయిన సందర్భాల్లో బీమా పథకాల ద్వారా నష్టపరిహారం పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద 12 రకాల పంటలకు బీమా వర్తిస్తుందని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో వరికి ఆగస్టు 15 వరకు, ఇతర పంటలకు జులై 31 వరకు ప్రీమియం చెల్లించవచ్చని, రబీ సీజన్‌లో వరికి డిసెంబర్ 31 వరకు, ఇతర పంటలకు డిసెంబర్ 15 వరకు గడువు ఉందన్నారు. అలాగే వాతావరణ ఆధారిత పంటలైన పత్తి, చీని, అరటి, వేరుశెనగ తదితర పంటలకు ఖరీఫ్ సీజన్‌లో జులై 15 వరకు, రబీ సీజన్‌లో డిసెంబర్ 15 వరకు ప్రీమియం చెల్లించే అవకాశం ఉందని, రైతులు గడువులోపు బీమా ప్రీమియం చెల్లించి ఈ-పంట నమోదు పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు.

## వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాభూమి,పులివెందుల



ఆసక్తిగల అరటి, చీని రైతులు వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ఉద్యానవన అధికారి బి.దీప పేర్కొన్నారు. అరటి రైతు ఎకరాకు రూ 3061 ప్రీమియం చెల్లించాలన్నారు. అలాగే చీని రైతులు ఎకరాకు రూ 2782 ప్రీమియం చెల్లించాలన్నారు. జూలై 15వ తేదీ చివరి గడువు అన్నారు. పంట రుణాలు పొందిన రైతులు ప్రీమియం చెల్లింపునకై నేరుగా బ్యాంకు ద్వారా మాత్రమే చెల్లింపులు జరపాలన్నారు. పంట రుణాలు తీసుకొని రైతులు కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా నేరుగా ప్రీమియం చెల్లించవలనని తెలిపారు. రైతులు ఆధార్, బ్యాంకు పాస్ బుక్, పట్టాదారు పాసుబుక్ వెంట తీసుకొని వెళ్లాలని సూచించారు. ఏపీ ఎఫ్ ఆర్ ఎస్ నందు రిజిస్టర్ చేయించుకున్న రైతులు మాత్రమే బీమా చెల్లింపునకు అర్హులని తెలిపారు. రైతులు తమ దగ్గరలోని రైతు సేవా కేంద్రాలను సందర్శించి పూర్తి సమాచారం తెలుసుకుని ప్రీమియం చెల్లించాలని కోరారు. ఇది కేవలం మండలంను యూనిట్ గా తీసుకోవడం జరుగుతుందని అన్నారు.


## పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి

**- వ్యాట్ తగ్గించి అదనపు వ్యాట్, రోడ్ డెవలప్‌మెంట్ సెస్ ఉపసంహరించుకోవాలి**

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డా. తులసి రెడ్డి**


ప్రజాభూమి, వేంపల్లె

కేంద్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్ తగ్గించి అదనపు వ్యాట్, రోడ్ డెవలప్‌మెంట్ సెస్‌ను ఉపసంహరించుకోవాలని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కోరారు. సోమవారం వేంపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడుతూ, అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గినా దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించకపోవడం ప్రజలపై అదనపు భారం మోపుతోందన్నారు. ఇటీవల పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల ధరలను వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్ తగ్గించి, అదనపు వ్యాట్, రోడ్ డెవలప్‌మెంట్ సెస్‌ను ఉపసంహరించుకుని ఆంధ్రప్రదేశ్‌లో ఇంధన ధరలను కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలతో సమానంగా తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, పులివెందుల నియోజకవర్గ సమన్వయకర్త ధ్రువకుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.



## మహిళల ఆరోగ్య అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.




మహిళల ఆరోగ్య అవగాహన కోసం నిర్వహించిన 'తిరుపతి ఎయిర్‌పోర్ట్ టర్న్స్ పింక్' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తుడా చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి. ఈరోజు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, కల్యాణమయి మరియు ఇండియా టర్న్స్ పింక్ సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో నిర్వహించిన "తిరుపతి ఎయిర్‌పోర్ట్ టర్న్స్ పింక్" కార్యక్రమానికి తుడా చైర్మన్, టీటీడీ ఎక్స్-ఆఫీషియో సభ్యుడు, టీడీపీ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి శ్రీమతి జ్యోత్స్న తిరుణగారి, తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయ డైరెక్టర్ డాక్టర్ భూమినాథన్ గారు, వైద్య నిపుణులు, మహిళా ప్రతినిధులు, అధికారులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. మహిళల్లో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించడం, ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తించడం, అలాగే ఉచిత బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలను అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ, మహిళల ఆరోగ్య పరిరక్షణ ప్రతి కుటుంబం, సమాజం మరియు ప్రభుత్వ ఉమ్మడి బాధ్యత అని పేర్కొన్నారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు మహిళల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించి, ప్రాణాంతక వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స పొందేందుకు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, మహిళా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## శ్రీ బాలా త్రిపురసుందరీ దేవి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల, కడప జిల్లా: కడప జిల్లా పోరుమామిళ్ల మండలం బ్రాహ్మణ వీధిలో వెలసిన శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం ఆరుద్ర నక్షత్రం, మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తజన సందోహం వెల్లువెత్తింది. తెల్లవారుజాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించి, ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి తమ కుటుంబాల ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, మనోవాంఛలు నెరవేరాలని పరమేశ్వరుడిని ప్రార్థించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేసి దర్శనాన్ని సజావుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ప్రధాన కార్యదర్శి కే. మధు శర్మ ఆధ్వర్యంలో శ్రీ రామలింగేశ్వర స్వామివారికి వేదమంత్రోచ్చారణల మధ్య మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, విశేష పూజలు, హారతులు వైభవంగా నిర్వహించారు. ఆరుద్ర నక్షత్రం, సోమవారం, మాస శివరాత్రి అనే మూడు విశిష్ట యోగాలు ఒకే రోజున రావడంతో ఆలయంలో మహాశివరాత్రిని తలపించేలా భక్తుల రద్దీ నెలకొంది. ఆలయ ప్రాంగణం అంతా "ఓం నమః శివాయ" నామస్మరణతో మార్మోగి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## పెద్దకూడాలలో ముగిసిన భాగవత సప్తహ పఠనం

ప్రజాభూమి లింగాల



వైఎస్ఆర్ కడప జిల్లా లింగాల మండలం పెద్దకూడాల గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో గత ఏడు రోజులుగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న భాగవత సప్తహ పఠనం సోమవారం వైభవంగా ముగిసింది. పులివెందుల భాగవత భక్త సమాజం ఆధ్వర్యంలో, దాతల సహకారంతో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది. సప్తహ పఠనం ముగింపు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత ఏడు రోజులుగా సాగిన పఠనానికి ముగింపు పలుకుతూ ఏడు రోజులకు గాను ఏడు మంత్రాల పేరిట అర్చకులు భక్తిశ్రద్ధలతో మంత్రపుష్పం గావించారు. అనంతరం గ్రామ మహిళలు మంగళ వాయిద్యాల నడుమ తలపై కలశాలు ధరించి ఆలయం చుట్టూ ప్రదర్శన కలశ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలు, ఆధ్యాత్మిక కీర్తనలతో మారుమోగింది. ఏడు రోజుల పాటు భక్తులను తమ ప్రవచనాలతో ఓలలాడించిన భాగవత పండితులను, అర్చకులను ఇతర ముఖ్యులను నిర్వాహకులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భాగవత భక్త సమాజం పాలకవర్గం వారు మాట్లాడుతూ, ఈ సప్తహ పఠన మహోత్సవంలో ఏడు రోజుల పాటు భక్తులకు ఎలాంటి లోటు లేకుండా అల్పాహారం, అన్నదాన ప్రసాద వితరణ చేసిన దాతలకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ముగింపు వేడుకల్లో భాగవత భక్త సమాజం అధ్యక్షులు బి. చిన్నశివారెడ్డి, ఉపాధ్యక్షులు ఎమ్. పాపిరెడ్డి, సలహాదారుడు గొందిపల్లి నారాయణరెడ్డి, సమన్వయకర్త డి. గంగిరెడ్డి, కార్యదర్శి రంగనాథం, అర్చకులు బి. నారాయణరెడ్డి, ఇంచార్జ్ యాగంటి బాలకృష్ణారెడ్డిలతో పాటు పెద్దకూడాల గ్రామ ప్రముఖులు, కూటమి నాయకులు, భక్తజనులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## పులివెందుల రైతులకు సాగు కష్టాలు తీరుస్తాం

**జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సహకారంతో కాలువల ప్రక్షాళన**

**లింగాల డీప్‌కట్ పనులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి**

ప్రజాభూమి లింగాల



పులివెందుల నియోజకవర్గ పరిధిలోని రైతాంగానికి సాగునీటి ఇబ్బందులు లేకుండా శాశ్వత పరిష్కారం చూపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి స్పష్టం చేశారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రత్యేక సహకారంతో నియోజకవర్గంలో కాలువల ప్రక్షాళన పనులను ముమ్మరంగా చేపట్టామన్నారు. ఆదివారం లింగాల డీప్‌కట్ ప్రాంతంలో శరవేగంగా జరుగుతున్న కాలువ పూడికతీత, శుభ్రపరిచే పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ ఘోర నిర్లక్ష్యం కారణంగా ఐదేళ్లుగా కాలువల్లో జమ్ము, పిచ్చిమొక్కలు దట్టంగా పెరిగిపోయాయని, దీంతో చివరి ఆయకట్టుకు నీరందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని మండిపడ్డారు. ఈ సమస్యను స్థానిక రైతులు తమ దృష్టికి తీసుకురాగానే, వెంటనే మంత్రి నిమ్మల రామానాయుడు ఉన్నతాధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. తుంగభద్ర హెచ్ఎల్‌సీ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి సహకారంతో పులివెందుల ప్రాంత కాలువల పునరుద్ధరణకు ప్రత్యేక నిధులు మంజూరు చేయించామని వివరించారు.

**కోటి రూపాయలకు పైగా వ్యయంతో పనులు..**

ప్రస్తుతం ఒక్కో ప్రాంతంలో సుమారు రూ.1 కోటి నుండి రూ.1.20 కోట్ల వ్యయంతో ఆధునిక యంత్రాలతో కాలువలను శుభ్రం చేస్తున్నామని బీటెక్ రవి తెలిపారు. ముఖ్యంగా లింగాల డీప్‌కట్‌లో పేరుకుపోయిన జమ్ము, చెట్లను తొలగించడం ద్వారా లింగాల పీబీసీ (పులివెందుల బ్రాంచ్ కెనాల్) కాలువలకు నీటి సరఫరా గణనీయంగా మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**చివరి ఆయకట్టుకూ నీరు**

టెయిల్ ఎండ్ (చివరి భూములు) ప్రాంతమైన వేంపల్లి నందిపల్లి చెరువును పూర్తిగా నింపడంతో పాటు, చిన్నచిన్న మరమ్మతులను యుద్ధప్రతిపాదికన పూర్తి చేస్తున్నామన్నారు. పాపాఘ్ని నది ద్వారా చింతరాంపల్లి ఆకుతోటల రైతులకు ఎలాంటి సాగునీటి కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. కాలువల శాశ్వత నిర్వహణకు సంబంధించి పూర్తి అంచనాలతో నివేదికలు సిద్ధం చేసి, త్వరలోనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా పులివెందుల ప్రాంతంలో అత్యంత సమర్థవంతమైన 'వాటర్ మేనేజ్‌మెంట్' (నీటి యాజమాన్య పద్ధతులు) అమలు చేస్తూ రైతులకు సాగునీరు అందిస్తున్నామని చెప్పారు. అయితే, ఈ ఏడాది 'ఎల్నినో' ప్రభావం ఉండే అవకాశం ఉందన్న వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో, రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. సాగునీటిని వృథా చేయకుండా, పొదుపుగా, అవసరానికి అనుగుణంగానే వాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో తుంగభద్ర ప్రాజెక్టు హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, లింగాల మండల సీనియర్ నాయకులు జొన్నలగడ్డ ధనుంజయ నాయుడు, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, నల్లాగారి భాస్కర్ రెడ్డిలతో పాటు కూటమికి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా దుర్వినియోగంపై కఠిన చర్యలు

**- రెచ్చగొట్టే పోస్టులు, అసభ్యకర సందేశాలు పెడితే కేసులు నమోదు: ఎస్సై హారిక**



ప్రజాభూమి, సిద్ధవటం: వాట్సాప్, ఇతర సోషల్ మీడియా గ్రూపుల్లో రెచ్చగొట్టే పోస్టులు, అసభ్యకర సందేశాలు, విద్వేషపూరిత వ్యాఖ్యలు పోస్ట్ చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సిద్ధవటం మండల ఎస్సై హారిక హెచ్చరించారు. సోమవారం సిద్ధవటం పోలీస్ స్టేషన్‌లో ఆమె మాట్లాడుతూ, ఇటీవల కొందరు సోషల్ మీడియా వేదికలను దుర్వినియోగం చేస్తూ రెచ్చగొట్టే సందేశాలు, అభ్యంతరకర పోస్టులు పెడుతున్నట్లు గుర్తించామని తెలిపారు. ఇటువంటి చర్యలు చట్టరీత్యా నేరమని, వాట్సాప్ గ్రూపులు సహా సోషల్ మీడియా కార్యకలాపాలపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా ఉంచామని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు చేసే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## నిరుపేద పెంచలయ్యకు 'మన ఊరికోసం' చేయూత

**- దాతల సహకారంతో రూ.14,400 ఆర్థిక సాయం అందజేత**

**- మరిన్ని దాతలు ముందుకు రావాలని సంస్థ పిలుపు**



ప్రజాభూమి, సిద్ధవటం: సిద్ధవటం మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ ఎస్.కె.ఆర్. నగర్ హరిజనవాడకు చెందిన నిరుపేద కార్మికుడు మారుతోటి పెంచలయ్యకు 'మన ఊరికోసం' స్వచ్ఛంద సేవా సంస్థ అండగా నిలిచింది. వృత్తిరీత్యా పెయింటింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పెంచలయ్యకు కుడికాలికి ఏర్పడిన చిన్న గాయం, అధిక మధుమేహం కారణంగా తీవ్రస్థాయికి చేరడంతో వైద్యుల సూచన మేరకు కాలును తొలగించాల్సి వచ్చింది. దీంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ విషయం తెలుసుకున్న 'మన ఊరికోసం' స్వచ్ఛంద సేవా సంస్థ దాతల సహకారంతో విరాళాలు సేకరించి సోమవారం బాధితుడికి రూ.14,400 ఆర్థిక సాయం అందజేసింది. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ అవ్వారు రవిశంకర్ మాట్లాడుతూ, పెంచలయ్య పూర్తిగా కోలుకునే వరకు అతని కుటుంబ పోషణ, వైద్య ఖర్చుల కోసం మరింత మంది దాతలు ముందుకు వచ్చి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పుత్తా సుధీర్, జానపాటి సుబ్బరాయుడు, దాసరి వినోద్ కుమార్ పాల్గొన్నారు.

## ఎస్టీ యానాదుల యువకుడికి ఏఎంసీ డైరెక్టర్ పదవి..

**- చెంచులక్ష్మి కాలనీలో హర్షం- అతికారి క్రిష్ణకు కృతజ్ఞతలు**



ప్రజాభూమి, సిద్ధవటం: సిద్ధవటం మండల కేంద్రంలోని చెంచులక్ష్మి కాలనికి చెందిన ఎస్టీ యానాదుల సామాజిక వర్గానికి చెందిన యువకుడు బయన్నకు వ్యవసాయ మార్కెట్ కమిటీలో డైరెక్టర్ పదవి లభించడంతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామీణ స్థాయిలో అట్టడుగు వర్గాలకు ప్రాధాన్యం కల్పించాలన్న జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ఈ అవకాశం లభించిందని స్థానికులు పేర్కొన్నారు. రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి కృష్ణ సహకారంతో ఈ పదవి రావడం పట్ల ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ, తమలాంటి నిరుపేద కుటుంబాలను గుర్తించి బాధ్యతలు అప్పగించడం ఆనందంగా ఉందన్నారు. గతంలోనూ ఆర్థికంగా, సామాజికంగా తమకు అండగా నిలిచిన అతికారి కృష్ణకు ఎప్పటికీ రుణపడి ఉంటామని, ఆయన వెంటే తమ కుటుంబాలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీలో సంబరాలు నిర్వహించగా, ఏఎంసీ డైరెక్టర్ మహబూబ్ బాషా (బాబీ), కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశం లో పాల్గొన్న బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ నారిశెట్టి సుప్రజ

ప్రజాభూమి పోరుమామిళ్ల :




కడప జిల్లా కాశినాయన మండల సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ నారిసెట్టి సుప్రజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు , ప్రజలకు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభిరుద్ది పథకాల పైన మాట్లాడటం జరిగింది . ఈ సమావేశంలో ఎంపీపీ మరియు జడ్పిటిసి, ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు , ఎంపీటీసీలు, సిబ్బంది, ప్రజల పాల్గొన్నారు. ఎస్ఐఆర్ లో ప్రతి ఒక్కరు వోట్ పోకుండా జాగ్రత్త పడాలని , అందరు బిఎల్ఓ లకు సహకరించాలని అన్నారు.

## హెచ్‌పీసీఎల్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం




ప్రజాభూమి, సిద్ధవటం: కడప--చెన్నై జాతీయ రహదారిపై భాకరాపేట సమీపంలోని హెచ్‌పీసీఎల్ ప్రైవేట్ లిమిటెడ్ ఆయిల్ కంపెనీలో సోమవారం హెచ్‌పీసీఎల్ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌పీసీఎల్ ప్రతినిధులు మాట్లాడుతూ, రక్తదానం అత్యున్నత మానవతా సేవ అని, ఒక యూనిట్ రక్తం పలువురు రోగులకు ప్రాణదాతగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో కడప రిమ్స్ వైద్య బృందం సేవలందించగా, హెచ్‌పీసీఎల్ కడప లైన్ ఇన్‌చార్జి గౌతమ్ కుమార్, డిపో మేనేజర్ సతీష్ కుమార్, టెర్మినల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

మంగళవారం 14 జూలై 2026

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బీఎల్ఓలు, బీఎల్ఏ-2ల సమన్వయం కీలకం




ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా తిరుచానూరు మండలంలో బీఎల్ఓలు (బూత్ లెవల్ అధికారులు), బీఎల్ఏ-2లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని 277, 279 పోలింగ్ బూత్‌లకు సంబంధించిన ఓటరు జాబితాలను సంబంధిత బీఎల్ఓలకు అధికారికంగా అందజేశారు. ఓటరు జాబితాలో ప్రతి ఓటరు వివరాలను ఇంటింటికీ వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించాలని, కొత్తగా అర్హత పొందిన వారి పేర్లను నమోదు చేయడంతో పాటు మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన వారి వివరాలను నిబంధనల ప్రకారం సవరిస్తూ ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందించాలని అధికారులకు సూచించారు. ప్రతి ఓటరుకు సరైన అవకాశాన్ని కల్పించేలా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సర్వే నిర్వహించాలని, ప్రజలకు అవసరమైన అవగాహన కల్పించి ఫారాలు పూర్తి చేయించాల్సిన బాధ్యత బీఎల్ఓలపై ఉందనిసమావేశంలో వివరించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ నిర్ణీత గడువులోపు ప్రక్రియను పూర్తి చేయాలని,ఈ సందర్భంగా బీఎల్ఓలు, బీఎల్ఏ-2లు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులు పిలుపునిచ్చారు.

## లెనిన్" సినిమా దర్శకుడు మురళినంద కిషోర్ నీ సన్మానించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం



మండలంలోని కమ్మకండ్రిగకు చెందిన అబ్బూరి దేవరాజులు నాయుడు,మురళి దంపతుల ముద్దు బిడ్డ లెనిన్ సినిమా యువ దర్శకుడు అబ్బూరు మురళి నంద కిశోర్ ను స్థానిక శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఆదివారం కమ్మకండ్రిగ గ్రామంలో దర్శకుడు మురళి నందకిషోర్ స్వగృహానికి వెళ్లి ఆయనను కలిసి శాలువలతో సన్మానించి, పుష్పగుచ్చాని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ వినరో భాగ్యము విష్ణు కథ చిత్రంతో దర్శకుడిగా తన ప్రతిభను చాటుకున్న మురళినంద కిశోర్, యువ కథ నాయకుడు అక్కినేని అఖిల్ తో " లెనిన్ " చిత్రాన్ని అత్యంత ప్రభావవంతంగా తెరకెక్కించడం హర్షణీయమన్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఒక యువ దర్శకుడు టాలీవుడ్‌లో తన ప్రతిభతో నిలదొక్కుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చేకూరు జనార్దన్ చౌదరి, చేకూరు వెంకట ప్రసాద్, ధనంజయులు , దొరస్వామి చౌదరి, మాజీ ఎంపీపీ కేశవుల నాయుడు, కే నరసింహారెడ్డి, సోమశేఖర్ నాయుడు, జగదీష్ చౌదరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓటర్ల సర్వేను మరో మూడు నెలలు పొడిగించాలి!

**సిపిఐ చంద్రగిరి మండల కార్యదర్శి ఎన్ శ్రీరాములు స్పష్టీకరణ!**

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి



దేశవ్యాప్తంగా బూత్ లెవెల్ ఆఫీసర్లు ఓటర్ల సర్వే చేస్తున్న వివరాల సేకరణ ప్రక్రియ పై భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది ఓటర్ల సర్వే ముసుగులో నిజమైన ఓటర్లను పక్కదారి పట్టించే విధంగా దొంగ ఓట్లకు సహకరించే విధంగా ప్రస్తుత రాజకీయ పార్టీ ఉన్నదని మరో విధంగా ఈ ఓటర్స్ సర్వే ప్రక్రియలో అవకతవకులు జరుగుతున్నాయని నిజమైన ఓటరు ఓటు వేసి విధంగా లేదని రాజకీయ పార్టీలకు అనుకూలంగా మార్చుకుంటున్నారని ఎన్నికల అధికారులు రాజకీయ పార్టీకి అనుకూలంగా ప్రవర్తిస్తూ ఉన్నారని ఈ మధ్యకాలంలో ఐదు రాష్ట్రాల ఎన్నికల జరిగినప్పుడు అక్కడ లక్షలాది ఓటర్లు మాయమైనయని అదేవిధంగా ఈ జిల్లాలో జరగకుండా చూడాలని కమ్యూనిస్టు పార్టీగా ప్రశ్నిస్తున్నాం ఈ జిల్లాలో అలాంటి పరిస్థితి రాకుండా చూడాలని ఈనెల 14వ తేదీ సర్వే గడువు ముగుస్తున్న సందర్భంగా ఈ సర్వే గడువును మరో మూడు నెలల పాటు పెంచి నిజమైన ఓటర్ల కు ఓటు వేసే విధంగా ప్రభుత్వాధికారులు చూడాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఉద్యోగా లు కూలీ పని చేసేవారు తమ నివాస స్థానాల నుండి బయట ప్రాంతాలకు వెళ్లి తమ ఓటును సరిచేసుకునేందుకు వీలు కల్పించాలని అందుకోసం ఇప్పుడు జరుపుతున్న సర్వే మరో మూడు నెలలపాటు పొడిగించాలని డిమాండ్ చేశారు.

## తిరుపతి జిల్లాలో డ్రగ్స్ కలకలం

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట



డ్రగ్స్ కేసులో టిటిడి ఉద్యోగి అరెస్ట్ గోవిందరాజ స్వామి ఆలయం అర్చక భవన్ లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న రాహుల్ యాదవ్ అరెస్ట్. ఈనెల 10న రేణిగుంట పోలీసులు అరెస్ట్ చేసిన డ్రగ్స్ కేసులో 3 నిందితులు అరెస్ట్ వారి వద్ద నుంచి 3 లక్షలు విలువైన 63 గ్రాముల మెత్ స్వాధీనం చేసుకున్న పోలీసులు.ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులకు డ్రగ్స్ సరఫరా.అరెస్ట్ అయిన వారిలో టిటిడి ఉద్యోగి, ఇంజనీరింగ్ స్టూడెంట్ ఉండటం పై అనేక అనుమానాలు. టీటీడీ ఉద్యోగి రాహుల్ యాదవ్ అరెస్ట్ తో సన్నిహిత ఉద్యోగుల్లో ఆందోళన పోలీస్ విచారణలో డ్రగ్స్ సరఫరా, సేవిస్తున్న వారి గుట్టు లాగుతున్న పోలీసులు.డ్రగ్స్, గంజాయి సేవిస్తున్న వారికి బయో చెక్ టెస్ట్ లు నిర్వహిస్తున్న పోలీసులు.

## ఐడీఆర్ఎఫ్ నిధి నుంచి రూ.1 లక్ష చెక్కు అందజేత

ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు



చిత్తూరు జిల్లా సాయుధ దళం కార్యాలయంలో సోమవారం ఐడీఆర్ఎఫ్ నిధి నుంచి రూ.1 లక్షల చెక్కును బాధిత కుటుంబానికి జిల్లా ఎస్పీ తుషార్ డూడి అందజేశారు. చిత్తూరు జిల్లా గుడిపాల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ 11-06-2026న అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ ఎం.ఎస్. మురళి సతీమణి ఎం. రేఖకు జిల్లా సాయుధ దళం కార్యాలయంలోని ఎస్పీ ఛాంబర్‌లో ఐడీఆర్ఎఫ్ నిధి నుంచి రూ.1 లక్షల చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, బాధిత కుటుంబానికి పోలీసు శాఖ తరపున అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపారు. అలాగే మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అందించే అన్ని న్యాయమైన సౌకర్యాలు, ప్రయోజనాలు సకాలంలో అందేలా పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాన్ కేడర్ ఎస్పీ (అడ్మిన్) ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు, పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు ఉదయ కుమార్ పాల్గొన్నారు.

# మంగళం-2, పోస్టల్ కాలనీ , అవిలాల గ్రామ సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో ప్రతి ఒక్క ఓటరు భాగస్వామి కావాలి
- డోర్ టు డోర్ ఎన్యూమరేషన్ ప్రక్రియ రేపటితో పూర్తి
- పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపకల్పనే ప్రభుత్వ లక్ష్యం
- : జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్



ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్-2026) కార్యక్రమంలో ప్రతి అర్హ ఓటరు భాగస్వామ్యం కావాలని, భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, కచ్చితత్వంతో ఓటర్ల జాబితాను రూపొందించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా. ఎస్. వెంకటేశ్వర్ సూచించారు. సోమవారం చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని తిరుపతి అర్బన్, రూరల్ మండలాలలోని మంగళం-2 గ్రామ సచివాలయం, అవిలాల గ్రామ సచివాలయం,అలాగే తిరుపతి నియోజకవర్గ పరిధిలోని పోస్టల్ కాలనీ గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పురోగతి, ఇంటింటి ఎన్యూమరేషన్, ఫారాల సేకరణ, డిజిటలైజేషన్, (ఏ ఎస్ డి డి) జాబితాల తయారీ ప్రక్రియలను క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లా కలెక్టర్ బూత్ లెవల్ అధికారులు బూత్ లెవల్ ఏజెంట్లు తో సమావేశమై క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ఓటర్ల వివరాలను సక్రమంగా నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ 2026 కార్యక్రమంలో భాగంగా సందేహాలు వున్నా ప్రతి సచివాలయంలో ఓటర్లతో కలెక్టర్ గారు మాట్లాడి వారి సందేహాలకు పూర్తి స్థాయి లో వారికి ఫోన్ ద్వారా సందేహాలను నివృత్తి చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన డోర్ టు డోర్ ఎన్యూమరేషన్ ప్రక్రియ రేపటితో పూర్తవుతుందని తెలిపారు. ఇప్పటివరకు సేకరించిన వివరాలను వేగంగా డిజిటలైజేషన్ చేసి, నిర్దేశించిన గడువులోగా ఎన్నికల సంఘం పోర్టల్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. 2002 ఓటర్ల జాబితాతో లింకేజీ లేని వారి పేర్లు కూడా తొలగించబడవని, అవి జూలై 21న ప్రచురించే ముసాయిదా (డ్రాఫ్ట్) ఓటర్ల జాబితాలో పొందుపరుస్తామని తెలిపారు. అనంతరం సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేసి, భారత ఎన్నికల సంఘం సూచించిన 11 రకాల గుర్తింపు పత్రాలలో ఏదో ఒకటి సమర్పించే అవకాశం కల్పిస్తామని తెలిపారు. సమర్పించిన పత్రాల పరిశీలన అనంతరం వారి పేర్లను తుది ఓటర్ల జాబితాలో ఖరారు చేస్తామన్నారు. జూలై 21 నుంచి ఆగస్టు 20 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణకు అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ కాలంలో కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలనుకునే వారు ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, అదే విధంగా చిరునామా మార్పు, ఇతర వివరాల సవరణ కోసం ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. తిరుపతి, శ్రీకాళహస్తి, చంద్రగిరి వంటి ప్రాంతాల్లో ఉద్యోగ, ఉపాధి లేదా ఇతర కారణాలతో నివాసం మారిన వారు తమ ప్రస్తుత నివాస ప్రాంతంలో ఓటు నమోదు చేసుకునే అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అలాగే ఒకే కుటుంబ సభ్యులు వేర్వేరు పోలింగ్ స్టేషన్ల పరిధిలో నమోదై ఉంటే, వారందరినీ ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలోకి తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఒక వ్యక్తికి రెండు లేదా అంతకంటే ఎక్కువ చోట్ల ఓటు హక్కు ఉండటం చట్టరీత్యా నేరమని, అలాంటి వారు స్వచ్ఛందంగా తమ పరిధిలోని బీఎల్ఓను సంప్రదించి ఒక చోట ఓటును తొలగించుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు బూత్ లెవల్ అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని, ప్రజలు కూడా పూర్తి సహకారం అందించాలని కోరారు.ఎలాంటి తప్పులు, లోపాలు లేని పారదర్శకమైన, విశ్వసనీయమైన, ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందించడమే ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే(ఏ ఎస్ డి డి) జాబితాల తయారీకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మరణించిన ఓటర్లు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు, గుర్తించలేని వారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు నమోదైన వారిని నిబంధనలకు అనుగుణంగా గుర్తించి నమోదు చేయాలని తెలిపారు. అయితే అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తొలగించబడకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. బీఎల్ఓలు, అన్ని రాజకీయ పార్టీలకు చెందిన బీఎల్ఏలు సమన్వయంతో పనిచేస్తూ పారదర్శకతను పాటించాలని, ప్రతి వివరాన్ని క్షేత్రస్థాయిలో ధృవీకరించిన అనంతరమే నమోదు చేయాలని సూచించారు. ప్రజలు కూడా ఎన్నికల సిబ్బందికి సహకరించి అవసరమైన సమాచారాన్ని అందించాలని, ఓటర్ల జాబితా రూపకల్పనలో చురుకుగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎలాంటి తప్పులు, లోపాలు, ద్వంద్వ నమోదులు లేని పారదర్శకమైన, విశ్వసనీయమైన, ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందించడమే ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్, తిరుపతి మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ శారదా దేవి, తిరుపతి అర్బన్ తహసీల్దార్ సురేష్ బాబు, తిరుపతి రూరల్ తహసీల్దార్ జనార్దన్,స్థానిక ప్రజాప్రతినిధులు, బూత్ లెవల్ ఏజెంట్లు బూత్ లెవల్ అధికారులు ఎన్నికల సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భయంతో పాఠశాలకు వెళ్లకుండా హోటల్ సమీపంలో ఉన్న బాలికను 15 నిమిషాల్లో గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించిన పెనుమూరు పోలీసులు

ప్రజా భూమి ప్రతినిధి పెనమూరు



పిల్లల భద్రతే మా తొలి ప్రాధాన్యత -- ప్రతి నిమిషం విలువైనదే: పెనుమూరు ఎస్ఐ శ్రీనివాసులు. నిఘా కెమెరాల సహాయంతో వేగంగా స్పందించిన పోలీసు బృందాన్ని అభినందించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి.

వివరాలు: పెనుమూరు మండలం చార్వగానిపల్లి గ్రామానికి చెందిన 13 ఏళ్ల విద్యార్థిని సోమవారం ఉదయం పాఠశాల బస్సు తప్పిపోవడంతో, ఆమె పిన్ని గుర్తు తెలియని వ్యక్తి ద్విచక్ర వాహనంలో పెనుమూరుకు పంపించారు. అయితే పాఠశాలకు ఆలస్యంగా వెళితే ఉపాధ్యాయులు మందలిస్తారని, ఇంటికి తిరిగి వెళితే తల్లిదండ్రులు కోప్పడతారనే భయంతో బాలిక పెనుమూరులోని రెడ్డెమ్మ హోటల్ సమీపంలో ఒంటరిగా కూర్చుంది. ఉదయం సుమారు 10:30 గంటలకు విద్యార్థిని పాఠశాలకు రాలేదని యాజమాన్యం తల్లిదండ్రులకు సమాచారం అందించింది. వెంటనే వారు ఉదయం 10:45 గంటలకు పెనుమూరు పోలీస్ స్టేషన్‌లో మౌఖికంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే పెనుమూరు పోలీసులు అత్యంత వేగంగా స్పందించి పరిసర ప్రాంతాల్లోని నిఘా కెమెరాల దృశ్యాలను పరిశీలించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి కేవలం 15 నిమిషాల్లోనే, ఉదయం 11:00 గంటలకు బాలికను గుర్తించి సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ తుషార్ డూడి స్పందిస్తూ, ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి నిఘా కెమెరాల సహాయంతో బాలికను కేవలం 15 నిమిషాల్లో గుర్తించి సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించిన పెనుమూరు ఎస్ఐ శ్రీనివాసులు, పోలీసు సిబ్బందిని అభినందించారు. ఎస్పీ మాట్లాడుతూ, పిల్లల భద్రత పోలీసు శాఖకు అత్యంత ప్రాధాన్యమైన బాధ్యత అని తెలిపారు. చిన్నారులకు సంబంధించిన ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, ముఖ్యంగా నిఘా కెమెరాల వినియోగంతో కనిపించని వ్యక్తులను వేగంగా గుర్తించడం సాధ్యమవుతోందన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ ఘటన నిఘా కెమెరాలు నేరాల నియంత్రణలోనే కాకుండా కనిపించని వ్యక్తులను గుర్తించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నాయని మరోసారి నిరూపించిందని ఎస్పీ పేర్కొన్నారు.

తల్లిదండ్రులకు సూచనలు:

- పాఠశాల బస్సు తప్పినా లేదా ఇతర అత్యవసర పరిస్థితులు ఏర్పడినా పిల్లలను గుర్తు తెలియని వ్యక్తులతో పంపవద్దు. - పిల్లలకు తల్లిదండ్రుల ఫోన్ నంబర్లు, ఇంటి చిరునామా తప్పనిసరిగా గుర్తుండేలా చేయాలి. - ఏదైనా సమస్య ఎదురైనప్పుడు భయపడకుండా వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు తెలియజేయాలని పిల్లలకు అవగాహన కల్పించాలి.

ప్రజలకు విజ్ఞప్తి: పట్టణాలు, గ్రామాలు, విద్యాసంస్థలు, ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన నిఘా కెమెరాలు ప్రజల భద్రతకు రక్షణ కవచంగా పనిచేస్తున్నాయి. ప్రతి ఒక్కరూ తమ పరిసర ప్రాంతాల్లో నిఘా కెమెరాల ఏర్పాటుకు సహకరించి, పోలీసు శాఖ నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో భాగస్వాములు కావాలని చిత్తూరు జిల్లా పోలీసు శాఖ విజ్ఞప్తి చేస్తోంది.

## మాస శివరాత్రి -- ప్రదోషం -- ఆరుద్ర నక్షత్ర మహా యోగంలో విశిష్ట సైకత లింగార్చన

**- విశేష పూజలు చేసిన పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ**

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రాపురం



మాస శివరాత్రి, ప్రదోష కాలం మరియు పరమ శివునికి అత్యంత ప్రీతికరమైన ఆరుద్ర నక్షత్రం ఒకే రోజున కలిసివచ్చిన ఈ మహా పుణ్య సందర్భంలో, జగత్‌కల్యాణం, సకాల వర్షాలు, ప్రకృతి సమతుల్యత, ధర్మ పరిరక్షణ, సమస్త జీవరాశుల శ్రేయస్సు మరియు లోకమంతా సుభిక్షంగా ఉండాలని సంకల్పించి ఏకవీర ఫౌండేషన్ వ్యవస్థాపకులు పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ ఆధ్వర్యంలో నెల్లూరు సమీప సముద్ర తీరంలో అత్యంత వైభవంగా పరమేశ్వరుని ఆరాధన నిర్వహించబడింది. సముద్ర దేవునికి నమస్కరించి, వేదమంత్రాల నడుమ పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీతో పాటు భక్తులు పవిత్ర సముద్ర స్నానం ఆచరించారు. అనంతరం సముద్ర తీరంలోని పవిత్ర ఇసుకతో స్వయంగా సైకత శివలింగాన్ని ప్రతిష్ఠించి, శివపంచాక్షరీ మంత్రోచ్చారణల మధ్య మహాదేవునికి విశేష పూజలు సమర్పించారు. సుగంధభరితమైన పుష్పాలు, పవిత్ర బిల్వదళాలు, అభిషేక ద్రవ్యాలు, ధూప, దీప, నైవేద్యాలతో పరమశివునికి భక్తిశ్రద్ధలతో ఆరాధన నిర్వహించి, అనంతరం మహామంగళహారతి సమర్పించారు. సముద్ర అలల నాదం, శివనామ స్మరణ, వేదఘోషలతో ఆ పవిత్ర తీరం కైలాస వాతావరణాన్ని తలపించింది. భక్తులు "ఓం నమః శివాయ" అనే పంచాక్షరీ మహామంత్రాన్ని భక్తిపూర్వకంగా జపిస్తూ శివానుగ్రహాన్ని కోరారు. ఈ సందర్భంగా పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ మాట్లాడుతూ, ప్రకృతియే పరమశివుని స్వరూపమని, ప్రకృతిని రక్షించడం అంటే పరమేశ్వరుని ఆరాధించడమేనని పేర్కొన్నారు. మానవుడు ప్రకృతితో సామరస్యంగా జీవించినప్పుడే లోకంలో శాంతి, సుభిక్షం, ఆధ్యాత్మిక వికాసం నెలకొంటాయని సందేశమిచ్చారు. మాస శివరాత్రి, ప్రదోషం, ఆరుద్ర నక్షత్రం ఒకే రోజున సంభవించిన ఈ మహా యోగంలో చేసిన శివారాధన ఫలితంగా ప్రపంచమంతటా శాంతి నెలకొనాలని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, గోమాతలు, వన్యప్రాణులు, వృక్షాలు, నదులు, సముద్రాలు తమ సహజ వైభవంతో కళకళలాడాలని, ప్రతి ఇంటా ఆరోగ్యం, ఐశ్వర్యం, ఆనందం వెల్లివిరియాలని భక్తులందరూ పరమశివుని ప్రార్థించారు.

## పట్టపగలే మహిళపై కత్తితో దాడి.. నగదు లావాదేవీలే కారణమా?

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



తిరుపతి నగరంలోని ముత్యాలరెడ్డిపల్లి పంచాయతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా సోమవారం పట్టపగలే ఓ మహిళపై కత్తితో దాడి జరగడం కలకలం రేపింది. వైకుంఠపురంలో నివాసముంటున్న హిమబిందు ఆటోలో ప్రయాణిస్తుండగా ఓ కారు అడ్డగించింది. అనంతరం కారులో నుంచి దిగిన ఓ వ్యక్తి ఆమెపై కత్తితో దాడి చేశాడు. తనను రక్షించుకునే ప్రయత్నంలో హిమబిందు రెండు చేతులతో కత్తి దాడిని అడ్డుకుని, ఆటో నుంచి దిగి సమీపంలోని బిర్యానీ హోటల్‌లోకి పరుగెత్తుతూ "కాపాడండి" అంటూ అరవడంతో స్థానికులు వెంటనే స్పందించారు. స్థానికులు ఆమెను రక్షించి తొలుత ముత్యాలరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం రుయా ఆసుపత్రికి తరలించారు. హిమబిందు భర్త మహమ్మద్ షరీఫ్ విదేశాల్లో ఉండగా, ఆమె ఇద్దరు పిల్లలతో కలిసి వైకుంఠపురంలో నివాసముంటున్నట్లు సమాచారం. సమాచారం అందుకున్న ఎస్వీ యూనివర్సిటీ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. నగదు లావాదేవీలకు సంబంధించిన వివాదాల కారణంగానే ఈ హత్యాయత్నం జరిగినట్లు ప్రాథమిక సమాచారం వెల్లడైంది. రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని ఎస్వీ యూనివర్సిటీ సీఐ నరేష్ పరామర్శించి వివరాలు సేకరిస్తున్నారు. కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## రాత్రిళ్లు కోటలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా!

**వీకెండ్స్‌లో లైసెన్స్ లేకుండా వాహనాలు.**

ప్రజా భూమి ప్రతినిధి కోట.



నెల్లూరుజిల్లా కోట ప్రాంతంలో గత నాలుగు రోజులుగా అక్రమంగా సాగుతున్న మట్టి తవ్వకాలు సెలవు దినాల్లో మితిమీరిపోతున్నాయి. ఏ విధమైన అధికారిక పత్రాలు కానీ, మైనింగ్ శాఖ గుర్తింపు కానీ లేకుండానే అపారమైన సహజ సంపదను కొల్లగొడుతూ చట్టాలను అపహాస్యం చేస్తున్నారు. శని, ఆదివారాలు తనిఖీలు ఉండవనే ధైర్యంతో రాత్రి పగలు తేడా లేకుండా లెక్కలేనన్ని ట్రాక్టర్లలో మితిమీరిన బరువును లోడ్ చేసుకుని రహదారులపైకి వచ్చేస్తున్నారు. జనావాసాలు, కూడళ్ల గుండా రాత్రివేళల్లో రయ్ రయ్ అంటూ మితిమీరిన వేగంతో దూసుకుపోతున్న ఈ వాహనాల శబ్దాలకు, వాటి వేగానికి బాటసారులు, ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. అత్యంత నిర్లక్ష్యంగా సాగుతున్న ఈ రవాణా తీరు వల్ల ఏ నిమిషంలో ఎవరి ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందోనని స్థానికులు ప్రతిక్షణం భయంతో గడుపుతున్నారు. నిబంధనలను కాలరాస్తూ పౌరుల భద్రతను ప్రమాదంలో పడేస్తున్న ఈ దందాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వ యంత్రాంగం రంగంలోకి దిగి తనిఖీలు చేపట్టాలని కోట మండల ప్రజలు కోరుతున్నారు.

# ఎస్.ఐ.ఆర్ సర్వేను గడువులోగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్. డాక్టర్ వెంకటేశ్వర్.

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెంకటేశ్వర్ సూచించారు. సోమవారం రేణిగుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించిన ఆయన, సర్వే పురోగతిని సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, ఇంటింటి సర్వే నిర్వహణ, దరఖాస్తుల స్వీకరణ, నమోదు ప్రక్రియ, అవసరమైన పత్రాల పరిశీలన వంటి అంశాలను స్వయంగా పరిశీలించారు. అనంతరం రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు), బూత్ లెవల్ అధికారులు, పంచాయతీ సిబ్బందితో సమావేశమై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈరోజు ఉదయం కలెక్టరేట్‌లో నిర్వహించాల్సిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని అత్యవసరంగా వాయిదా వేసి, ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించేందుకు రేణిగుంటకు వచ్చినట్లు తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా సర్వే ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని అధికారులకు స్పష్టం చేశారు. జూలై 14వ తేదీలోపు ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ సర్వేను పూర్తిచేసి, నివేదికను సమర్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే విధంగా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ ఓట్లతనిఖీ కార్యక్రమం లో,రెవెన్యూ, ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, ఎం ఆర్ వో శ్రావణ్ కుమార్, ఈవో రమేష్,పంచాయతీ, ఎన్నికల శాఖల అధికారులు, బూత్ లెవల్ అధికారులు, పట్టణ అధ్యక్షుడు మా భాష, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ పుష్ప నాథన్, వైఎస్ఆర్పి అధ్యక్షుడుప్రభాకర్, భాస్కర్ యాదవ్, రమణ,గౌస్ బాషా, జనసేన ఆకుల భాగ్యలక్ష్మి,,గ్రామ సచివాలయ సిబ్బంది, వివిధ పార్టీ రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదు: ఫ్యాప్టో నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



ఉపాధ్యాయుల గొంతుక ఒక్కటైంది.. హక్కుల సాధన కోసం తిరుపతిలో భారీ ఉద్యమం. సమస్యలపై సమరభేరి.. జూలై 14న తిరుపతిలో ఉద్యోగుల మహా ప్రదర్శన.పీఆర్సీ కోసం పిలుపు.. పెండింగ్ డీఏల విడుదల కోసం పోరుబాట.బోధించే చేతులు ఇప్పుడు హక్కుల కోసం ఉద్యమ బాట పట్టాయి.నాయుడుపేట జనరల్ స్కూల్ వేదికగా ఉద్యోగ, ఉపాధ్యాయ,కార్మిక,పెన్షనర్ల అపరిష్కృత సమస్యల పరిష్కారానికి చేపట్టనున్న ధర్నా కార్యక్రమంపై ఆదివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఫ్యాప్టో తిరుపతి జిల్లా నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి వివిధ మండలాల ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా 12వ పీఆర్సీని తక్షణమే అమలు చేయాలని, 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు ఇబ్బందిగా మారిన టెట్ నిబంధనలను విద్యా హక్కు చట్ట సవరణ ద్వారా తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి న్యాయం చేయాలని నాయకులు పేర్కొన్నారు. ఈ డిమాండ్ల సాధన కోసం జూలై 14న తిరుపతి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ర్యాలీ, పికెటింగ్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఉద్యోగి, ఉపాధ్యాయుడు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను చాటాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం శాంతియుత ఉద్యమాల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో బీటీఏ రాష్ట్ర నాయకులు రఘునాథ్ చక్రవర్తి, పేర్నాటి రామకృష్ణ, ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ దక్కిలి సిద్ధయ్య పాల్గొన్నారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బాల సుబ్రమణ్యం, మురళి, వేణు, మోషే, అంకయ్య, రవీంద్ర తదితర నాయకులు హాజరయ్యారు. ఏపీటీఎఫ్ 1938 నాయకులు కేఎల్ఎన్ రాజు, బీటీఏ నాయుడుపేట సుబ్రమణ్యం కూడా సమావేశంలో పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు. ఉద్యోగుల హక్కుల సాధన కోసం చేపడుతున్న ఈ ఉద్యమానికి అన్ని వర్గాల ఉద్యోగులు సహకరించాలని నాయకులు కోరారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జరగనున్న తిరుపతి నిరసన కార్యక్రమం విజయవంతం చేయడమే లక్ష్యంగా సమావేశం ముగిసింది.

## గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రెడ్డి వారి గురవారెడ్డికి గ్రామస్తులు వినతి పత్రం

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.



సోమవారం ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామంలో గ్రంథాలయాలకు సంబంధించి బి డి సి సెంటర్ ఏర్పాటు చేయాల్సిందిగా ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రెడ్డి వారి గురువారెడ్డికి వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు. బండారుపల్లి గ్రామం మండలంలోని పెద్ద గ్రామం సుమారు 3500 మంది జనాభా కలిగినటువంటి గ్రామం విద్యార్థులు



పెద్ద ఎత్తున ఈ గ్రామంలో ఉన్నారు మరి గ్రామంలో సమాచారం తెలిసే నిమిత్తం మా గ్రామానికి గ్రంథాలయాల సంబంధించినటువంటి బుక్ డిపాజిట్ సెంటర్ (పుస్తక నిక్షిప్త కేంద్రం) జిల్లా గ్రంథాలయ సంస్థ ద్వారా ఏర్పాటు చేయాల్సిందిగా ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రెడ్డి వారి గురవారెడ్డి నీ కలిసి వినతి పత్రాన్ని అందజేశారు ఆ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ సారథ్యంలో గ్రంథాలయాలని గ్రామీణ స్థాయిలో కూడా పటిష్టపరిచి గ్రామీణ స్థాయిలో ఉన్నటువంటి ప్రజలకు విద్యార్థులకు సమాచారాన్ని అందజేసి గ్రంథాలయాల ద్వారా మేధాశక్తిని పెంచాలని లక్ష్యముతో పని చేసేటటువంటి ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అన్నారు దానిలో భాగంగా ఈ యొక్క పుస్తక నిక్షిప్త కేంద్రాలను ఉమ్మడి జిల్లాలో 102 కేంద్రాలు ఉన్నాయి ప్రతి నియోజకవర్గంలో మండల కేంద్ర శాఖ గ్రంథాలయాలకు దూరంగా ఉన్నటువంటి గ్రామాలు ఎంపిక చేసి ఈ యొక్క సెంటర్స్ ఏర్పాటు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తా ఉందనే ఉద్దేశాన్ని వారు తెలియపరుస్తూ అత్యంత తొందరలో బండారుపల్లి గ్రామంలో కూడా ప్రజలకు విద్యార్థులకు పుస్తక నిక్షిప్త కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని గ్రామస్తులకు చైర్మన్ హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివశంకర్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం యాదవ్ గ్రామస్తులు నాగ మునిశెట్టి శంకర్ రెడ్డి మాధవరెడ్డి ముని కృష్ణారెడ్డి రాజు మబ్బురామ్ రెడ్డి రవిచంద్ర సురేంద్ర చెంచుమున్ రెడ్డి బాలకృష్ణ మీనా కుమార్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

# గోపాలకృష్ణపురం లో తాగునీరు , గృహ వినియోగ నీటి సమస్య

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.



క్షేత్రస్థాయి పరిశీలన – అధికారులతో చర్చ –శాశ్వత పరిష్కారానికి తగిన సూచనలు చేసిన జనసేన నాయకులు, దండి నరేంద్ర.
గోపాలకృష్ణ పురం (చెరుకులపాడు) । ఉడమలపాడు పంచాయతీ । శ్రీకాళహస్తి నియోజకవర్గం । జనసేన పార్టీ
సమస్య: ఉడమలపాడు పంచాయతీ పరిధి లోని గోపాలకృష్ణపురం (చెరుకు లపాడు) గ్రామంలో గత వారం రోజులుగా తాగునీరు మరియు గృహ అవసరాలకు నీటి సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రధాన బోర్‌వెల్ మోటార్ సాంకేతిక లోపం కారణంగా పనిచేయకపోవడంతో, గ్రామమంతా ఒకే మాన్యువల్ బోర్ పై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో గ్రామస్తులు నీటి కోసం గంటల తరబడి నిరీక్షిస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
ఈ సమస్య కారణంగా సుమారు 120 కుటుంబాలకు చెందిన 400 మంది ప్రజలు, అందులో దాదాపు 50-60 మంది చిన్నారులు ఉన్నారు.
క్షేత్రస్థాయి పరిశీలన: స్థానిక జనసేన నాయకులు సుబ్రహ్మణ్యం ద్వారా సమాచారం అందుకున్న వెంటనే గ్రామాన్ని సందర్శించి, గ్రామస్తులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నాను.
ఈ సందర్భంగా: రెండు బోర్‌వెల్‌లను పరిశీలించడం జరిగింది. ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్‌ను తనిఖీ చేయడం జరిగింది.
నీటి సరఫరాలో ఉన్న సాంకేతిక సమస్యలను పరిశీలించడం జరిగింది. గ్రామస్తులతో విస్తృతంగా చర్చించి సమస్య తీవ్రతను పూర్తిగా అవగాహన చేసుకున్నాను.
ప్రభుత్వ అధికారులతో చర్చ: సంబంధిత ప్రభుత్వ అధికారులతో మాట్లాడగా, వారు సానుకూలంగా స్పందించి గరిష్ఠంగా 7 రోజుల్లో సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.
సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం కోసం క్రింది సూచనలు చేయడం జరిగింది:
దెబ్బతిన్న బోర్‌వెల్ మోటార్‌ను మరమ్మతు చేసి తిరిగి వినియోగంలోకి తీసుకురావాలి.
రెండో బోర్‌వెల్‌లో అవసరమైన అదనపు పైపులను భూగర్భంలో అమర్చి, నీటి ప్రవాహాన్ని పూర్తిస్థాయిలో పరీక్షించాలి.
రెండు బోర్‌వెల్‌లు సక్రమంగా పనిచేసిన అనంతరం వాటిని ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్‌కు అనుసంధానం చేయాలి.
ఈ చర్యల ద్వారా :
వాటర్ ట్యాంక్ వేగంగా నిండుతుంది.
గ్రామానికి నిరంతర తాగునీరు మరియు గృహ వినియోగ నీటి సరఫరా అందుబాటులో ఉంటుంది.
భవిష్యత్తులో నీటి కొరత సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది.
గ్రామంలోని 120 కుటుంబాలకు తగినంత నీరు అందేలా వ్యవస్థ బలోపేతం అవుతుంది.
ఫలితం: సంబంధిత అధికారుల వేగవంతమైన స్పందనతో పాటు సూచించిన చర్యలు అమలులోకి వస్తే, గోపాలకృష్ణపురం గ్రామంలోని తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. ప్రజలకు మెరుగైన జీవన సౌకర్యాలు అందడమే కాకుండా, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎన్డీఏ ప్రభుత్వం మరియు జనసేన పార్టీపై గ్రామస్తుల్లో మరింత విశ్వాసం పెరుగుతుందని ఆశిస్తున్నాను.

# అరుదైన శైవ యోగంతో యోగిమల్లవరం శివాలయంలో భక్తుల సందడి

**-మాస శివరాత్రి -- ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు**
**-పరాశరేశ్వర స్వామిని దర్శించుకుని,భక్తుల సేవలపై చైర్మన్ ను అభినందించిన బీజేపీ. పుష్ప రెడ్డి**

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి రూరల్,



మాస శివరాత్రి, ఆరుద్ర నక్షత్రం, సోమవారం ఒకేరోజు కలిసి రావడంతో యోగిమల్లవరం శ్రీ పరాశరేశ్వర స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అరుదైన శైవ పర్వదినాన్ని పురస్కరించుకుని తెల్లవారుజాము నుంచే ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పెద్ద సంఖ్యలో మహిళలు దీపాలు వెలిగించి స్వామిని దర్శించుకున్నారు. 100 ఏళ్లకొకసారి వచ్చే ఈ అరుదైన రోజున, పండితులు తెలిపిన ప్రకారం జూలై 13న ఏర్పడిన ఈ విశిష్ట శైవ యోగంలో పరమేశ్వరుడిని భక్తిశ్రద్ధల తో ఆరాధిస్తే విశేష పుణ్యఫలితాలు లభిస్తాయని, పాప విమోచనం కలిగి ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖసంతోషాలు సిద్ధిస్తాయని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా శివాల యాలు భక్తులతో కిక్కిరిశాయి. ఈ నేపథ్యంలో తిరుచానూరు పంచాయతీ పరిధిలోని యోగి మల్లవరం శ్రీ పరాశరేశ్వర స్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ నీలకంఠం




పర్యవేక్షణలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక దర్శన ఏర్పాట్లు, తీర్థప్రసాదాల పంపిణీ, ఇతర సౌకర్యాలను కల్పించారు. ఈ సందర్భంగా బీజేపీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు, శ్రీ విజయ గణపతి ఆలయ ధర్మకర్త యం. పుష్ప రెడ్డి కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. "మహిమాన్వితమైన ఈ పురాతన పరాశరేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకోవడం ఎంతో భాగ్యంగా భావిస్తున్నామని తెలిపారు. భక్తులకు మెరుగైన సేవలు అందిస్తూ, ఆలయ నిర్వహణను సమర్థవంతంగా చేపడుతున్న ఆలయ చైర్మన్ నీలకంఠం అభినందనీయులు" అని ,స్వామి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.

# ప్రజల సమస్యలకు పరిష్కార వేదికగా "పబ్లిక్ గ్రీవిన్స్ రిడ్రెస్సల్

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి.

## 64 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్.పి తుషార్ డూడి,



ప్రజా భూమి ప్రతినిధి, చిత్తూరు

ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్.పి తుషార్ డూడి, ఐపీఎస్ ఆదేశించారు. "ప్రజలు తమ సమస్యలపై న్యాయం పొందేలా నిబద్ధతతో పని చేయాలి". జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, నేరుగా ఎస్.పిని, నాన్-కేడెర్ ఎస్పీ రాజశేఖర్ రాజు ని, అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ ఎస్. షాను మరియు చిత్తూరు జె.వెంకటనారాయణ గారిని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. "ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే మా లక్ష్యం" అన్నారు. ఈ ఫిర్యాదులపై తక్షణ చర్య తీసుకొని ప్రజలు న్యాయం పొందేలా చూడాలని సంబంధిత



పోలీసు అధికారులను ఆదేశించారు. పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించాల్సిన బాధ్యత ఉంది,"లి అని ఎస్.పి మరోసారి గుర్తు చేశారు.

64 ఫిర్యాదులు అందాయి, వాటి వివరాలు...

ద్విచక్రవాహన దొంగతనం - 1, చీటింగ్ -- 1, ఇంటి తగాదాలు -- 6, దొంగతనం - 2, వేధింపులు - 6, ఇంటి తగాదాలు - 1, భూ తగాదాలు -- 18, డబ్బు తగాదాలు -- 10, చిన్న గొడవలు -- 3, పోలీసు సేవలు -- 8, ఆస్తి తగాదాలు -- 8.

# నాయుడుపేటకు మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి.. పీవీ కుమార్ రెడ్డి కుటుంబానికి పరామర్శ!

ప్రజా ప్రతినిధి నాయుడుపేట.



మాజీ కేంద్రమంత్రి, ప్రస్తుత టీటీడీ బోర్డు మెంబర్ పనబాక లక్ష్మి మరికొద్ది సేపట్లో నాయుడుపేట పట్టణానికి చేరుకోనున్నారు. ప్రముఖ నాయకులు పీవీ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు ఆమె విచ్చేస్తున్నారు.తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, స్థానికలు తో కలిసి ఆమె నేరుగా నాయుడుపేటలోని ఎస్ వి టి హాల్ వద్దకు చేరుకుని, కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులను కలిసి వారిని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేయనున్నారు. పనబాక లక్ష్మి రాకను పురస్కరించుకుని కూటమి శ్రేణులు, టిడిపి ముఖ్య నాయకులు ఇప్పటికే ఎస్ వి టి హాల్ వద్దకు చేరుకుంటున్నారు.

# తిరుపతి ఎయిర్‌పోర్ట్ టర్న్స్ పింక్' ఆధ్వర్యంలో మహిళల పై అవగాహన కార్యక్రమం

## ముఖ్య అతిథిగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి



ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, కల్యాణమయి మరియు ఇండియా టర్న్స్ పింక్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో నిర్వహించిన "తిరుపతి ఎయిర్‌పోర్ట్ టర్న్స్ పింక్" కార్యక్రమానికి తుడా చైర్మన్, టీటీడీ ఎక్స్-ఆఫీషియో సభ్యుడు, టీడీపీ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి శ్రీమతి జ్యోత్స్న తిరుణ, తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయ డైరెక్టర్ డాక్టర్ భూమినాథన్, వైద్య నిపుణులు, మహిళా ప్రతినిధులు, అధికారులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. మహిళల్లో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించడం, ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తించడం, అలాగే ఉచిత బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలను అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ, మహిళల ఆరోగ్య పరిరక్షణ ప్రతి



కుటుంబం, సమాజం మరియు ప్రభుత్వ ఉమ్మడి బాధ్యత అని పేర్కొన్నారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు మహిళల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించి, ప్రాణాంతక వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స పొందేందుకు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, మహిళా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# సర్ ను సద్వినియోగం చేసుకోండి

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.



శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్ ) కార్యక్రమం లో కాంగ్రెస్ నేతలు పాల్గొని, సర్ అవశ్యకతను ప్రజలుకు తెలియజేసి, గడువులోగా ఎన్యూమరేషన్ పత్రాలను సమర్పించాలని,సబ్మిట్ అయిందో లేదో తెలుసుకోవాలని, బి ఎల్ ఓ సుమారుగా మూడు సార్లు వస్తారని రాకపోతే సంబంధిత అధికారులుకు తెలియజేసి నమోదు చేసుకోవాలని, సర్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ కరీముల్లా, శ్రీకాళహస్తి మండలం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగూర్,నాగరాజు మహేష్ అరుణ్ చరణ్ సారథి తదితరులు పాల్గొన్నారు.

# నాయుడుపేట ఆర్టీసీ బస్టాండ్‌లో ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు రోటరీ ముందడుగు
'బెస్ట్ రన్నర్స్ యూఎస్ఏ' ఆర్థిక సహాయంతో రూ. 2.50 లక్షల వ్యయంతో ఏర్పాటు.
డిపో మేనేజర్ కళ విన్నపానికి స్పందించి ప్లాంట్ మంజూరు!

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట.



నాయుడుపేట ఆర్టీసీ బస్టాండ్‌కు వచ్చే వేలాది మంది ప్రయాణికులకు సురక్షిత తాగునీరు అందించేందుకు ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. బెస్ట్ రన్నర్స్ యూఎస్ఏ ఆర్థిక సహాయంతో నాయుడుపేట రోటరీ క్లబ్ రూ 2 50 లక్షల వ్యయంతో ఈ ప్లాంట్ నిర్మించింది. సోమవారం బస్టాండ్ ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో రోటరీ నాయకులు ఆర్టీసీ అధికారులు రిబ్బన్ కట్ చేసి ప్లాంట్ ప్రారంభించారు. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగురయ్య మాట్లాడుతూ సూళ్లూరుపేట డిపో మేనేజర్ కళ అభ్యర్థన మేరకు ఈ ప్లాంట్ వేగంగా ఏర్పాటు చేశామన్నారు. ప్లాంట్ నిర్వహణ బాధ్యత డిపో మేనేజర్ చూసుకోవాలని ప్రయాణికులకు నిరంతరం ప్యూర్ వాటర్ అందేలా పర్యవేక్షించాలని సూచించారు. భవిష్యత్తులోనూ ఆర్టీసీ అభివృద్ధికి ప్రయాణికుల సౌకర్యార్థం మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. డిఎం కళ మాట్లాడుతూ విన్నపాన్ని స్వీకరించి ప్లాంట్ ఇచ్చిన బెస్ట్ రన్నర్స్ యూఎస్ఏ కు రోటరీ క్లబ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ పి కేశవరెడ్డి పిడిజి మునిగిరేష్ డిజిఎన్ మాధవరెడ్డి అసిస్టెంట్ గవర్నర్ జయరాజగోపాల్ సెక్రటరీ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.గూడూరు కోట సూళ్లూరుపేట కావలి రోటరీ క్లబ్ ప్రతినిధులు ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులు హాజరయ్యారు.

# ప్రత్యేక ఓటరు జాబితాలి సవరణపై సమీక్ష అధికారుల సమావేశం

**సమీక్షలో పాల్గొన్న టిడిపి లీడర్ సల్మాన్ రాజ్**
**బీజేపీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు యం. పుష్ప రెడ్డి**

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి రూరల్




ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్--2026) కార్యక్రమంలో భాగంగా తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు మరియు యోగిమల్లవరం సచివాలయంలో సోమవారం బీఎల్‌వోలు బీఎల్ఏలు , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా,అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు, జాబితాలోని లోపాలను సరిదిద్దేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఎల్‌వోలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో చర్చించారు. ఈ సమీక్ష సమావేశంలో బీజేపీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు యం. పుష్ప రెడ్డి అధికారులతో ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో పాల్గొన్నారు.

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

మంగళవారం 14 జూలై 2026


# ఐఎఫ్టియు జిల్లా 3వ మహాసభను జయప్రదం చేయండి

## - జిల్లా గౌరవ అధ్యక్షులు డిపి. పోలయ్య కార్మిక వర్గానికి పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

ఐఎఫ్టియు జిల్లా 3వ మహాసభను జూలై 15న గూడూరులో రిటైర్డ్ అధికారుల భవనంలో జరుగుతుందని ఆ మహాసభకు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ,. రామకృష్ణ లు పాల్గొంటారు అని జిల్లా గౌరవ అధ్యక్షులు డీపీ. పోలయ్య తెలిపారు.కావున జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు పాల్గొని ఆ సభను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి ఆయన పిలుపుని చ్చారు. సోమవారం గూడూరు లో రిటైర్డ్ అధికార భవనంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఆ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు ఇూ పోలయ్య మాట్లాడుతూ దేశ సంపదను సృష్టించే కార్మికుల హక్కులను కాలరాస్తూ, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల



కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్స్ కార్మిక వ్యతిరేకమైనవని, వాటిని వెంటనే రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కార్మికులు దశాబ్దాల పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను ఈ కోడ్స్ ద్వారా హరించే కుట్ర జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరుస్తూ, కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ విధానాలను ప్రోత్సహించడం వల్ల లక్షలాది మంది కార్మికులు ఉద్యోగ భద్రత కోల్పోతున్నారని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు లేకపోవడం, కనీస వేతన చట్టాలు అమలు కాకపోవడం, కార్మిక సంక్షేమ చట్టాలను యాజమాన్యాలు ఉల్లంఘిస్తున్నప్పటికీ ప్రభుత్వాలు చూసీ చూడనట్లు వ్యవహరించడం దురదృష్టకరమన్నారు. దేశవ్యాప్తంగా "సమాన పనికి సమాన వేతనం" సూత్రాన్ని అమలు చేయాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, అసంఘటిత రంగ కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్, పెన్షన్, సామాజిక భద్రతా పథకాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులపై జరుగుతున్న దోపిడీని అరికట్టేందుకు ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.కార్మికోద్యమాన్ని బలోపేతం చేసేందు, సమస్యలపై పోరాడేందు అవసరమైన నాయకత్వాన్ని రూపొందించుటకు జిల్లా 3వ మహాసభలను జూలై 15న గుడూరు, (కామ్రేడ్ రాగన్న హాలు) రిటైర్డు ఉద్యోగుల భవనము నందు నిర్వహించుకుంటుంది. ఈ సభలకు కార్మికులు హాజరై జయప్రదం చేయాలని కార్మికలోకానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చెంగళరావు, జిల్లా అధ్యక్షా కార్యదర్శులు నవకోటి. అనీల్ నాయకులు, రత్నయ్య పాల్గొనారు.

# శ్రీ భవాని జలకంటేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు

## -శివనామస్మరణతో మారుమోగిన ఆలయం

ప్రజా భూమి ప్రతినిధి
రామచంద్రపురం



దేవదేవుడు కైలాసనాధుడు ,మహాశివుని జన్మ నక్షత్రమైన ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకొని రామచంద్రాపురం మండలంలో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచి భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం రాయల చెరువు కట్ట దిగును ఉన్న శ్రీ భవాని జలకన్టేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం జన్మ నక్షత్రమైన ఆరుద్ర నక్షత్రం,మాస శివరాత్రి పురస్కరించుకుని స్వామివారి దర్శ నానికి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి పాలు పెరుగు వెన్న నెయ్యి తేనె వివిధ రకాల సుగంధ ద్రవ్యములతో పంచామృత అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి వారిని సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం భాగ్యం కల్పించారు. స్వామి వారి జన్మ నక్షత్రం ఆరుద్ర నక్షత్రం, ప్రదోషం, మాస శివరాత్రి అత్యంత పవిత్రమైన రోజు సోమవారం కావడం ఇంతటి మహిమాన్విత రోజున ఎవరైతే స్వామివారిని దర్శించుకుంటారో సకల పాపాలు తొలగితాయి భక్తుల విశ్వాసం. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ నిర్వహకులు తీర్థప్రసాదాలను అందించారు.

# ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్యం

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బాలకృష్ణ నాయక్

ప్రజా భూమి ప్రతినిధి
రామచంద్రపురం



ప్రభుత్వ వైద్యశాలలో నిపుణులైన వైద్యులచే మెరుగైన వైద్యం అందుతుందని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి బాలకృష్ణ నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని రాయలచెరువు గ్రామంలో ఏపీ బీసీ సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. బిసి ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు 71వ జన్మదినాన్ని పురస్కరించుకొని వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షులు పొట్టేళ్ల గిరిధర్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వైద్య శిబిరాన్ని పర్యవేక్షించి వైద్యులకు పలు సూచనలు సలహాలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ వైద్యులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు లోకయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు జ్యోతి, కార్యనిర్వాక కార్యదర్శి నాగేంద్ర, బీసీ నాయకులు మాదాసు మురగయ్య, మాదాసు మాధవయ్య, నాదముని యాదవ్, రాచపల్లి వెంకటముని, వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన ఇంటి నివేశన స్థలాలను సద్వినియోగం చేసుకోండి ఎమ్మెల్యే సునీల్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



పేద ప్రజలకు ఇచ్చిన నివేశ స్థలాలను అమ్ముకుని మరల పట్టాలు కావాలని వస్తే ఇచ్చేది లేదని పేద ప్రజల నివేశస్థలాలను ఎవరైనా కొంటే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే సునీల్ కుమార్ హెచ్చరించారు. గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఠా వర్కర్స్ వారికి ఇంటి స్థలాల పట్టాలను ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అందించారు పలువురు పట్టణ ప్రజలు ఎమ్మెల్యే ని కలిసి తమ సమస్యలను తెలియజేశారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఇల్లు లేని పేదవారందరికీ ఇంటి స్థలాల పట్టాలను అందిస్తున్నామని ఇల్లులు నిర్మించుకొని జీవనం సాగించాలని సూచించారు కొంతమంది ఇంటి స్థలాలను అమ్ముకొని మరలా మాకు పట్టాలు కావాలని వస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు పేద ప్రజలకు మాయమాటలు చెప్పి ఎవరైనా స్థలాలు కొంటే వాటిని రద్దు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్ కుమార్ ,దశరథ రామిరెడ్డి ,మోహన్ రెడ్డి, జలీల్ , రహీం,శివకుమార్ ,హరికుమార్ ,లీలావతి ,భారతి తదితరులు పాల్గొన్నారు

# సర్ ప్రక్రియను మూడు నెలలు పొడిగించాలి

## సీపీఐ నియోజవర్గ కార్యదర్శి జి.శశి కుమార్ , సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జమాలుల్లా.

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

దేశ వ్యాప్తంగా ఎలక్షన్ కమిషన్ చేపట్టిన సమగ్ర ఓటరు జాబితా ( సర్) ను మూడు నెలలు పాటు పొడిగించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశి కుమార్ , సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జమాలుల్లా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ఎలక్షన్ కమిషన్ ఒక నెలలో ఓటరు జాబితాను సిద్ధం చేయాలని ఆదేశాలు జారీచేయడంతో అధికారులు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారన్నారు. గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో ఎంతో మంది కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. సర్ ప్రక్రియ కొరకు అధికారులు ఇంటికి వెళ్లి నప్పుడు వారు లేకపోవడం తో వారి ఓట్లు నమోదు చేశారా , తొలగించారా అనే సందేహాలు ప్రజల్లో ఉన్నాయన్నారు. కేంద్ర ఎలక్షన్ కమిషన్ , కేంద్ర ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరిస్తోందన్నారు.. గత నెల రోజుల నుండి అధికారులు సర్ తో పూర్తి గా సమయాన్ని కేటాయిస్తూ, ఇతర పనులను వదిలేస్తున్నారన్నారు. అధికారులు సర్ వలన ఎంతో సతమతం అవుతున్నారు . ఈ ప్రక్రియ సరిగా జరగడం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనార్టీలు ఓట్లు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో కూడా ఓట్లు కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. కొన్ని చోట్ల నామా మాత్రంగా జరుగుతుందని ఎద్దేవా చేశారు . సమగ్ర ఓటరూ జాబితాను పూర్తిగా పారదర్శకంగా చేయాలంటే మూడు నెలలు పొడిగించాలని పేర్కొన్నారు. అనంతరం ఆర్డీవో అరుణకుమారి కి వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కన్వీనర్ యాదాల సునీల్, సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి జి. రమేష్ , ఏ. ఐ. వై.ఎఫ్ జిల్లా నాయకులు సి.వి.ఎల్, బి.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# తప్పులు తడకలు లేని ఓటర్ల జాబితా తయారుకు ప్రజలు సహకరించాలి

## నేటితో ఎస్ఐఆర్ సర్వేను పూర్తి చేయాలి ఎన్నికలకు సిబ్బందికి ఆదేశం- బి ఎల్ వో, బి ఎల్ ఏ ల సమావేశంలో డిఆర్ఓ నరసింహులు


ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం.






ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగంగానే ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్నదని, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో తప్పులు తడకలలేని పారదర్శకమైన ఓటర్ల జాబితాను తయారు చేసుకుందామని తిరుపతి జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు కోరారు. సోమవారం మండలంలోని దిగువ రామాపురం పోలింగ్ కేంద్రాలలో బి ఎల్ ఎ లతో బి ఎల్ ఓ లు నిర్వహిస్తున్న సమావేశాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడువులోపు సర్ సర్వేను పూర్తిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా,పూర్తి పారదర్శకతతో ఇంటింటి సర్వే నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని ,కొత్త ఓటర్ల నమోదుతో పాటు, చిరునామా మార్పులు, సవరణలను నిబంధనల ప్రకారం చేపట్టాలని సూచించారు. రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు),అధికారుల సమన్వయంతో అభ్యంతరాలను సకాలంలో పరిష్కరించి, జూలై 14వ తేదీలోపు సర్వేను పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఆయన స్పష్టం చేశారు. సర్ సర్వేపై ప్రజలు అడిగిన సందేహాలకు ఆయన సమాధానం ఇచ్చి, ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. మండల సహాయ ఎన్నికల అధికారి యు మధుసూదన్ రావు మాట్లాడుతూ ఆర్సీపురంలోని 40 పోలింగ్ కేంద్రాలలో 26, 052 ఓట్లను బిఎల్ఓలు ఇంటింటా సర్వే నిర్వహించి, సర్ సర్వే 99.9 శాతం పూర్తి అయిందని తెలిపారు. ఎన్ ఆర్ కమ్మపల్లి, అనుపల్లె, బొప్పరాజు పల్లి గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలలో ఎంపీడీవో పులిరాం సింగ్ ఆధ్వర్యంలో బి ఎల్ ఎ, బి ఎల్ వో ల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారులు తేజోవతి, సూపర్వైజర్ వంశీకృష్ణ బిఎల్ఎలు, బి ఎల్ వోలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

గూడూరు నియోజకవర్గ పరిధిలోని కోట మండలం చంద్రశేఖరపురం వద్ద ఇటీవల రోడ్డు ప్రమాదం మృతి చెందిన ఇద్దరు యువకుల కుటుంబాలకు రొయ్యల కంపెనీ వారితో మాట్లాడి ఒక్కొక్క కుటుంబానికి ఆరు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని నేను వ్యక్తిగతంగా ఒక కుటుంబానికి 50,000 ఇవ్వడం జరిగిందని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చంద్రశేఖరపురం వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుల కుటుంబాలకు రొయ్యల కంపెనీ యాజమాన్యం వారి సహకారంతో ఒక కుటుంబానికి ఆరు లక్షల రూపాయలు ఆర్థిక సహాయ చెక్కున ఎమ్మెల్యే మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు అందజేశారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టి చెక్ పోస్ట్ ల విధులు నిర్వహిస్తున్న ఇద్దరు యువకులు ప్రైవేటు రొయ్యల కంపెనీ బస్సు ఢీకొనడంతో మృతి చెందడం బాధాకరమని అన్నారు ఈ ప్రమాదంలో పలువురికి గాయాలు అయ్యాయని ఒక దుకాణం పూర్తిగా ధ్వంసం అయిందని రొయ్యల కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి మృతి చెందిన వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సాయం అందిస్తున్నామని అన్నారు గాయపడిన వారి వైద్య ఖర్చులు కంపెనీ యాజమాన్యం భరిస్తుందని దుకాణం కోల్పోయిన వారికి నష్టపరిహారం అందిస్తారని వెల్లడించారు ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్ కుమార్ ,దశరథ రామిరెడ్డి ,మోహన్ రెడ్డి, జలీల్ , రహీం,శివకుమార్ ,హరికుమార్ , శ్రీనివాసులు ,నరసింహుల నాయుడు, మువ్వా చరణ్ ,గంటా మధు కృష్ణ,లీలావతి ,భారతి తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలి- సీపీఐ, ఏ. ఐ.టి. యు.సి డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

పెండింగ్ లో ఉన్న జీతాలు ను వెంటనే మంజూరు చేయాలని సీపీఐ, ఏ. ఐ. టి. యు.సి నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ పట్టణ కన్వీనర్ యాదాల సునీల్ మాట్లాడుతూ చిల్లకూరు మండలంలోని డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు సేవా సుప్రీమ్ సంస్థ ద్వారా సెక్యూరిటీ గార్డులు గా విధులు నిర్వహిస్తున్నారు. గత 7 నెలలుగా జీతాలు గుత్తేదారు డు జీతాలు చెల్లించలేదన్నారు. జీతాలు లేక వారి జీవనం అగమ్య గోచరంగా ఉందన్నారు. ఇకనైనా పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.అనంతరం గూడూరు ఆర్డీవో అరుణ కుమారి కి వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజవర్గ కార్యదర్శి జి.శశి కుమార్ , సీపీఐ నియోజవర్గ సహాయ కార్యదర్శి జమాలుల్లా, సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, ఏ. ఐ . వై. ఎఫ్ జిల్లా నాయకులు సి.వి.ఎల్, సెక్యూరిటీ గార్డులు ఎన్.వెంకట రమణయ్య, కృష్ణ , శీనయ్య, మోహన్ రెడ్డి , కె.వెంకట రమణయ్య , తదితరులు పాల్గొన్నారు.

# సరైన రికార్డు లేక ట్రాక్టర్లను సీజ్ : మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దామోదర్ నాయుడు

ప్రజా భూమి ప్రతినిధి
శ్రీకాళహస్తి



వాహన తనిఖీలలో భాగంగా ఇసుక తోలుతున్న ట్రాక్టర్ లను తనిఖీ చేయడం జరిగింది. అందులో ఐదు ట్రాక్టర్లకు సరైన రికార్డులు మరియు డ్రైవర్లకు లైసెన్సులు లేని కారణంగా వాటిని సీజ్ చేసి రూ 65,000/ - టాక్స్ మరియు పెనాల్టీ విధించడం జరిగింది. ట్రాక్టర్ యజమానులు అందరూ కచ్చితంగా వారి వాహనాలకి సరైన రికార్డులు అనగా ఆర్సి, టాక్స్, పర్మిట్, ఫిట్నెస్ మరియు డ్రైవర్లకు లైసెన్సులు కలిగి ఉండవలెను. చాలా ట్రాక్టర్లు సరైన నెంబర్లు లేకుండా తిరుగుతున్నట్లు గమనించడమైనది. మరియు వ్యవసాయానికి అనుమతి పొందిన ట్రాక్టర్లను ఇసుక తోలడానికి వాణిజ్యపరంగా ఉపయోగిస్తున్నట్లు గమనించడమైనది. ఇలాంటి వాహనాలకి సరైన టాక్స్ మరియు పర్మిట్ లేకుండా నడుపుతున్నట్లు గమనించి పెనాల్టీ విధించడం జరిగింది. కావున ట్రాక్టర్ యజమానులు అందరూ వాణిజ్యపరంగా అనగా బాడుగకు ఇసుక తోలుకొనుటకు కచ్చితంగా వాహనాన్ని ఎల్లో బోర్డు కింద కన్వెన్షన్ చేసుకుని తర్వాత మాత్రమే వాడుకోవాలి. కావున ట్రాక్టర్ యజమానులు అందరూ పై సూచనలను గమనించి నడుపుకోవాలనని కోరడమైనది.

# భూ ఆక్రమణలపై ఉక్కు పాదం మోపుతా ...

## -తాహసిల్దార్ మధుసూదన్ రావు

ప్రజాభూమి ప్రతినిధి,రామచంద్రపురం



భూ అక్రమాలపై ల్యాండ్ గర్బింగ్ యాక్ట్ నమోదు చేసి ఉక్కు పాదం మోపుతానని తాహ సిల్దార్ మధుసూదన్ రావు అన్నారు సోమవారం రెవెన్యూ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని చుట్టుగుంట రామాపురం అనుపల్లి రెవెన్యూ పరిధిలో భూ ఆక్రమణలు పెరిగిపోతున్నాయన్నారు ఇప్పటికే పలు ఆక్రమణాల్లో రెవెన్యూ బోర్డు పాతమన్నారు మండలంలో ఎస్ ఐ ఆర్ 100శాతం పూర్తి చేసిన బిఎల్వోలు బిఎల్ఏ లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆక్రమణల తొలగింపు కొరకు సిబ్బందితో కలిసి వేగవంతం చేస్తామని తాసిల్దార్ తెలిపారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైతే ప్రజల తమ కు నిర్భయంగా ఫిర్యాదు చేయాలన్నారు . రాజకీయ కుల మతాలకు అతీతంగా ప్రభుత్వ భూములు ఆక్రమణను తొలగిస్తామని తెలిపారు .

# 15 న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా: ఏఐఎస్ఎఫ్



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి -- హాస్టళు, యూనివర్సిటీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి: ఏఐఎస్ఎఫ్. విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూలై 15న తిరుపతి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భారీ ఆందోళన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి. మునిచందు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయిలు విడుదల కాకపోవడంతో వేలాది మంది విద్యార్థులు చదువులను కొనసాగించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అలాగే ప్రభుత్వ హాస్టళ్లలో తాగునీరు, నాణ్యమైన భోజనం, పారిశుధ్యం, మరుగుదొడ్లు, ఫ్యాన్లు, లైట్లు తదితర మౌలిక సదుపాయాల కొరత కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. హాస్టళ్లలో ఖాళీగా ఉన్న కుక్, కమాటి తదితర పోస్టులను వెంటనే భర్తీ చేసి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో పెద్ద సంఖ్యలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులను వెంటనే భర్తీ చేసి విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. అధ్యాపకుల కొరత కారణంగా విద్యార్థుల విద్య నాణ్యత దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జూలై 15న తిరుపతి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించే ఆందోళన కార్యక్రమంలో విద్యార్థులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ పిలుపునిచ్చింది.

# చంద్రగిరిలో అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి.



చంద్రగిరి మండలం మూలపల్లి అడవిలో వివాహిత కుమారి (36) అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. భర్త రాజేంద్రతో కలిసి ఆమె అక్కడ పశువులను పోషిస్తూ జీవనం సాగిస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఇది హత్యా లేక ఆత్మహత్యా అనే కోణంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సోలార్ ప్లాంట్ ప్రతినిధుల పై టీడీపీ గుండాల దాడి దుర్మార్గం

## దాడి చేసిన వారిపై పోలీస్ లు తక్షణమే కేసు నమోదు చేయాలి

## - భూములు కోల్పోయిన రైతుల పక్షాన వైసీపీ పోరాటం చేస్తుంది -వైకాపా నాయకులు

ప్రజాభూమి,పులివెందుల

సోలార్ ప్లాంట్ ప్రతినిధులపై టిడిపి గుండాలు దాడి దుర్మార్గమని, దాడి చేసిన వారిపై పోలీసులు తక్షణమే కేసు నమోదు చేయాలని, భూములు కోల్పోయిన రైతుల పక్షాన వైసిపి పోరాటం చేస్తుందని వైకాపా నాయకులు వేముల మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివా రెడ్డి, జెడ్పిటిసి బయపు రెడ్డి, వైకాపా నాయకుడు చల్లా నారాయణ, పేరం గంగిరెడ్డిలు అన్నారు. సోమవారం పట్టణంలోని జగన్ క్యాంప్ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూవేముల మండలం పెండ్లూరు గ్రామం లో కేఆర్ఎస్కే ఆర్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరులైన రైతుల వద్ద 98 ఎకరాల భూములు కొనుగోలు చేసి సోలార్ ప్లాంట్ నిర్మాణం చేపట్టింది అన్నారు. భూములు కోల్పోయిన వారికి పరిహారం, అర్హత ఆధారంగా



ఉద్యోగాలు కల్పిస్తామని రైతులతో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందన్నారు. కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి కి కంపెనీ యాజమాన్యం హామీ ఇవ్వడం జరిగింది వారు తెలిపారు.అయితే తెలుగుదేశం పార్టీ నేత బీటెక్ రవి అనుచరులు కమీషన్లు ఇవ్వాలంటూ, మేము చెప్పిన వారికి మాత్రమే ఉద్యోగాలు ఇవ్వాలంటూ కంపెనీ ప్రతినిధులను బెదిరించడం మొదలుపెట్టారు అని వారన్నారు. అయితే కంపెనీ ప్రతినిధులు భూములు కోల్పోయిన రైతుల కుటుంబాలకు మాత్రమే ఉద్యోగాలు ఇస్తామని చెప్పడం తో శనివారం మధ్యాహ్నం పెండ్లూరు గ్రామ సమీపంలో కంపెనీ ప్రతినిధులు అయిన కృష్ణ, సంజీవ్ ల పై దాడి చేసి గాయపరిచి కారును ధ్వంసం చేయడం జరిగింద న్నారు. అక్కడ జరిగిన దాడి సంఘటన పోలీసుల కు తెలిసిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ కేసు నమోదు చేయకుండా కంపెనీ ప్రతినిధులకు టీడీపీ గూండాలకు మధ్య పంచాయతీ చేస్తుండడం ఏమిటని వారు ప్రశ్నించారు. ససేమిరా మా పై దాడి జరిగింది కేసు నమోదు చేయాలని కంపెనీ ప్రతినిధులు పోలీస్ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న ప్రయోజనాల లేకుండా పోతోంది అని వారన్నారు.కంపెనీ ప్రతినిధులపై టీడీపీ అనుచరులు చేసిన దాడిని అటు పెండ్లూరు గ్రామస్థులు , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వేముల మండల నాయకులు తీవ్రంగా ఖండించడం జరుగుతుందన్నారు. పోలీసులు తక్షణమే కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని, భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాలు ఇవ్వకుంటే రైతుల తరుపున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు రవిశంకర్ రెడ్డి,సహదేవ రెడ్డి, జయసింహా రెడ్డి,శ్రీనివాసరెడ్డి,సుదర్శన రెడ్డి, కృష్ణా రెడ్డి,రాజశేఖర్ రెడ్డి, కోటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులపై బాధ్యతాయుతంగా స్పందించాలి..!

– జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

ప్రజాభూమి ప్రతినిధి,కడప: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిశీలించి, అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సభాభవనంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, అధికారులు అలసత్వం వీడి ప్రతి అర్జీపై ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని సూచించారు.



భూ సంబంధిత సమస్యలను రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా పరిష్కరించుకోవాలని ప్రజలకు సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పరిశీలనలో పీజీఆర్ఎస్ నిర్వహణలో జిల్లా పనితీరు మెరుగ్గా ఉన్నప్పటికీ, అర్జీల పరిష్కారంలో ఆలస్యం లేకుండా అన్ని శాఖలు మరింత అప్రమత్తంగా పనిచేయాలని చెప్పారు. క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష పరిశీలన చేసి, అర్జీదారులతో మాట్లాడి వాస్తవ పరిస్థితులు తెలుసుకొని సరైన సమాధానాలు ఇవ్వాలని, పొంతనలేని నివేదికలు సమర్పించరాదని అధికారులను హెచ్చరించారు. తహసీల్దార్లు, శాఖాధిపతులు, పీజీఆర్ఎస్ సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి సమాచార లోపాలు లేకుండా చూడాలని సూచించారు. పిజిఆర్ఎస్ ద్వారా పరిష్కరించిన అర్జీలపై ప్రజల సంతృప్తి (పబ్లిక్ సాటిస్ఫాక్షన్) స్థాయిని కూడా ప్రభుత్వం నిరంతరం పరిశీలిస్తోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అందువల్ల ప్రతి ఫిర్యాదును నాణ్యతతో పరిష్కరించి,అర్జీదారులు సంతృప్తి చెందేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సుబ్రహ్మణ్యం, ఇన్‌చార్జి డీపీవో వెంకటసుబ్బయ్య, ఎస్.ఎస్.ఈ. ఏపిసి అనురాధ, డీఆర్‌డీఏ పీడీ జి. రాజ్యలక్ష్మి, డీఎస్ఓ రఘురాం, డిఎంహెచ్ఓ డా. రవిబాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎన్యూమరేషన్ ప్రక్రియలో డిజిటలైజేషన్ 100 శాతం పూర్తి చేసాం

## -సత్యవేడు నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిటర్నింగ్ అధికారి రోజ్ మండ్.

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

సత్యవేడు నియోజవర్గంలో గత నెల రోజులుగా కొనసాగుతున్న ఎన్యూమరేషన్ పక్రియలో సేకరించిన వివరాలు సంబంధించి డిజిటలైజేషన్ 100 శాతం పూర్తయినట్టు నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిటర్నింగ్ అధికారి రోజ్ మండ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దారు శివప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్యూమరేషన్, ఫారాల సేకరణ,డిజిటలైజేషన్ వంటి పలు అంశాలపై వివిధ రాజకీయ పక్ష నేతలతో ఆమె సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈఆర్ఓ రోజ్ మండ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన డోర్ టు డోర్ ఎన్యూమరేషన్ ప్రక్రియ జూలై 14 తేదీతో పూర్తవుతుందని తెలిపారు.ఇప్పటికే సేకరించిన వివరాలను వేగంగా డిజిటలైజేషన్ చేయడం కూడా జరిగిందన్నారు. నియోజకవర్గంలో 216,102 ఓటర్లు జాబితాలో ఉన్నారన్నారు. ఇందులో 8223 మంది మృతిచెందినట్టు గుర్తించామన్నారు.మరో 2363



మంది డబ్బులు ఎంట్రీ నమోదు అయినట్టు పేర్కొన్నారు.8322 మంది ఓటర్లు పర్మినెంట్ మైగ్రేషన్ కింద గుర్తించామన్నారు.మరో 3832 మంది ఓటర్లకు సంబంధించి ఆధారాలు లేవన్నారు. దీంతోపాటు 229 మంది ఇతరులు ఉన్నారన్నారు. ఇందులో భాగంగా సత్యవేడు మండలానికి సంబంధించి 38679 మంది ఓటర్లకు గాను 33300 ఓట్లకు సంబంధించి డిజిటలైజేషన్ పూర్తయిందన్నారు.1580 మృతి చెందిన,311 డబుల్ ఎంట్రీ,2121 పర్మినెంట్ మైగ్రేషన్ తొలగిస్తామన్నారు.2002 ఓటర్ల జాబితాతో లింకేజీ లేని వారి పేర్లు కూడా తొలగించబడవని, అవి జూలై 21న ప్రచురించే ముసాయిదా (డ్రాఫ్ట్) ఓటర్ల జాబితాలో పొందుపరుస్తామని తెలిపారు. అనంతరం సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేసి,భారత ఎన్నికల సంఘం సూచించిన 12 రకాల గుర్తింపు పత్రాలలో ఏదో ఒకటి సమర్పిస్తే ఓటు హక్కు కల్పిస్తామన్నారు.సమర్పించిన పత్రాల పరిశీలన అనంతరం వారి పేర్లను తుది ఓటర్ల జాబితాలో ఖరారు చేస్తామన్నారు.అయితే జూలై 21 నుంచి ఆగస్టు 20 వరకు క్లెయిమ్స్,అభ్యంతరాల స్వీకరణకు అవకాశం ఉంటుందని ఆమె వివరించారు. ఈ కాలంలో కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలనుకునే వారు ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని,అదే విధంగా చిరునామా మార్పు,ఇతర వివరాల సవరణ కోసం ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.ఒక వ్యక్తికి రెండు లేదా అంతకంటే ఎక్కువ చోట్ల ఓటు హక్కు ఉండటం చట్టరీత్యా నేరమని,అలాంటి వారు స్వచ్ఛందంగా తమ పరిధిలోని బీఎల్ఓను సంప్రదించి ఒక చోట ఓటును తొలగించుకోవాలని కోరారు. అయితే అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తొలగించబడకుండా జాగ్రత్త వయిస్తామన్నారు.ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందించడమే ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని ఆమె చెప్పారు.ఈ సమావేశంలో ఆర్ఐ నరేందర్ రెడ్డి,డేటా ఎంట్రీ ఆపరేటర్ మాధురి,టిడిపి నాయకులు శివయ్య శెట్టి,దిలీప్, వైఎస్ఆర్సిపి పలని,సిపిఎం పార్టీ రమేష్,బిజెపి నాయకుడు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ పై శ్రీసిటీ పోలీసుల స్పెషల్ పోకస్

**ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించిన శ్రీ సిటీ ఎస్ఐ సుధీర్ రెడ్డి**

**రోడ్డు భద్రత నియమాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**

ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం.

తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం రాచకండ్రిగ వద్ద ఈ రోజు సాయంత్రం శ్రీ సిటీ హైటెక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సుధీర్ రెడ్డి తమ సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహించి హెల్మెట్ ధరించని వారికీ అపారద రుసుము విధిస్తూ రోడ్డు భద్రత నియమాల గురించి ప్రయాణికులకు తెలియజేసారు. బిద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని,అతి వేగం అత్యంత ప్రమాదకరమని వేగాన్ని తగ్గించి వాహనం నడిపి తమ ప్రాణాలను కాపాడుకోవాలని హెల్మెట్ తప్పని సరిగా ధరించి తమ ప్రాణాలను రక్షించుకోవాలని ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవని సురక్షితమైన ప్రయాణం సాగించాలని మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని రైడింగ్ సమయంలో సెల్ ఫోన్ వాడకం మృత్యువును ఆహ్వానించడమే అని సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని ప్రాణల పట్ల నిర్లక్ష్యం చేయవద్దుఅని తమ తమ గమ్యలకు సురక్షితంగా చేరుకోవాలని శ్రీసిటీ ఎస్ఐ సుధీర్ రెడ్డి ప్రయాణికులు తెలియజేసారు.



# కరాటే పోటీల్లో సత్యవేడు విజేతలు 8 మందికి 19 గోల్డ్ మెడల్స్,రెండు సిల్వర్ మెడల్స్

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

గోవా బోసోటర్ పంచాయతీ కమ్యూనిటీ హాల్లో 2026 నేషనల్ యూత్ స్పోర్ట్స్ కాంపిటీషన్ ఆధ్వర్యంలో జూలై 11,12వ తేదీన జరిగిన కరాటే పోటీల్లో సత్యవేడుకు చెందిన 8 మంది కరాటే వీరులు 19 గోల్డ్ మెడల్స్,రెండు సిల్వర్ మెడల్స్ సాధించారు. ఆంధ్రప్రదేశ్ కరాటే మిషన్ సత్యవేడుకు చెందిన జి.ఎం.భువనేశ్వర్,తెలంగాణ బాక్సింగ్ కోచ్ కిరణ్ పర్యవేక్షణలో జాతీయ యూత్ స్పోర్ట్స్ కాంపిటీషన్ నిర్వహించారు.కరాటే కాంపిటీషన్లో 320 ఈవెంట్లు జరగా ఆంధ్రప్రదేశ్ 33 బంగారు పతకాలు,ఆరు వెండి పథకాలు సాధించి విజేతలుగా కరాటే వీరులు అదరగొట్టారు. ఈ నేపథ్యంలోనే సత్యవేడుకు చెందిన ఎనిమిది మంది కరాటే విజేతలు కట్ట,కుమితే విభాగాల్లో పథకాలు సాధించారు. ఈ క్రమంలో అండర్ 14 బాలికల విభాగంలో టీం కట్ట విభాగంలో విజేతలుగా లక్షిక,ప్రియా,నాజియా భాను గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. అండర్ 14 బాలుర టీమ్ కట్ట విభాగంలో విజేతలుగా ఆరిఫ్ బాబ,మోహిత్,రిత్విక్ యాదవ్ పొంకం గోల్డ్ మెడల్ సాధిచారు. సీనియర్ కేటగిరి అండర్ 17 ఇయర్స్ పవిత్ర వ్యక్తిగతంగా గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది.అలాగే అండర్ 14 బాలురు విభాగం కట్టాలో ఆరిఫ్ బాబా గోల్డ్ మెడల్ మోహిత్ గోల్డ్ మెడల్,రిత్విక్ యాదవ్,సిల్వర్ మెడల్ సాధించగా వీరిని అందరూ అభినందించారు.




# స్కూటర్-లారీ డీ ఇద్దరు యువకులుమృతి

ప్రజా భూమి ప్రతినిధి -రేణిగుంట:

కోడూరు కడప జాతీయ రహదారిలోని మామండూరు సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం రేణిగుంట నుండి కోడూరు వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని కడప నుండి తిరుపతి వైపు వస్తున్న లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఈ.రాజా,(19), టి.వెంకటేష్ (19), తలకు బలమైన గాయాలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లుగా తెలిపారు. వీరు ఇద్దరు కె.వి.బి పురం మండలానికి చెందిన వారుగా గుర్తించారు. సమాచారం అందుకున్న రేణిగుంట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ ను నియంత్రించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రుయా కు తరలించారు. ఈ ప్రమాదాని కి గల కారణాలను విచారిస్తున్నట్లుగా తెలిపారు. వాహనదారులు రహదారులపై ప్రయాణించేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ, అతివేగం మరియు నిర్లక్ష్యపు డ్రైవింగ్ కు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.



# రైతుల సంక్షేమంతో పాటుగా రైతు కుటుంబం కళ్లలో ఆనందం చూడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే పులివర్తి నాని..!.

ప్రజాభూమి ప్రతినిధి, పాకాల:

గత వైసిపి ప్రభుత్వంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను మార్వాడి సంఘాలుగా మార్చి వాడుకున్న ఘనత వైసీపీ నాయకులకు దక్కుతుందని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. సోమవారం పాకాల మండలం దామలచెరువు పంచాయతీ పచ్చిపాలపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన గోదాము ప్రారంభోత్సవ కార్యక్రమానికి డిసిసిబి చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్య అతిథులుగా విచ్చేశారు. వారికి రైతులు నాయకులు ఘన స్వాగతం పలికారు. స్థానిక నాయకులతో కలిసి డిసిసిబి చైర్మన్ మరియు ఎమ్మెల్యే చేతుల మీదుగా గోదామును ప్రారంభించారు. గోదాంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల బహుళ ప్రయోజన సౌకర్యార్థం ఈ గోదామును 40 లక్షల ఎస్ఎస్ఆర్ ఠ నాబార్డ్ నిధులతో నిర్మించినట్లు తెలిపారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర వచ్చేవరకు ఈ గోదాముల్లో వారి పంటలను భద్రపరచుకోవచ్చని తెలిపారు. గోదాము కావలసిన మౌలిక వసతులు కరెంటు కాంపౌండ్ వాల్ తో పాటుగా మరిన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి వీలైంత త్వరగా నిర్మిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వ అభివృద్ధి పాలనకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలోకి భారీ చేరికలు

**మున్సిపల్ ఎన్నికల్లో టిడిపి జెండా ఎగరవేయడమే లక్ష్యం – బీటెక్ రవి**

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని నలంద స్కూల్ సమీపంలో ఎర్ర జగదీష్ రెడ్డి(పెద్దకుడాల జగదీష్) ఆధ్వర్యంలో పురంశెట్టి వేణు, ఆయన అనుచరులు అచ్యుత మనోహర్, అచ్యుత రాము, గోల్డ్ సురేష్, మహబూబ్ బాషా, దేవిరెడ్డి కార్తీక్ రెడ్డి తదితరులు మరో 40 మందితో కలిసి వైఎస్సార్‌సీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. అదేవిధంగా పులివెందుల మున్సిపాలిటీ లోని బలిజ సంఘం కార్యాలయం వెనుక వైపు ఉన్న డిష్ శివ ఆధ్వర్యంలో విగ్గు, యతీష్, బద్రి, మల్లి, నాగ, రాజేష్, నందుతో పాటు మరో 20 కుటుంబాలు పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సమక్షంలో వైఎస్సార్‌సీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.బీటెక్ రవి నూతనంగా పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువాలు కప్పి, తెలుగుదేశం పార్టీలోకి బీటెక్ రవి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుండడం, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, మంత్రి నారా లోకేష్ గారి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అలాగే పులివెందుల అభివృద్ధి కోసం బీటెక్ రవి గారు చేస్తున్న కృషికి ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల టీడీపీ పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి ,టీడీపీ నాయకులు పులివెందుల పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరు వెంకట్రామిరెడ్డి ,రాష్ట్ర హజ్ ఠ ఉర్దూ అకాడమీ డైరెక్టర్ మహబూబ్ బాష,నల్లాగారి భాస్కర్ రెడ్డి, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ తుమ్మలపల్లె ఎంపీటీసీ విశ్వనాథ రెడ్డి, ఖాసీం పులివెందుల మండల అధ్యక్షుడు మార్తల జగన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





# డా. వై. నాగేంద్రమ్మ కు డిగ్రీ కళాశాల లెక్చరర్‌గా పదోన్నతి

ప్రజాభూమి,పులివెందుల

పులివెందులకు చెందిన ప్రముఖ విద్యావేత్త డా. వై. నాగేంద్రమ్మ జూనియర్ లెక్చరర్‌గా విశిష్ట సేవలు అందించిన అనంతరం డిగ్రీ లెక్చరర్‌గా పదోన్నతి పొందారు. ప్రస్తుతం ఆమె శ్రీకాళహస్తి మహిళా డిగ్రీ కళాశాలలో విధులు నిర్వహించనున్నారు.డా. నాగేంద్రమ్మ విద్యార్థి దశ నుంచే ప్రతిభ కనబరిచి బెస్ట్ స్టూడెంట్ అవార్డు, అనంతరం ఉపాధ్యాయ వృత్తిలో స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు అందుకుని విశేష గుర్తింపు పొందారు. సంస్కృత పండితురాలిగా 9 సంవత్సరాలు, జూనియర్ లెక్చరర్‌గా 14 సంవత్సరాలు సేవలందించి విద్యా రంగంలో ప్రత్యేక ముద్ర వేశారు.అంతేకాకుండా ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంపొందించారు. డిగ్రీ లెక్చరర్‌గా పదోన్నతి పొందిన డా. వై. నాగేంద్రమ్మ కు విద్యార్థులు, సహచర ఉపాధ్యాయులు, మేధావులు పలువురు ప్రముఖులు అభినందనలు తెలియజేస్తూ, ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.



# దివ్యాంగులకు నిత్యవసరాల పంపిణీ

**మానవతావాదుల బాసట – దివ్యాంగుల భవిష్యత్తుకు వెలుగుబాట**

**ఏపీ దివ్యాంగుల నెట్ వర్క అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి**

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బొగ్గుడుపల్లె గ్రామానికి చెందిన ప్రముఖ నాయకులు దివంగత దుగ్గసాని ప్రభాకర్ రెడ్డి ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకొని, వారి కుమారుడు శ్రీకాంత్ రెడ్డి, కుమార్తె శిరీషరెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని ముద్దనూరు రోడ్డులోగల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన సంస్మరణ కార్యక్రమానికి విచ్చేసిన ప్రభాకర్ రెడ్డి మనవడు, మనవరాలు దుగ్గసాని జతిన్ రెడ్డి, వైష్ణవి తదితరులు ఆయన పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని రెండు నిమిషాలు మౌనంపాటించారు. అనంతరం 30 మంది దివ్యాంగులకు వారి చేతుల మీదుగా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా శ్రీకాంత్ రెడ్డి కుటుంబసభ్యుల సేవాస్ఫూర్తిని దివ్యాంగులు ప్రశంసించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల కమ్యూనిటీకి మానవతావాదులు బాసటగా నిలిచి చేయూతనందిస్తే ఆ సేవే వారి ఉజ్వల భవిష్యత్తుకు సోపానంగా మారుతుందన్నారు. ఈకార్యక్రమంలో జతిన్ రెడ్డి, వైష్ణవి, వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ప్రసాద్, వేణు, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.



# దలువాయి చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తున్న ఇటుక బట్టీల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్.

తిరుపతి రెవెన్యూ డివిజనల్ అధికారికి సీపీఎం వినతిపత్రం తిరుపతి రూరల్ మండలం దలువాయి చెరువులో ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టిని అక్రమంగా తవ్వి ఇటుక బట్టీలకు తరలిస్తున్న యాజమాన్యాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆధ్వర్యంలో తిరుపతి రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ)కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. వినతిపత్రం సమర్పించిన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుఎస్. జయచంద్ర, జి. చిన్న బాబు తదితరులు పాల్గొన్నారు.....ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ, దలువాయి చెరువు గ్రామ ప్రజలకు, రైతులకు ఎంతో కీలకమైన నీటి వనరని పేర్కొన్నారు. చెరువులో మట్టిని యథేచ్ఛగా తరలించడం వల్ల చెరువు సహజ స్వరూపం దెబ్బతిని, భవిష్యత్తులో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు. పర్యావరణానికి హాని కలిగించే విధంగా జరుగుతున్న ఈ అక్రమ మట్టి తవ్వకాల వల్ల ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఇటుక బట్టీల యాజమాన్యాలపై రెవెన్యూ, గనులు, పోలీసు శాఖలు సంయుక్తంగా విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ మట్టి తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములు, చెరువులు, సహజ వనరులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఈ విషయంలో నిర్లక్ష్యం వహించకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సీపీఎం నాయకులు హెచ్చరించారు.





## వినియోగదారులకు నేరుగా ఇంటి వద్దకే నాణ్యమైన కూరగాయలు...

# రైతు బజార్లో డిజిటల్ సేవలు

### జగ్గయ్యపేట రైతు బజార్‌లో డిజి రైతు బజార్ ఆన్‌లైన్ సేవలను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపా ల్

జగ్గయ్యపేట , ప్రజాభూమి

జగ్గయ్యపేట ప్రజలకు రైతు బజార్ నుంచి నాణ్యమైన కూరగాయలను నేరుగా ఇళ్ల వద్దకు అందించేందుకే డిజిటల్ సేవలను ప్రారంభిస్తున్నట్లు శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు. జగ్గయ్యపేట ప్రజలకు తాజా కూరగాయలు, పండ్లు మరియు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను ఇంటి వద్దకే అందించే లక్ష్యంతో డిజి రైతు బజార్ ఏపీ తన ఆన్‌లైన్ సేవలను జగ్గయ్యపేట రైతు బజార్‌లో అధికారికంగా ప్రారంభించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు & తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) హాజరై ఆన్‌లైన్ సేవలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కమిటీ అధ్యక్షురాలు మల్లెల సీతమ్మ , పట్టణ టీడీపీ కార్యదర్శి మైనేని రాధాకృష్ణ , రైతు బజార్ ఈ.ఓ. కె.వి. రమణ , డిజి రైతు బజార్ ప్రాజెక్ట్ మేనేజర్ తోట వేణు , డిజి రైతు బజార్ ప్రొడక్ట్ ఓనర్ జి. సురేష్ కుమార్ లు తదితరులు పాల్గొన్నారు._కార్యక్రమంలో భాగంగా ఆన్‌లైన్ సేవలను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్వయంగా డిజి రైతు బజార్ ఏపీ యాప్ ద్వారా జగ్గయ్యపేట రైతు బజార్ నుంచి తొలి ఆన్‌లైన్ కూరగాయల ఆర్డర్‌ను నమోదు చేసి సేవలను అధికారికంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా యాప్ వినియోగం సులభంగా ఉందని, ప్రజలందరూ ఈ డిజిటల్ సేవలను వినియోగించుకుని రైతులకు మద్దతుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ _డిజి రైతు బజార్ ద్వారా రైతులు పండించిన తాజా వ్యవసాయ ఉత్పత్తులు నేరుగా వినియోగదారులకు చేరుతాయని, మధ్యవర్తుల ప్రమేయం తగ్గి రైతులకు గిట్టుబాటు ధరలు లభించడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులు సరసమైన ధరలకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ఇకపై జగ్గయ్యపేట ప్రజలు డిజి రైతు బజార్ యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారా తమకు అవసరమైన కూరగాయలు, పండ్లు మరియు ఇతర వ్యవసాయ ఉత్పత్తులను ఆర్డర్ చేసి ఇంటి వద్దకే డెలివరీ పొందవచ్చు._ఆర్డర్ చేసే విధానం:గూగుల్ ప్లే స్టోర్లో డి జీ రైతు బజార్ యాప్ ఏపీయాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి.లేదా _www.digirythubazaarap.com వెబ్‌సైట్‌ను సందర్శిం చాలనిమీ మొబైల్ నంబర్‌తో నమోదు చేసుకుని Profileలో పూర్తి చిరునామాను నమోదు చేయండి.మీకు సమీపంలోని జగ్గయ్యపేట రైతు బజార్ స్టోర్ను ఎంపిక చేసుకోండి.కావలసిన ఉత్పత్తులను కార్ట్‌లో జోడించి ఆర్డర్‌ను నిర్ధారించండి. నిర్ణీత సమయంలో మీ ఇంటి వద్దకే డెలివరీ పొందండి అని వివరించారు.డిజి రైతు బజార్ ప్రత్యేకతలు: రైతుల నుంచి నేరుగా తాజా ఉత్పత్తులునాణ్యమైన కూరగాయలు, పండ్లుసరసమైన ధరలుసులభమైన ఆన్‌లైన్ ఆర్డర్ విధానంఇంటి వద్ద డెలివరీ సేవపారదర్శక ధరలు, నమ్మకమైన సేవలు అందుతాయి అన్నారు.ఈ సందర్భంగా డిజి రైతు బజార్ ప్రతినిధులు మాట్లాడుతూస్థానిక రైతులకు విస్తృతమైన మార్కెట్‌ను కల్పించడంతో పాటు జగ్గయ్యపేట ప్రజలకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను వేగంగా, సులభంగా అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సంప్రదింపు వివరాలు: ఆర్డర్ల కోసం: 7416680809కస్టమర్ కేర్: 08048795215డిజి రైతు బజార్ ఏపీ "రైతుల నుంచి వినియోగదారుడికి నేరుగా తాజా వ్యవసాయ ఉత్పత్తులు"అందుబాటులోకి వస్తాయని వివరించారు.

# ప్రశ్న రావణ్ కు వైసీపీ మద్దతు శోచనీయం

### ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షుడుసామినేని ఉదయభాను

జగ్గయ్యపేట , ప్రజా భూమి

సనాతన ధర్మం అంటే గిట్టని వారు ఏపీలో మతాల మధ్య చిచ్చు పెడుతున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు. సోమవారం తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రశ్న రావణ్ అలియాస్ బచ్చలికూర జోసెఫ్ అనే వ్యక్తి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని ఇష్టమొచ్చిన రీతిలో దూషించారని, అలాగే మతాల మధ్య చిచ్చుపెట్టెలా మాట్లాడారని అన్నారు. అతడిపై ఉపా చట్టంతో పాటు అనేక సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయని తెలిపారు. ప్రశ్న రావణ్ ఓ ద్రోహి, బ్లాక్ మెయిలర్ అని, అనేక మంది మహిళలను మోసం చేసి డబ్బులు సంపాదించాడని విమర్శించారు. అలాంటి వ్యక్తిని వైసీపీ వెనకేసుకురావడం దురదృష్టకరమని అన్నారు. జడ శ్రవణ్, సినీ నటుడు ప్రకాష్ రాజ్ కూడా రావణ్ కు మద్దతిస్తూ కూటమి ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నారని తెలిపారు. పవన్ కల్యాణ్ సనాతన ధర్మాన్ని కాపాడుతూ ఇతర మతాలను కూడా గౌరవిస్తున్నారని, అలాంటి వ్యక్తిపై వ్యక్తిగత దూషణలు చేయ డం సమంజసం కాదన్నారు. పవన్ కల్యాణ్ గారిపై నిందలు వేయడాన్నివైసీపీ పనిగా పెట్టుకుందని చెప్పారు. శ్రీరామునిపై సైతం ప్రశ్న రావన్ నీచంగా మాట్లాడటం శోచనీయమని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అధికారంలోకి రావాలనుకుంటే ప్రజల మద్దతును కోరుకోవాలి కానీ ఇలాంటి మత విద్వేషాలు రెచ్చగొట్టే వారిని వెనకుసురావడం తగదని అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో మావిగన్ ఎందుకు నిర్మించలేకపోయారని ప్రశ్నించారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని అన్నారు. ఇప్పుడు అమరావతి అభివృద్ధిని చూడలేక మావిగన్ ను తెరమీదకు తెచ్చి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ ముంబాయి ఆస్పత్రిలో భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్నారని, దీనిపై కూడా సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారాలు చేయడం తగదని అన్నారు. ప్రశ్న రావణ్ పై చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని జనసేన తరపున కోరుతున్నట్లు ఉదయభాను తెలిపారు.



# ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నాం



మంత్రులు సవిత, బాలవీరాంజనేయ స్వామి

బడుగు, బలహీన వర్గాల విద్యకు అధిక ప్రాధాన్యం

ఇకపై హాస్టళ్లకు బదులు గురుకులాలు ఏర్పాటు : మంత్రి సవిత

త్వరలో కొత్త పెన్షన్లు, ఇళ్ల స్థలాలు మంజూరు ఏ ఎన్నికల్లోనైనా కూటమిదే విజయం తథ్యమన్న మంత్రి సవిత

ఎస్సీ విద్యార్థులకు 3 ఎక్స్ లెన్స్ సెంటర్ల ఏర్పాటు : మంత్రి బాలవీరాంజనేయ స్వామి

రూ.45 కోట్లతో టంగుటూరు ఎంజేపీ స్కూల్ కు శాశ్వత భవనం త్వరలో భూమి పూజ చేస్తామన్న బాలవీరాంజనేయ స్వామి

రూ.65 లక్షలతో బీటీ రోడ్డును ప్రారంభించిన మంత్రులు

సింగరాయకొండ నరసింహా స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాభూమి ప్రతినిధి,కొండెపి/ఒంగోలు : బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల కోసం కూటమి ప్రభుత్వం వేల కోట్ల ఖర్చు చేస్తోందని మం త్రులు సవిత, బాలవీరాంజనేయ స్వామి తెలి పారు. త్వరలో అర్హులకు కొత్త పెన్షన్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఇకపై హాస్టళ్లకు బదులు గురుకులాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందని తెలిపారు. కొండేపి నియోజక వర్గంలోని సింగరాయకొండలో మంత్రులు పర్యటించారు. అక్కడ రూ.65 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం టంగుటూరు ఎంజేపీ గురుకుల బాలిక పాఠశాలకు శాశ్వత భవన నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు సవిత, బాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలన సాగిస్తోందన్నారు. అభివృద్ధిని, సంక్షేమాన్ని జోడు గుర్రాల్లా పరుగులు తీయిస్తోందన్నారు. వీబీ రామ్ జీ పథకం ద్వారా వేల కోట్లతో రోడ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. సింగరాయ కొండ ఎస్టీ కాలనీలో రూ.65 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డే దీనికి నిదర్శనమన్నారు. త్వరలో పెన్షన్లు, ఇళ్ల స్థలాలు : మంత్రి సవితరాష్ట్రంలో బీసీ బిడ్డల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని మంత్రి సవిత తెలిపారు. రూ.500 కోట్ల సాస్కి నిధులతో ఎంజేపీ గురుకుల పాఠశాలలకు శాశ్వత భవనాలు నిర్మిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా టంగుటూరు ఎంజేపీ గురుకుల పాఠశాలకు శాశ్వత భవనాన్ని సమకూర్చనున్నట్లు తెలిపారు. ఇప్పటికే స్థలం సమకూర్చామని, రూ.45 కోట్లతో త్వరలో పనులు ప్రారంభించనున్నామని తెలిపారు. మొదటి విడతగా రూ.20 కోట్లు మంజూరు చేశామన్నారు. రాష్ట్రంలో ఆరు ఎంజేపీ గురుకులాలను జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో హాస్టళ్లకు బదులు గురుకులాలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. గురుకులాల ఏర్పాటుతో నాణ్యమైన విద్యతో పాటు ఆహార భద్రతతో కూడిన రక్షణ విద్యార్థులకు లభిస్తుందన్నారు. రెండేళ్ల కూటమి పాలనలో గతంలో ఎన్నడూ జరగనంత అభివృద్ధి చేపట్టామన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. త్వరలోనే కొత్త పెన్షన్లు మంజూరు చేయనున్నామన్నారు. వాటితో పాటు అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు కూడా అందజేయనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో వచ్చే ఏ ఎన్నికల్లోనైనా కూటమి విజయం తథ్యమని మంత్రి సవిత ధీమా వ్యక్తంచేశారు. బడుగుల విద్యకు వేల కోట్లు కేటాయింపుఎస్సీ, ఎస్టీ, బీసీల విద్య కోసం కూటమి ప్రభుత్వం రెండేళ్లలో రూ.వేల కోట్లు వెచ్చించిందని మంత్రి డోలా బాల వీరాంజనేయులు తెలిపారు. రూ.500 కోట్లతో బీసీ గురుకులాల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రెండేళ్లలో ఎస్సీ హాస్టళ్లు, గురుకులాల మరమ్మతులు, నిర్మాణాలకు రూ.500 కోట్లకు పైగా వెచ్చించామన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలో మూడు ఎక్స్ లెన్స్ సెంటర్లు ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఐటీఐ, పాలిటెక్నిక్ పూర్తి చేసిన ఎస్సీ విద్యార్థులకు మరింత నైపుణ్యం పెంచేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. టంగుటూరు ఎంజేపీ స్కూల్ కు శాశ్వత భవన నిర్మాణానికి రూ.45 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. నమస్కారమండీ బాగున్నారా..?హలో... నమస్కారమండీ బాగున్నారమ్మా..? మేం మంత్రులం మాట్లాడుతున్నామంటూ పే ఫోన్ ద్వారా విద్యార్థినుల తల్లిదండ్రులను మంత్రులు సవిత, డోలా బాలవీరాంజనేయ స్వామి పలుకరించారు. టంగుటూరు ఎంజేపీ స్కూల్లో బోధన బాగుం దా... మీ పిల్లలు బాగా చదువుతున్నారా... నాణ్యమైన భోజనం పెడుతున్నారా... ? అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న తల్లికివందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు అందాయా... ఫ్రీ బస్ సౌకర్యం ఉపయోగించుకున్నారా..? అని విద్యార్థినుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. మంత్రులు సవిత, డోలా బాలవీరాంజనేయుల స్వామి టంగుటూరు ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. తరగతి గదులు, విశ్రాంతి గదులు, మరుగుదొడ్లను, వంట గదిలోని నిత్యావసర సరుకుల పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ, వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు వినియోగించుకుని గతంలో కంటే అత్యుత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థినులకు మంత్రులు సవిత, బాలవీరాంజనేయులు దిశానిర్దేశం చేశారు. అనం తరం విద్యార్థులకు స్పోర్ట్స్ ట్రాక్ షూట్లు, షూస్ అందజేశారు.అంతకముందు మంత్రు లు సవిత, డోలా బాలవీరాంజనేయుల స్వామి సింగరాయకొండలోని లక్ష్మీనరసింహా స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేదాశీర్వచనాలతో తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయానికి విచ్చేసిన మంత్రులకు ఆలయ నిర్వాహకులు, అర్చకులు సంప్రదాయ రీతిలో ఘన స్వాగతం పలికారు. ఈ కార్య క్రమంలో టీడీపీ జిల్లా అధ్య క్షులు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహా రెడ్డి, పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా డా. నూకసాని బాలాజీ, జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ సుచిత్ర, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే లక్ష్యం: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ/ ప్రజాభూమి ప్రతినిధి

గుడివాడ నియోజకవర్గంలో ప్రజలందరికీ స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.గుడివాడ ప్రజావేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో సరఫరా అవుతున్న తాగునీటి నాణ్యతపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇటీవల నిర్వహించిన సమావేశంలో గ్రామాల వారీగా నీటి నాణ్యత పరీక్షల నివేదికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే రాము సూచించారు. దీనికి అనుగు ణంగా మండల పరిషత్ అధికారులు, రూరల్ వాటర్ సప్లై అధికారులు రూపొందించిన నివేదికలను ఆయనకు వివరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా సరఫరా అవుతున్న తాగు నీటి నాణ్యతపై నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తున్నామన్నారు. ప్రజారోగ్యం విషయంలో ఎలాంటి రాజీపడేది లేదనీ,క్రమం తప్పకుండా అధికారులు గ్రామాల వారీగా నీటి నాణ్యత నివేదికలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలనీ స్పష్టం చేశారు. నీటి నాణ్యతలో ఏ చిన్న లోపం ఉన్నా వెంటనే సరిచేయాలనీ, ప్రతి ఒక్కరికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, నందిపేట మండలం పార్టీ ప్రెసిడెంట్ దానేటి సన్యాసి రావు,గుడివాడ, నందివాడ, గుడ్లవల్లేరు మండల పరిషత్ అధికారులు విష్ణు ప్రసాద్, మల్లీశ్వరి, ఇమ్రాన్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు రూపేష్ మరియు కిస్మత్ రాణి సమావేశంలో పాల్గొన్నారు.

**గుడివాడ నియోజకవర్గంలో తాగునీటి నాణ్యతపై ఎమ్మెల్యే రాము ప్రత్యేక సమీక్ష గ్రామాల వారీగా నీటి నాణ్యత పరీక్షల నివేదికలు సిద్ధం చెయ్యండి....**

**ప్రజారోగ్యం విషయంలో రాజీపడేది లేదు...**

# చేనేత కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక వైద్య శిబిరాలు





### పెడనలో ఉచిత వైద్య శిబిరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్

పెడన/ ప్రజాభూమి ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల మహోత్సవం సందర్భంగా.. చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, కృష్ణా జిల్లా కలెక్టర్ చొరవతో పెడన నియోజకవర్గంలోని పెడన పట్టణంలో సోమవారం వారికి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో, చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రత్యేక వైద్య శిబిరాలను పెడన శాసనసభ్యుడు కాగిత కృష్ణప్రసాద్ ప్రారంభించారు. పెడన పట్టణంలోని మూడు ప్రధాన ప్రాంతాల్లో ఈ వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. వీరభద్రపురంలోని వినాయకుని ఆలయం వద్ద, మఠం వీధిలోని అయ్యగారి మఠం వద్ద, బ్రహ్మపురంలోని మఠం గుడి వద్ద ఈ శిబిరాలు నిర్వహించారు.శిబిరాల్లో చేనేత, కలంకారీ కార్మికులతో పాటు సాధారణ ప్రజలకు కూడా ఉచితంగా కంటి పరీక్షలు, రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్) పరీక్షలు నిర్వహించారు. వైద్యుల సూచనల మేరకు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. నిరంతరం మగ్గాలపై, రంగులతో పనిచేసే చేనేత కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా పెడన శాసనసభ్యుడు కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ..చేనేత, కలంకారీ కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఇటువంటి వైద్య శిబిరాలు కార్మికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. చేనేత వృత్తిలో నిరంతరం మగ్గాలపై పనిచేయడం వల్ల కంటి సమస్యలు, మోకాళ్ల నొప్పులు, కీళ్ల సంబంధిత ఇబ్బందులు వంటి ఆరోగ్య సమస్యలు ఎక్కువగా ఎదురవుతుంటాయని పేర్కొన్నారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రత్యేక ఆదేశాల మేరకు చేనేత కార్మికులకు ఉచిత ఆరోగ్య సేవలు అందించే లక్ష్యంతో ఈ వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పెడన పట్టణంలో మూడు ప్రాంతాల్లో నిర్వహించిన ఈ శిబిరాల్లో కంటి, ఎముకలు-కీళ్ల (ఆర్థోపెడిక్), రక్తపోటు, మధుమేహం తదితర ఆరోగ్య పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం గూడూరు మండలంలోని గ్రామాల్లో కూడా ఇలాంటి వైద్య శిబిరాలను నిర్వహించి చేనేత కార్మికులతో పాటు ప్రజలందరికీ ఆరోగ్య సేవలను మరింత చేరువ చేస్తామని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంతో ప్రతి పౌరుడికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) వంటి పథకాల ద్వారా పేదలకు మెరుగైన వైద్య సహాయం అందిస్తున్నామని తెలిపారు. పెడన నియోజకవర్గంలో గత రెండేళ్లలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.6 కోట్లకు పైగా ఆర్థిక సహాయాన్ని అందించామని, ప్రజల ఆరోగ్యం, సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ ఎస్. సతీష్ కుమార్, మచిలీపట్నం చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు సి.హెచ్. విజయ్ బాబు, అభివృద్ధి అధికారి బి. రాజశేఖర్, సహాయ అభివృద్ధి అధికారి బి. లోకేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, వైద్యులు, వైద్య సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.


Printed by MK PUBLICATIONS AND OFFSET PRINTERS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at visakhapatnam and published at D. No.k31-27-31/3,oppsite pavanpublic school,duvvada station road,kurmnnapalem, visakhapatnam, editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1888.cell:9502116677.

# జిల్లాలో యువజన అభివృద్ధి దిశగా అడుగులు

- జిల్లా యువజన కార్యక్రమాల సమన్వయ కమిటీ సమావేశంలో వార్షిక కార్యాచరణ ప్రణాళికకు ఆమోదం
- "మై భారత్" నమోదులు, యూత్ హాస్టల్ పునర్నిర్మాణంపై దృష్టి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ప్రజాభూమి ప్రతినిధి–విజయవాడ**

ఎన్టీఆర్ జిల్లాలో యువత సాధికారత, నాయకత్వ వికాసం, నైపుణ్యాభివృద్ధి, స్వచ్ఛంద సేవా కార్యక్రమాల విస్తరణకు మరింత వేగం చేకూర్చే దిశగా జిల్లా యువజన కార్యక్రమాల సమన్వయ కమిటీ కీలక నిర్ణయాలు తీసుకుంది. కేంద్ర ప్రభుత్వ "మై భారత్" కార్యక్రమాన్ని జిల్లాలో విస్తృతంగా అమలు చేయడం, యువతను జాతీయ నిర్మాణ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం, విజయవాడ యువజన హాస్టల్ పునర్నిర్మాణానికి సంబంధించి కార్యాచరణను వేగవంతం చేయడం, 2026 సంవత్సరానికి సంబంధించిన వార్షిక కార్యాచరణ ప్రణాళికకు ఆమోదం తెలపడం వంటి అంశాలపై సోమవారం కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా యువజన కార్యక్రమాల సమన్వయ కమిటీ సమావేశంలో విస్తృతంగా చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశంలో కమిటీ కార్యదర్శి, ఎన్టీఆర్ జిల్లా యువజన అధికారి బి. ప్రదీప్ కుమార్ కేంద్ర ప్రభుత్వ యువజన కార్యక్రమాల వార్షిక కార్యాచరణ ప్రణాళికను సభ్యుల ముందుంచారు. జిల్లాలో "మై భారత్" కార్యక్రమాల అమలు, యువత భాగస్వామ్యాన్ని పెంపొందించే వ్యూహాలు, పోర్టల్‌లో భారీ స్థాయిలో యువత నమోదు చేపట్టేందుకు అనుసరించాల్సిన కార్యాచరణపై సభ్యులు సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ మాట్లాడుతూ, యువతకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలు ప్రతి గ్రామం, ప్రతి విద్యాసంస్థ, ప్రతి యువకుడికి చేరేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలోని కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, పాఠశాలలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ యూనిట్లు, నెహ్రూ యువ కేంద్ర సంస్థ, యువజన సంఘాలు, పూర్వ విద్యార్థుల నెట్‌వర్క్‌లు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో "మై భారత్" నమోదులను పెద్దఎత్తున చేపట్టాలని ఆదేశించారు. ప్రతి ఉన్నత విద్యా సంస్థలో "మై భారత్ చాప్టర్స్" ఏర్పాటు చేసి యువతను జాతీయ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని సూచించిన కలెక్టర్, జిల్లాలోని అన్ని విద్యాసంస్థల్లో నమోదులను ప్రత్యేక కార్యక్రమంగా నిర్వహించాలని తెలిపారు. అవసరమైతే విద్యాసంస్థల అధిపతులతో భౌతికంగా లేదా వర్చువల్ విధానంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. విజయవాడ యువజన హాస్టల్




పునర్నిర్మాణంపై ప్రత్యేకంగా చర్చించిన జిల్లా కలెక్టర్, అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దేశవ్యాప్తంగా యువజన హాస్టళ్ల నిర్వహణ బాధ్యతలను 2026 ఏప్రిల్ నుండి అధికారికంగా "మై భారత్"కు బదిలీ చేసిన నేపథ్యంలో, విజయవాడ యువజన హాస్టల్ పునర్నిర్మాణానికి కేంద్ర ప్రజా పనుల శాఖ ద్వారా రూ.7.76 కోట్ల వ్యయంతో సమగ్ర ప్రతిపాదనను సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖకు సమర్పించినట్లు అధికారులు సమావేశానికి వివరించారు. జిల్లాలో యువత సాధికారత, నైపుణ్యాభివృద్ధి, నాయకత్వ వికాసం, స్వచ్ఛంద సేవ, ఉపాధి అవకాశాల కల్పన, సామాజిక సేవా కార్యక్రమాల అమలు వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ రూపొందించిన 2026 వార్షిక కార్యాచరణ ప్రణాళికకు సమావేశం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఇప్పటికే అమలులో ఉన్న వివిధ ప్రభుత్వ పథకాలతో అనుసంధానం చేసి యువజన కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. యువజనాభివృద్ధికి అంతర్–శాఖల సమన్వయం అత్యంత అవసరమని పేర్కొన్న కలెక్టర్, విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, క్రీడలు, యువజన సేవలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌వైకేఎస్, పోలీసు, ఆరోగ్యం, సాంఘిక సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, పరిశ్రమలు, డిజిటల్ అక్షరాస్యత, విపత్తు నిర్వహణ తదితర శాఖలు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. సాంకేతిక నైపుణ్య శిక్షణ, యువ పారిశ్రామికవేత్తల ప్రోత్సాహం, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పులపై అవగాహన, ఆరోగ్య చైతన్యం, యువ అపద మిత్ర వాలంటీర్ల శిక్షణ వంటి అంశాలపై బహుళ శాఖల భాగస్వామ్యంతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలోని యువత కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న యువజన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని వ్యక్తిత్వ వికాసంతో పాటు సమాజాభివృద్ధిలోనూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, ఎన్టీఆర్ జిల్లా మై భారత్ జిల్లా యువజన అధికారి బి.ప్రదీప్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కమిటీ సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎరువులు అక్రమ రవాణా, కొరత, వదంతులు సృష్టించినా కఠిన చర్యలు

- జిల్లాలో సమృద్ధిగా యూరియా, ఇతర ఎరువులు
- రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారా పారదర్శకంగా ఎరువుల పంపిణీ
- అవసరానికి మించి ఎరువుల వినియోగం వద్దు..
- అంతర పంటలు, పంట మార్పిడి విధానాలను రైతులు అవలంబించాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ప్రజాభూమి ప్రతినిధి–విజయవాడ**

ఎన్టీఆర్ జిల్లాలో యూరియా సహా అన్ని రకాల రసాయన ఎరువులు, పురుగుమందులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ స్పష్టం చేశారు.జిల్లాలో ఎరువుల కొరత ఉందంటూ ఉద్దేశపూర్వకంగా వదంతులు సృష్టించడం, అక్రమ రవాణాకు పాల్పడడం లేదా కృత్రిమ కొరత సృష్టించే ప్రయత్నాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోమవారం విజయవాడ కలెక్టరేట్‌లోని శ్రీ ఏవీఎస్ రెడ్డి సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ జిల్లాలో ఎరువుల లభ్యత, పంపిణీ విధానం, రైతులకు అందిస్తున్న సౌకర్యాలపై వివరాలు వెల్లడించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారా రైతులకు అవసరమైన ఎరువులను పూర్తిగా పారదర్శకంగా అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రైతు తన భూమి విస్తీర్ణానికి అనుగుణంగా ఆన్‌లైన్‌లో నమోదైన వివరాల ఆధారంగా అవసరమైన మేరకు మాత్రమే ఎరువులు కేటాయించడం జరుగుతుందని చెప్పారు. మూడు విడతలకు అవసరమైన ఎరువులను ఒకేసారి కాకుండా, పంటల దశలను బట్టి విడతల వారీగా రైతులు పొందే అవకాశం హక్కుగా కల్పించామని పేర్కొన్నారు. కేటాయించిన ఎరువులు ఆయా రైతుల పేర్లతోనే నమోదు చేయబడతాయని, అందువల్ల ఎలాంటి కొరత లేదా పంపిణీ సమస్యలు తలెత్తవని స్పష్టం చేశారు. ప్రస్తుతం జిల్లాలో 17,425 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జూన్ 8 నుంచి ఏపీఏఐఎంఎస్ యాప్ అమల్లోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు 22,616 మంది రైతులు 3,888 మెట్రిక్ టన్నుల ఎరువులను కొనుగోలు చేశారని వెల్లడించారు. సొంత భూములు కలిగిన రైతులతో పాటు కౌలు రైతులు, పోడు భూములు సాగు చేస్తున్న రైతులు, ఇతర అర్హులైన సాగుదారులకు కూడా ఎరువులు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎరువుల విక్రయంలో ధరలు, నాణ్యత లేదా పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరిగినా సంబంధిత డీలర్లపై లైసెన్స్ రద్దు సహా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే జిల్లాలోని ప్రతి ఎరువుల విక్రయ కేంద్రంలో రైతుల ఫిర్యాదుల కోసం ప్రత్యేక ఫోన్ నంబర్లను ప్రదర్శించడం జరిగిందని, సమస్యలు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. వ్యవసాయ రంగంలో సాంకేతిక సేవలను రైతులకు మరింత చేరువ చేయడానికి కలెక్టరేట్ స్థాయిలో ప్రత్యేక సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు లేదా ప్రజలు వ్యవసాయ పద్ధతులు, పంటల నిర్వహణ, ఎరువుల పంపిణీ, సాంకేతిక సమాచారం లేదా ఇతర వ్యవసాయ సంబంధిత వివరాల కోసం 91549 70454 నంబర్‌కు సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఈ నంబర్ ద్వారా అవసరమైన సమాచారం, సాంకేతిక సూచనలు, వ్యవసాయ సలహాలు అందించబడతాయని తెలిపారు. అధిక మోతాదులో రసాయన ఎరువుల వినియోగం వల్ల నేల సారవంతం తగ్గడమే కాకుండా పర్యావరణం, మానవ ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. అందువల్ల శాస్త్రీయ సూచనల మేరకు మాత్రమే ఎరువులు వినియోగించాలని, అవసరానికి మించి వినియోగించరాదని రైతులకు సూచించారు. వ్యవసాయంలో స్థిరమైన ఉత్పాదకత సాధించాలంటే రైతులు అంతర పంటల సాగు, పంట మార్పిడి విధానాలు తప్పనిసరిగా అవలంబించాలని కలెక్టర్ సూచించారు. ఈ విధానాల ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఉత్పత్తి వ్యయం తగ్గి, రైతులకు దీర్ఘకాలికంగా లాభాలు చేకూరుతాయని తెలిపారు. జిల్లాలో ఎరువుల సరఫరాపై ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తోందని, రైతులకు అవసరమైన ప్రతి మెట్రిక్ టన్ను ఎరువు సమయానికి అందేలా అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డిఎంఎఫ్ విజయ కుమారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి పి.బాలాజీ కుమార్ పాల్గొన్నారు.

# ఈ రోజే చివరి అవకాశం.. వదులుకోవద్దు సర్

- ఎన్యూమరేషన్ ఫారాన్ని వెంటనే బీఎల్‌వోకు అందజేయండి
- ఓటు హక్కు ప్రతి పౌరుని రాజ్యాంగబద్ధమైన హక్కు
- ఆ హక్కును భద్రపరచుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత
- క్షేత్రస్థాయిలో ఓటర్ల సేవలో ప్రత్యేక అధికారులు
- 16,35,148 (95.43 శాతం) మంది ఓటర్ల వివరాల డిజిటైజేషన్
- మీడియా సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ప్రజాభూమి ప్రతినిధి–విజయవాడ:**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణకు నేడు (జూలై 14) ఆఖరి రోజు కావడంతో ఇంకా ఎవరైనా ఫారం సమర్పించకపోతే వెంటనే బీఎల్‌వోకు అందజేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు.కలెక్టర్ లక్ష్మీశ సోమవారం కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్‌రెడ్డి హాల్‌లో సర్ ప్రక్రియపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న ఏ ఒక్క ఓటరూ జాబితా బయట ఉండకూడదు.. అర్హతలేని ఏ ఒక్క రూ ఓటరు జాబితాలో ఉండకూడదు.. అనే లక్ష్యంతో సర్ ప్రక్రియను చేపట్టినట్లు వివరించారు. మొత్తం 17,13,445 మంది ఓటర్లకుగాను 16,35,148 (95.43 శాతం) మంది ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాలు, ప్రస్తుత స్థితి వివరాలను డిజిటైజేషన్ లేదా ఆన్‌లైన్ చేసినట్లు వెల్లడించారు. మరణించిన, శాశ్వతంగా వలసవెళ్లిన తదితర ఓటర్ల వివరాలను ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఆన్‌లైన్లో నమోదు చేస్తున్నట్లు వివరించారు. తిరువూరు నియోజకవర్గం పరిధిలో 2,00,374 (96.01 శాతం) ఫారాల డిజిటైజేషన్ పూర్తయిందని.. ఇదే విధంగా విజయవాడ పశ్చిమలో 2,52,759 (98.36 శాతం), విజయవాడ మధ్యలో 2,60,952 (93.93 శాతం), విజయవాడ తూర్పులో 2,58,597 (95.87 శాతం), మైలవరంలో 2,68,761 (94.25 శాతం), నందిగామలో 1,95,415 (94.18 శాతం), జగ్గయ్యపేట నియోజకవర్గంలో 1,98,290 (95.54 శాతం) డిజిటైజేషన్ పూర్తయిందని వివరించారు. ఓటు హక్కు ప్రతి పౌరుని రాజ్యాంగబద్ధమైన హక్కు అని, దాన్ని భద్రపరచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను సులభతరం చేయడానికి జిల్లాలో ప్రత్యేక అధికారులు, బీఎల్‌వోలు, బీఎల్‌ఏలు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి ఓటర్లకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. ఏవైనా సందేహాలుంటే బీఎల్‌వోలను సంప్రదించి వెంటనే ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు. హెల్ప్ డెస్కులతో పాటు సహాయం అందించేందుకు స్వర్ణగ్రామం, స్వర్ణవార్డుల సిబ్బంది కూడా అందుబాటులో ఉన్నారని.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

**ఈ నెల 21న ముసాయిదా జాబితా**

ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ఈ నెల 21వ తేదీన ముసాయిదా జబితాను ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఈ నెల 21 నుంచి ఆగస్టు 20వ తేదీ వరకు క్లెయిమ్‌లు, అబ్జెక్షన్లు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. జులై 21వ తేదీ నుంచి సెప్టెంబర్ 18వ తేదీ వరకు నోటీసుల దశ ఉంటుందని, ఈ సమయంలోనే క్లెయిమ్‌లు, అభ్యంతరాలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. చివరిగా సెప్టెంబర్ 22వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

## పంపు మండలాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి కి వినతి.

**–టిడిపి మండల అధ్యక్షుడు అమరవరపు అశోక్**

**ప్రజా భూమి ప్రతినిధి–వేలేరుపాడు**

పోలవరం ప్రాజెక్ట్ కారణంగా ముంపును గురయ్యే వేలేరుపాడు కుక్కునూరు మండలాలలో నిర్వాసిత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు పోలవరం ప్రాజెక్టు ఆవరణలో వినతి పత్రం అందించినట్లు వేలేరుపాడు మండల అధ్యక్షుడు అమరవరపు అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా పెండింగ్ లో ఉన్న ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలను మంజూరు చేసి నిర్వాసితుల మానసిక వేదనకు ముగింపు పలకాలని, గత ప్రభుత్వంలో కక్ష సాధింపుగా మృతి చెందిన వారి పేర్లను ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు తొలగించడం జరిగిందని వారందరికీ ప్యాకేజీ వర్తింపచేయాలని, పెద్దవాగు ప్రాజెక్టుకు మరమ్మతులు చేపట్టి ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవాలని, 18 సంవత్సరాల నుండిన యువతీ యువకులకు తరలించే నాటికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింపచేయాలని, మండలంలో 45 కాంటూరు పరిధిలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రంలో కోరడం జరిగిందన్నారు. ఈ సమస్యలను పరిష్కరించాలని మంత్రి నిమ్మల రామానాయుడు కి జిల్లా కలెక్టర్కు, పోలవరం అడ్మినిస్ట్రేటర్ కు పలుమార్లు వినతి పత్రాలు అందించిన విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వెలేరుపాడు, కుక్కునూరు మండలాల టిడిపి శ్రేణులంతా విరివిగా ఉన్నారు.

## సప్త ప్రదక్షిణాలకు పోటెత్తిన భక్తులు



**ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు**

పాలకొల్లు పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు సోమవారం సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు శ్రీ స్వామివారులు, అమ్మవార్లుఉత్సవ విగ్రహములను ఊరేగింపుగా సప్త ప్రదక్షిణాల్లో ఏడు మారేడు దళములతో మాడవీధుల్లో భక్తులు సుమారు 650 మంది ప్రదక్షిణాలు లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణాధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు ఆలయ చైర్మన్ మీసాల రామచంద్రరావు ధర్మకర్త పినిశెట్టి శ్రీనివాస్ సుప్రింటెండెంట్ పి.వాసు, ఆలయ ప్రధాన అర్చకుడు సన్నిధి రోజు రామకృష్ణమూర్తి కిష్టప్ప, అర్చకులు వీరబాబు, మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా మట్టి తరలింపు.. ప్రోక్లెయిన్, లారీ స్వాధీనం

**ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి**



ఆగిరిపల్లి మండలంలోని సీతారామపురం గ్రామ చెరువు సమీపంలోని పొలంలో డంప్ చేసి ఉంచిన మట్టిని ఎలాంటి అనుమతులు లేకుండా ఆదివారం రాత్రి సమీప ఇటుక బట్టీలకు లారీలలో తరలిస్తున్నారనే సమాచారం మేరకు ఎస్సై నాగరాజు సిబ్బందితో కలిసి దాడి నిర్వ హించారు. ఈ సందర్భంగా ఒక ప్రోక్లెయిన్, లారీని స్వాధీనం చేసుకుని తదుపరి చర్యల కోసం మండల తహసీల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పి.ఎన్. వి. ప్రసాద్ మాట్లాడుతూ, మండల పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ మైనింగ్, మట్టి తరలింపు కార్యకలాపాలకు పాల్పడితే సంబంధిత వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా అర్జీల పరిష్కారం

- సమస్యల పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి
- జిల్లాస్థాయి ప్రజా స్నేహపూర్వక పీజీఆర్ఎస్‌కు 237 అర్జీలు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:**

ప్రజా స్నేహపూర్వక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా అందుతున్న అర్జీలను సకాలంలో నాణ్యతతో పరిష్కరించి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం తదితరులతో కలిసి ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించిన మొత్తం 237 అర్జీలు అందాయి. వీటిలో రెవెన్యూ సేవలకు సంబంధించి 70, పురపాలక–పట్టణాభివృద్ధికి సంబంధించి 62, పోలీసు 26, పంచాయతీరాజ్ 22, జల వనరులు 13, విద్యుత్ 9, వైద్యారోగ్యం 6, పౌర సరఫరాలు 4 అర్జీలు వచ్చాయి. ప్రజారవాణా, సహకార, విభిన్న ప్రతిభావంతులు, విద్య, కార్మిక, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, ఆర్ఐవో, రహదారులు భవనాల శాఖలకు రెండు చొప్పున అర్జీలు వచ్చాయి. వ్యవసాయం, ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్, కాలేజీ విద్య, డీఆర్‌డీఏ, ఎండోమెంట్, గృహ నిర్మాణం, ఎల్‌డీఎం, మైన్స్, నైపుణ్యాభివృద్ధి శాఖలకు ఒక్కో అర్జీ వచ్చింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఎంతో నమ్మకంతో అర్జీలు సమర్పిస్తారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను తెలుసుకుని, మార్గదర్శకాలకు అనుగుణంగా సత్వరమే పరిష్కరించాలని సూచించారు. అర్జీదారులకు పరిష్కారంపై స్పష్టమైన సమాచారం అందించాలని, ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

కార్యక్రమంలో పీజీఆర్ఎస్ నోడల్ అధికారి జి.జ్యోతి, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

## ఏలూరు, పశ్చిమగోదావరి 14

మంగళవారం 14 జూలై 2026


# అమరావతి రైతుల పక్షాన న్యాయస్థానాల్లో పోరాడతాం

- రాజధానికి భూములిచ్చి నష్టపోయిన ప్రతి రైతుకీ వైఎస్సార్సీపీ అండ
- ప్రభుత్వ దౌర్జన్యాలను చూస్తూ ఊరుకునేది లేదు
- ల్యాండ్ పూలింగ్‌లో అడుగడుగునా నిబంధనల ఉల్లంఘన
- రాజధాని రైతులకు వైఎస్సార్సీపీ అండగా ఉంటుంది
- సుప్రీంకోర్టు తలుపు తట్టడానికి కూడా పార్టీ లీగల్ సెల్ సిద్ధం
- పరిహారం చెల్లింపుల్లో ఉండవల్లి రైతులకు తీవ్ర అన్యాయం
- భూములిచ్చిన సామాన్య రైతులకు చెరువుల్లో ప్లాట్ల కేటాయింపు
- టీడీపీ నాయకులకు మాత్రం ప్రైమ్ ఏరియాల్లో ప్లాట్లు
- అధికారులే బ్రోకర్లుగా మారి రైతులను వేధిస్తున్నారు
- మాజీ మంత్రి అంబటి రాంబాబు

ప్రజాభూమి ప్రతినిధి–తాడేపల్లి

అమరావతి రాజధాని నిర్మాణం పేరుతో రైతులను బెదిరించి దౌర్జన్యంగా భూములు లాక్కుంటున్న చంద్రబాబు కూటమి ప్రభుత్వానికి ఖచ్చితంగా బుద్ధి చెప్పి తీరుతామని మాజీ మంత్రి అంబటి రాంబాబు హెచ్చరించారు. ప్రభుత్వం కారణంగా నష్టపోతున్న ప్రతి రైతు పక్షాన నిలబడి వైఎస్సార్సీపీ న్యాయస్థానాల్లో పోరాడుతుందని సీఆర్డీఏ రైతు పరిరక్షణ కమిటీ సమావేశంలో తీర్మానించినట్టు చెప్పారు. మంగళగిరి నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి నివాసంలో సీఆర్డీఏ రైతు పరిరక్షణ కమిటీ సమావేశం అనంతరం ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. అమరావతి రాజధానికి ల్యాండ్ పూలింగ్‌లో భూములు ఇవ్వలేదనే కోపంతోనే ప్రభుత్వం రైతుల పొలాలను ధ్వంసం చేస్తోందని ధ్వజమెత్తారు. శని, ఆదివారాలు కోర్టులు ఉండవు కాబట్టి, పక్కా ప్రణాళికతో శుక్రవారం నాడు దౌర్జన్యంగా పొలాల మీద పడి, భారీగా పోలీస్ బలగాలను పంపించి, బుల్డోజర్లతో పంటలను నాశనం చేసి భూములను స్వాధీనం చేసుకున్నారని మండిపడ్డారు. రైతులకు ల్యాండ్ పూలింగ్ నోటీస్ ఇచ్చిన తర్వాత కనీసం ప్రొసీజర్ పూర్తి కాకుండానే ఆ పొలాల్లో దౌర్జన్యంగా మట్టి తోలుతున్నారని చెప్పారు. అమరావతిలో జరుగుతున్న ఇలాంటి దారుణాలను ప్రశ్నిస్తుంటే ఓర్చుకోలేక, వైఎస్సార్సీపీ రాజధానికి వ్యతిరేకమంటూ ఎల్లో మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ దమన నీతిని ఎండగట్టేదాకా వైఎస్సార్సీపీ పోరాటం చేస్తూనే ఉంటుందని హెచ్చరించారు. రాజధాని నిర్మాణం పేరుతో ప్రభుత్వం చేసేది తప్పని నిరూపించేదాకా వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేశారు.

భూములివ్వడం ఇష్టం లేక బుల్డోజర్లకు అడ్డొచ్చిన రైతులను, మహిళలను దారుణంగా ఈడ్చి పడేశారు. పూలింగ్‌కి భూములివ్వలేదని కక్ష కట్టి వారి జీవితాలను ఆగం చేస్తున్నారు. టీడీపీ నాయకులకు తప్ప రాజధానికి భూములిచ్చిన సామాన్య రైతులకు కూడా ఈ ప్రభుత్వంలో న్యాయం జరగడం లేదు. సామాన్యులకు చెరువుల్లో ప్లాట్లు ఇస్తుంటే, టీడీపీకి అనుకూలంగా ఉన్నవారికి మాత్రమే ప్రైమ్ ఏరియాల్లో ప్లాట్లు కేటాయిస్తున్నారు. అధికారులే బ్రోకర్లుగా మారి పూలింగ్ పేరిట భూములు సేకరించి, టీడీపీ నాయకుల చేతుల్లో పెట్టి కమీషన్లు తీసుకుంటున్నారు. అమరావతిలో ఆర్గనైజ్డ్‌గా అవినీతి జరుగుతోంది. రైతులను ఏయే అధికారులు బెదిరించి భూములు లాక్కుని టీడీపీ నాయకులకు అప్పజెబుతున్నారో వారి పూర్తి లిస్టు మా దగ్గర ఉంది. ఎప్పటికైనా అధర్మం మీద ధర్మమే గెలుస్తుంది. చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వమే రైతులపై రౌడీయిజం చేస్తోంది. చర్చలకు పిలవకుండా చిన్న, సన్నకారు రైతుల మీద పోలీస్ యంత్రాంగాన్ని ప్రయోగించడం హేయం. భూములివ్వని ఏ రైతుకైనా ఇదే గతి పడుతుందని భయపెట్టేలా మెసేజ్ పంపడమే ప్రభుత్వ ఉద్దేశమా? ప్రభుత్వమే నిబంధనలు ఉల్లంఘించి మరీ భూదోపిడీకి, అక్రమ భూసేకరణకు పాల్పడటం సిగ్గుచేటు. ఉండవల్లిలో ఎకరం రూ. 7 కోట్లు పలుకుతుంటే, ప్రభుత్వం కేవలం రూ. 2.47 కోట్లు మాత్రమే చెల్లించాలని చూడటం దుర్మార్గం. బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ ఈ ప్రాంతంలో ఉన్న భూమికి రూ. 5 కోట్లతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అలాంటిది బహిరంగ మార్కెట్‌లో ఆ భూమి ధర రూ. 7 కోట్లకు పైనే ఉంటుంది. అమరావతిలో చదరపు అడుగుకి రూ. 20 వేలు ఖర్చు చేస్తున్న చంద్రబాబు, రైతులకు మార్కెట్ రేటు ఎందుకు చెల్లించలేరు? రైతులు కమీషన్లు ఇవ్వరు కాబట్టే వారికి అన్యాయం చేసి, కమిషన్లు ఇచ్చే కాంట్రాక్టర్ల జేబులు నింపుతున్నారు. అమరావతి రైతుకి సమస్య వచ్చిన ప్రతిసారీ బాధితుల పక్షాన నిలబడి వైఎస్సార్సీపీ పోరాడుతుంది. కాకితో కబురుపెట్టినా వెళ్లి వారి పక్షాన ఉద్యమిస్తాం. బాధిత కుటుంబాల పక్షాన వైఎస్సార్సీపీ న్యాయస్థానాల్లో పోరాడుతుంది. అమరావతి రైతుల పక్షాన సుప్రీంకోర్టు తలుపు తట్టడానికి కూడా వైఎస్సార్సీపీ లీగల్ సెల్ సిద్ధంగా ఉంది. ప్రభుత్వానికి భయపడి ఈ రోజున కొద్దిమంది రైతులే బయటకొచ్చి పోరాటం చేస్తుండొచ్చు. కానీ రాబోయే రోజుల్లో ప్రభుత్వాన్ని ఎదిరించే బాధితుల సంఖ్య చూసి ప్రభుత్వం కూడా దిమ్మతిరిగి మూర్ఛపోయే పరిస్థితి వస్తుందని అంబటి రాంబాబు అన్నారు.

## జిల్లాలో శతశాతం ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి

99 శాతం ఈఎఫ్‌ల డిజిటలైజేషన్ పూర్తి

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని మిషన్ మోడ్‌లో పూర్తి చేయాలి

జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి–చిత్తూరు

జిల్లాలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అర్హులైన ప్రతి ఓటరిని గుర్తించి, ఓటర్ల జాబితాను పారదర్శకంగా, ఖచ్చితంగా, సమగ్రంగా రూపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. సర్ పురోగతి పైన సోమవారం అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు .ఇప్పటికి వరకు 99శాతం డిజిటైజేషన్ పూర్తి అయింది అని రేపటితో గడువు ముగియనున్న నేపథ్యంలో 100 శాతం పూర్తి చేయాలి అని తెలిపారు.ఈ సందర్భంగా దీూలు, ఎన్నికల అధికారులు, రెవెన్యూ సిబ్బంది, పర్యవేక్షణ అధికారులు సమన్వయంతో పని చేసి పూర్తి చేయాలి మిగిలిన ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి అన్నారు.అత్యధికంగా నగిరి నియోజకవర్గం 100%, నెల్లూరు నియోజకవర్గం 99.82% చిత్తూరు నియోజ వర్గం 97.96%, పూతలపట్టు నియోజకవర్గం99.23% పలమనేరు నియోజకవర్గం 99.57% కుప్పం నియోజకవర్గం 97.42% డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయిందని జిల్లా కలెక్టర్ ప్రకటనలో తెలిపారుఓటర్ల జాబితాలో ఖచ్చితత్వం, పారదర్శకత, సమగ్రతను సాధించేందుకు ప్రజల సహకారం అత్యంత అవసరమని, ఇంటింటికీ వెళ్లే దీూలకు ప్రజలు సహకరించి తమ వివరాలను ధృవీకరించాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## మత్స్యకారుల సేవలో మరో కీలక నిర్ణయం

ప్రజాభూమి ప్రతినిధి–విజయవాడ



మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. 2026–27 సంవత్సరానికి “మత్స్యకారుల సేవలో” కార్యక్రమం కింద సముద్ర వేట నిషేధ కాల భృతి విడుదలకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వు (జీవో)ను సోమవారం విడుదల చేసింది. ఈ పథకం కింద మొదటి విడతలో 1,28,388 మం ది మత్స్యకార కుటుంబాలకు రూ.256.776 కోట్లు విడుదల చేయగా, రెండో విడతలో సాంకే తిక, ఇతర కారణాల వలన మిగిలిన 5,910 మంది లబ్ధిదారులకు రూ.11.82 కోట్లు మంజూరు చేసింది. మొత్తంగా 1,34,298 మంది మత్స్యకార కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందనుంది. సముద్ర వేట నిషేధ కాలంలో ఉపాధి కోల్పోయే మత్స్యకార కుటుంబా లు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా వారికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ భృతిని ప్రభుత్వం అందిస్తోంది. మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వారి జీవనోపాధి భద్రత కోసం తీసుకున్న మరో కీలక నిర్ణయంగా ఈ జీవో నిలుస్తుందని అధికారులు తెలిపారు.

## మట్కా నిర్వాహకుడు అరెస్ట్

ప్రజాభూమి ప్రతినిధి–పుట్లూరు



అనంతపురము జిల్లా పి.జగదీష్, ఐ.పి.ఎస్ ఉత్తర్వుల మేరకు, మరియు అనంతపురము రూరల్ ఎస్ డి పి ఓ, టి.శ్రీనివాసులు పర్యవేక్షణలో, పుట్లూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.సత్యబాబు సూచనలతో పుట్లూరు మండలంలో జరుగుతున్నా మట్కాను అరికట్టడానికి చేస్తున్న విస్తృత తనఖిల భాగంలో పుట్లూరు పోలీసు స్టేషన్ సబ్–ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు ఎం.సురేంద్రబాబు, ఎస్‌బి ఎస్ఐ ఎం.కె.ప్రవీణ్ కుమార్ మరియు పుట్లూరు సిబ్బంది రాము, నరేశ్, శంకర్, మహేశ్, ఎస్‌బి పిసి ధనంజినేయులు ఉమ్మడిగా పుట్లూరు మండలం అరకటివేముల గ్రామం నందు మట్కా రాస్తున్నారన్న సమాచారంతో దాడి చేయగా మట్కా రాస్తున్న పొత్తూరు వెంకటనారాయణ, తండ్రి. లేట్ పి. రామక్రిష్ణయ్య, వయసు 55 సంవత్సరాలు, ఇంటి నంబర్ 1–20, అరకటివే ముల గ్రామము, పుట్లూరు మండలం, అనంతపురం జిల్లా, అను అతనిని అదుపులోకి తీసుకొని ఆతని వద్ద నుండి నగదు .1,29,250/– రూపాయలు, మట్కా నంబర్లు రాసిన 19 చీటీలు, ఒక బాల్ పెన్ను, ఒక ఆండ్రడ్ ఫోన్ ను సీజ్ చెసి, కేసును నమోదు చేసినట్లు ఎస్సై సత్య బాబు తెలిపారు.

# జలధార – జలహారతి వేగంగా పూర్తిచేయాలి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి–చిత్తూరు

జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘జలధార – జల హారతి పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. ఈ పనుల పురోగతిని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోమవారం జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం కింద చిత్తూరు జిల్లాలో జల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జలధార––జలహారతి 100 రోజుల ప్రత్యేక కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. జిల్లాలోని చెరువులకు నీరు చేరే ఫీడర్ ఛానెళ్ల పునరుద్ధరణ ద్వారా అన్ని చెరువులను పూర్తిస్థాయిలో నింపి భూగర్భ జలాలను పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ప్రాధాన్యంతో అమలు చేస్తున్నారు. జిల్లాలో మొత్తం 3,106 చెరువులు, 3,935 ఫీడర్ ఛానెళ్లు, 665 క్యాస్కేడ్‌లు ఉన్నాయి. జిల్లాలో మొత్తం 88,872 ఎకరాల ఆయకట్టు ఉండగా, చెరువుల మొత్తం నిల్వ సామర్థ్యం 12,989 ఎంసీఎఫ్‌టీ, ప్రస్తుతం నీటి నిల్వ 9,948 ఎంసీఎఫ్‌టీగా నమోదైంది.గత వర్షాకాలం అనంతరం 1,360 చెరువులు పూర్తిస్థాయి (100%) నీటి నిల్వతో, 567 చెరువులు 75 శాతానికి పైగా, 443 చెరువులు 50 శాతానికి పైగా, 409 చెరువులు 25 శాతానికి పైగా నీటిని కలిగి ఉండగా, 329 చెరువుల్లో 0–25 శాతం మాత్రమే నీటి నిల్వ ఉంది.

1,244 పనులను గుర్తించగా, వాటిలో 1,177 పనులకు ఆమోదం లభించింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్‌ఆర్‌ఈజీఎస్) కింద రూ.32.87 కోట్ల అంచనా వ్యయంతో పనులు చేపట్టారు.మంజూరైన 1,177 పనుల్లో 1,123 పనులు పూర్తికాగా, 54 పనులు పురోగతిలో ఉన్నాయి. ఈ పనుల ద్వారా 14.94 లక్షల పనిదినాలు సృష్టించబడగా, కార్మికులకు రూ.38.84 కోట్ల వేతనాలు చెల్లించారు.కాలువలలో పూడిక తీయడం ద్వారా నీటి ప్రవాహ సామర్థ్యాన్ని పెంచామని చెప్పారు. ఈ భారీ కసరత్తు ఫలితంగా భూగ ర్భ జలాల పునరుద్ధరణపై సానుకూల ప్రభా వం కనిపిస్తోందన్నారు. జిల్లాలో జల సంర క్షణకు ఈ కార్యక్రమం పెద్దపీట వేసిందని కలెక్టర్ వివరించారు.ఈ వీసీలో జిల్లా నుంచి అసిస్టెంట్ కలెక్టర్ వెంకటేష్, విజయ్ కుమార, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్ అధికారులు పాల్గొన్నారు.

# గడువులోగా డిజిటలైజేషన్ పూర్తి చేయాలి

- సర్ ప్రక్రియ వేగవంతం చేయాలి
- ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్
- అర్హుల ఓట్లు తొలగించం
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి–కాణిపాకం

గడువులోగా డిజిట లెజేషన్ పూర్తి చేయాలి పూర్తిచేయాలని ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్ పేర్కొన్నారు, జిల్లాలో ఒకరోజు పర్యటనలో భాగంగా సోమవారం, కాణిపాకం, చిన్న కం పల్లి పోలింగ్ స్టేషన్లో 38, కొత్తపల్లి–45, వడ్డే రామా పల్లి, పోలింగ్ స్టేషన్ నెంబర్–42, కాణిపాకం పోలింగ్ స్టేషన్ నెంబర్–45 చిత్తూరు నగరంలో దొడ్డిపల్లి, పోలింగ్ స్టేషన్ నెంబర్ 14, గాయత్రి నగర్ పోలింగ్ స్టేషన్ 132, ప్రక్రియ ప్రక్రియ ఎలా సాగుతుందనే విషయంపై బిఎల్ఓ అభిప్రాయాలను కూడా ఎన్నికల సంఘం కార్యదర్శి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషన్ కార్యదర్శి నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా ఇంటింటా సర్వేను సమర్థంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ప్రస్తుతం జరుగుతున్న ప్రక్రియ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఐరాల మండలం, చిన్నకాంపల్లి గ్రామ మహిళ సంరక్షణ నందు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ ఈ రోజు భారత ఎన్నికల సంఘం కార్యదర్శి శ్రీ నవీన్ కుమార్ గారు చిత్తూరు జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పురోగతిని సమీక్షించేందుకు జరుగుతోంది.ఈ సందర్భంగా ప్రక్రియ ఎలా జరుగుతోంది, ఎంత మేరకు పూర్తయింది, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల స్థితి, ఏవైనా ఫిర్యాదులు ఉన్నాయా, నిర్ణయాల నాణ్యత ఎలా ఉంది వంటి అంశాలను పరిశీలిస్తున్నారు.చిత్తూరు జిల్లాలో ఇప్పటివరకు సుమారు 97 శాతం ప్రక్రియ పూర్తయింది. ప్రస్తుతం దాదాపు 40 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో కొన్ని వెంటనే పరిష్కరించగలుగుతాము, మరికొన్నింటికి అవసరమైన ధ్రువీకరణ అనంతరం నిర్ణయం తీసుకుంటాము. మిగిలిన 3 శాతం దరఖాస్తులను కూడా రేపు మధ్యాహ్నం నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.దరఖాస్తులకు సంబంధించి ఎవరికైనా సమస్యలు, సందేహాలు లేదా వివరణలు అవసరమైతే సంబంధిత దీూలను సంప్రదించవచ్చు. మొత్తం ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నాం. ఇప్పటి వరకు ఎలాంటి ప్రధాన తప్పిదాలు లేదా గణనీయమైన ఫిర్యాదులు నమోదు కాలేదు. మరో రెండు రోజుల్లో మిగిలిన పెండింగ్ పనులను పూర్తి చేసి, ఎన్నికల సంఘానికి సమగ్ర నివేదికను పంపిస్తాము.ప్రతి దీూకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశాము. సేకరించలేని దరఖాస్తులు, మరణించిన ఓటర్లు, శాశ్వతంగా వలస వెళ్లిన వారు, చిరునామా మార్చుకున్న వారు లేదా ఇతర ప్రాంతాల్లో ఓటరుగా నమోదు చేసుకున్న వారి వివరాలను సంబంధిత రాజకీయ పార్టీలకు లిఖితపూర్వకంగా అందజేస్తారు. దీనివల్ల మొత్తం ప్రక్రియ మరింత పారదర్శకంగా ఉంటుంది.సర్ ప్రక్రియ పారదర్శకంగా, ఖచ్చితత్వంగా నిర్వహిస్తున్నాం. 2002 జాబితాలో ఓటు లేకపోయినా, ప్రభుత్వం ఇచ్చిన గుర్తిం పుకార్డుల్లో ఏదో ఒకటి ఎన్యూమరేషన్ ఫారంతో పాటు బీఎల్వోలకు అందజేయండి. ఈనెల 21న ముసాయిదా ఓటరు జాబితా ప్రకటిస్తాం. అందులో పేర్లు లేకపోయిన ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. పైనసూచించిన గుర్తింపు కార్డులో ఏదో ఒకటి బీఎల్వోకు అందజేస్తే తుది ఓటరు జాబితాలో పేరు చేరుస్తాం. అర్హుల ఓట్లు తొలగించే ప్రసక్తేలేదు. ఏదైనా అభ్యంతరాలుంటే ఈఆర్వో లేదా జిల్లా ఎన్నికల అధికారి అయిన నాకు పిర్యాదు చేయవచ్చు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, చిత్తూరు మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్, ఐరాల ఎమ్మార్వో, పట్టణ ఎమ్మార్వో, బి ఎల్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ



ప్రజా భూమి ప్రతినిధి–వరదయ్యపాలెం.

వరదయ్యపాలెం మండలం మర్దవాడ సమీపంలోని క్వారీలో ఈతకు వెళ్లిన సుకుమార్ గల్లంతయిన విషయం తెలుసుకున్న వెంటనే గౌరవ జిల్లా పాలనాధికారికి చర్వాణి ద్వారా సమాచారం ఇచ్చి అదేవిధంగా బీఎన్ కండ్రిగ,సత్యవేడు సీఐలు మరియు ఎస్ఐలకు వెంటనే గాలింపు చర్యలు చేపట్టాలని ఆదేశించిన సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం. అంతకుముందు ఈ వార్త విన్న వెంటనే దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే ఆదిమూలం.





## పిజిఆర్ఎస్ / రెవెన్యూ క్లినిక్లకు వినతులు అందజేసిన ప్రజలు

- వినతుల పరిష్కారంలో ఆలసత్యం వహిస్తే సహించేదిలేదు
- పి.జి.ఆర్.ఎస్., రెవెన్యు క్లినిక్కు మొత్తం 281 వినతులు నమెదు
- రెవెన్యుకు సంబంధించిన 227 వినతులు
- పెండింగు వినతులను పరిష్కరించి వెంటనే డిస్పోజ్ చేయాలి
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి–చిత్తూరు

పెండింగు వినతులను పరిష్కరించి వెంటనే డిస్పోజ్ చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, మోహన్ కుమార్, అసి స్టెంట్ కలెక్టర్ వెంకటేష్, ఏవో బ్యూలా, ఈ సెక్షన్ సూపరెంట్ శేషగిరిరావు, జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు, ఎడి సర్వే జయరాజ్, జిల్లాలోని వివిధ శాఖల ఉన్నత శాఖల తదితరులు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్/రెవెన్యూ క్లినిక్ కు అందిన మొత్తం 281 వినతులు నమెదుకాగా అందులో అత్యధికంగా 227 రెవెన్యూ శాఖవే ఉన్నాయి. పెండింగ్‌లో ఉన్న అర్జీలను ప్రత్యేకంగా సమీక్షించి వెంటనే పరిష్కరించాలని, ప్రజలకు న్యాయం జరిగేలా ప్రతి వినతిని నిర్దేశిత కాల పరిమితిలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**రెవెన్యు సమస్యలపై ఫోకస్: రైతుల రీ–సర్వే, భూ సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కారించాలి**

భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రీ–సర్వే పూర్తయిన గ్రామాల్లో సరిహద్దు వివాదాలు, రికార్డులలోని తప్పులు, విస్తీర్ణ వ్యత్యాసాలపై రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను ప్రాధాన్యతతో పరిష్కరించాలని, భూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహిచేది లేదన్నారు. అర్హులైన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా స్థానిక తహసీల్దార్ కార్యాలయాల్లోనే పారదర్శకంగా సేవలు అందించాలని కలక్టరు రెవెన్యూ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు.

**1100 టోల్ ఫ్రీ ఫిర్యాదులపై అప్రమత్తంగా ఉండాలి**

రాష్ట్ర ప్రభుత్వ 1100 టోల్ ఫ్రీ సేవ ద్వారా వచ్చే ప్రతి ఫిర్యాదును అత్యంత బాధ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి అర్జీదారునితో నేరుగా మాట్లాడిన తరువాతే నివేదికలు సమర్పించాలని, మాట్లాడిన తేదీ, సమయాన్ని తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజల్లో 1100 సేవలపై మరింత అవగాహన కల్పించాలని సూచించారు.

**శాఖల వారీగా వచ్చిన వినతులు:**

రెవెన్యూ మరియు సర్వే 227 డిఆర్డిఎ–14, పంచాయతీ రాజ్: 3, పోలీస్–4, డి ఆర్ డి ఏ–15, పశుసంవర్ధక శాఖ–5, సివిల్ సప్లై–2, ౼ుూౠణజూ–3, వ్యవసాయ శాఖ–4, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్–3, వాటర్ రిసోర్సెస్–2, భూగర్భ గనుల శాఖ–1, బి సి కార్పొరేషన్–1, ఉద్యాన శాఖ–1, ఐ సి డి ఎస్–1, పరిశ్రమల శాఖ–1, అటవీ శాఖ–1, ఇరిగేషన్–3, ఎ పి ఎస్ ఆర్ టి సి–2, గృహ నిర్మాణ శాఖ–2 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్‌ను వెంటనే పూర్తి చేయాలి

జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్..

అనంతపురం నగరంలోని 36, 37, 38, 64, 65, 66, 149, 150, 204, 205, 275, 276, 277 పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఎస్ఐఆర్ ను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్..

ప్రజాభూమి, ప్రతినిధి–అనంతపురం



ప్రత్యేక దృష్టి పెట్టి ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని వెంటనే పూర్తి చేయా లని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం నగరంలోని వేణుగోపాల్ నగర్ లో ఉన్న 204, 205 పోలింగ్ కేంద్రాల పరిధిలో, నాయక్ నగర్ ప్రాంతంలో ఉన్న 149, 150 పోలింగ్ కేంద్రాల పరిధిలో, హమాలీ కాలనీ ఏరియాలో ఉన్న 275, 276, 277 పోలింగ్ కేంద్రాల పరిధిలో, రుద్రంపేట ప్రాంతంలో ఉన్న 36, 37, 38 పోలింగ్ కేంద్రాల పరిధిలో, రెండవ రోడ్డు ప్రాంతంలో ఉన్న 64, 65, 66 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ను జాయింట్ కలెక్టర్ అనంతపురం అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గ నోడల్ అధికారి తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి, మరియు ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను జెసి సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)ను గడువులోపు పూర్తి చేయాలని, ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి చేసి అప్లోడ్ చేసేందుకు మంగళవారం ఒక్కరోజు మాత్రమే గడువు ఉందని, వేగవంతంగా ఫారాలను అప్లోడ్ చేయాలని ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ విషయంలో ఏవైనా లోపాలు, నిర్లక్ష్యం లేదా అశ్రద్ధ కనిపిస్తే తీవ్రంగా పరిగణించబడుతుందని మరియు సంబంధిత అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని జెసి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు, ఎస్ఈ సత్యనారాయణ, బిఎల్ఓలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.